ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
17-4-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 76 పేజీలు : 10+4 వెల : 6.50

ఎంపీ అవినాష్‌రెడ్డికి మరోసారి సిబిఐ నోటీసు 2లో

బిజెపి మాజీ సిఎం షెట్టార్ రాజీనామా 5లో

వైఎస్ భాస్కర్‌రెడ్డి చంచల్‌గూడ

# జైలుకు

## పులివెందులలో అరెస్టు చేసిన సిబిఐ

హైదరాబాద్‌లో జడ్జిఎదుట హాజరు

14 రోజుల రిమాండు

కడపలో వైఎస్సార్సీ శ్రేణుల నిరసన

నిజాయితీని నిరూపించుకుంటాం: తండ్రి అరెస్టుపై అవినాశ్‌రెడ్డి


హైదరాబాద్‌లో ఆదివారం కోర్టువద్ద లాయర్లతో వైఎస్ భాస్కర్‌రెడ్డి

**కడప, ఏప్రిల్ 16 ప్రభాతవార్త బ్యూరో:** ఎట్టకేలకు మాజీ మంత్రి వై.ఎస్. వివేకానందరెడ్డి హత్యకేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కడప ఎం.పి. వై.ఎస్. అవినాష్ రెడ్డి తండ్రి వై.ఎస్. భాస్కర రెడ్డిని ఆదివారం ఉదయం పులివెందుల్లో సిబిఐ అధికారులు అరెస్టు చేశారు. పులివెందులలోని ఆయన స్వగృహంలో 7గంటల ప్రాంతంలో సిబిఐ అడిషనల్ ఎస్పీ ముఖేష్ శర్మ ఆధ్వర్యంలో ఎ7గా ఉన్న వై.ఎస్. భాస్కర రెడ్డిని అరెస్టు చేసి హైదరాబాదుకు తరలించారు. అక్కడ ఉస్మానియా ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం సిబిఐ కోర్టు జడ్జి ముందు హాజరుపరచగా 14 రోజుల పాటు రిమాండ్‌కు ఆదేశించడంతో భాస్కర రెడ్డిని చెంచల్ గూడ జైలుకు తరలించారు. వివేకానందరెడ్డి హత్య అనంతరం గుండెపోటు అని మొదట చెప్పడం. ఆధారాలు చెరిపివేయడం వంటి ఆరోపణలు ఈయన ఎదుర్కొంటున్నారు. సుప్రీం కోర్టు ఆదేశాలతో సిబిఐ దూకుడు పెంచింది. ఈ నెలఖరు లోపు ఈ కేసు దర్యాప్తు పూర్తి చేయాల్సి ఉండడంతో సిబిఐ అధికారులు మరింత దూకుడుగా వ్యవహరిస్తున్నారు. దీంతో వివేకాకేసు క్లైమాక్స్ దశకు చేరుకుంది. కొద్ది రోజులు కేసు దర్యాప్తు మందకొడిగా సాగినప్పటికీ ఇటీవల స్పీడ్ పెరిగింది. మూడురోజులక్రితం అవినాష్ రెడ్డి ముఖ్య అనుచరుడు ఉదయ్ కుమార్ రెడ్డిని అరెస్టు చేయగా ఆదివారం వై.ఎస్. భాస్కర రెడ్డిని అరెస్టు చేయడంతో ఈకేసును మరింత వేగవంతంగా దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. భాస్కర రెడ్డి అరెస్టు అనంతరంపులివెందులలో వైకాపానాయకులు శాంతియుతంగా ర్యాలీ చేయగా వై.ఎస్.ఆర్. కడప జిల్లాలో మరికొన్ని చోట్ల ఆపార్టీ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పులివెందులకు చేసుకున్న ఎం.పి. అవినాష్ ≫2

# ఆ ఫైలు ఏమైంది?

## ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌ను ప్రశ్నించిన సిబిఐ

మద్యం పాలసీలో ప్రమేయంపై 9 గంటలు సాగిన సుదీర్ఘ విచారణ

సిబిఐ కేంద్ర కార్యాలయం వద్ద ఆప్ మంత్రులు, ఎమ్మెల్యేల నిరసనలు

పోలీసుల అదుపులో ఢిల్లీ, పంజాబ్ మంత్రులు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16:** ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ ఆదివారం ఉదయం 11.40 గంటలకు సిబిఐ కార్యాలయానికి చేరుకున్నారు. కొత్త మద్యం విధాన కుంభకోణం కేసులో నిందితులు, అను మానితులు, సాక్షులు ఇచ్చిన స్టేట్‌మెంట్ల ఆధారంగా సిబిఐ ఆయనను ప్రశ్నిస్తోంది. అయితే ఈకేసులో ఆయన్ను సాక్షిగా మాత్రమే విచారణచేస్తున్నట్లు సిబిఐ అధికారులు తెలిపారు. సిబిఐ అధికారులకు వచ్చిన సందేహాలపై వివరణ ఇవ్వాలని, వారు సేకరించిన సమాచారం వివిధ కీలక ఆధారాలపై ఆయన్ను సిబిఐ అధికారులు ప్రశ్నించినట్లు సమాచారం. డిప్యూటి సీఎం మనీష్ ≫2


ఆదివారం ఢిల్లీలో నిరసన తెలుపుతున్న పంజాబ్ సిఎం మాన్, తదితరులు

మద్యం కుంభకోణం

## తప్పుడు ఆరోపణ

ఢిల్లీ సిఎం కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16:** ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను సిబిఐ దాదాపు 9 గంటల పాటు విచారించింది. లిక్కర్ విధానంలో మార్పు చేయడం వెనుక కుంభకోణం ఉన్నదన్న ఆరోపణలపై ఇప్పటికే పలువురిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ ≫2



పత్రికల్లో విమర్శలు

## మంచిదే..

విలువలు పాటించని నేతలను విమర్శిస్తే తప్పులేదు

రాజకీయాల్లో పొద్దు తిరుగుడు పూలు పెరిగాయి

వెంకయ్యనాయుడు

3లో

# మధ్యవర్తిత్వమే భేష్

## పెండింగ్ కేసుల పరిష్కారానికి అదే మేలు

ఇండియన్ మీడియేషన్ డే కార్యక్రమంలో మాజీ సిజెఐ ఎన్వీ రమణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్16:** ప్రస్తుత కాలంలో మధ్యవర్తిత్వ ప్రాధాన్యం క్రమంగా పెరుగుతున్నదని, సమస్యల పరిష్కారంలో మధ్యవర్తిత్వం కీలక పాత్ర పోషిస్తోందని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణ అన్నారు. ఆదివారం నగరంలోని అంతర్జాతీయ ఆర్బిట్రేషన్ అండ్ మీడియేషన్ సెంటర్(ఐఎంసీ)లో నిర్వహించిన ఇండియన్ మీడియేషన్ డే' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మీడియేషన్ డే కార్యక్రమం నిర్వహిస్తున్న అందరికీ అభినందనలు తెలిపారు. మొదటి ఇండియా మీడియేషన్ డే కార్యక్రమంలో పాల్గొన్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. జడ్జిగా తనకు 22 ఏండ్ల అనుభవం ఉందని, హైదరాబాద్ మీడియేషన్ కేంద్రం ఏర్పాటుపై తాను, జస్టిస్ లావు నాగేశ్వరరావు ఎన్నోసార్లు చర్చించుకున్నామని చెప్పారు. మొదట్లో చిన్న స్థాయిలో మధ్యవర్తిత్వం కేంద్రం ఏర్పాటు చేద్దామనుకున్నామని తెలిపారు. కానీ జస్టిస్ నాగేశ్వరరావు దాన్ని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దారని తెలిపారు. హైదరాబాద్ మీడియేషన్ కేంద్రం ఏర్పాటు వెనుక జస్టిస్ లావు నాగేశ్వరరావు కృషి ఎంతో ఉందని, మధ్యవర్తిత్వ కేంద్రం ఏర్పాటుకు జస్టిస్ హిమాకోహ్లీ కూడా ఎంతో సహకరించారన్నారు. ప్రస్తుత కాలంలో మధ్యర్తిత్వం ప్రాధాన్యం క్రమంగా పెరుగుతోందని, ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరిగే బాధ తప్పుతుందన్నారు. న్యాయస్థానంలో కేసు పరిష్కారం కోసం భారీగా డబ్బులతో పాటు.. ఏళ్లు ఎదురు చూడాల్సి వస్తోందంటూ ప్రజల్లో ఉన్న భావనను తొలిగించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. మధ్యవర్తిత్వమే ఇందుకు సరైన పరిష్కారమని ఆయన స్పష్టం చేశారు.

మధ్యవర్తిత్వం అనేది మన పురాణాల కాలంలోనూ ఉందని, కౌరవులు, పాండవులు మధ్య కృష్ణుడి మధ్యవర్తిత్వం విఫలం వల్లే మహాభారత యుద్ధం జరిగిందన్నారు. ఆర్థిక సంస్కరణల కారాణంగా మధ్యవర్తిత్వ ప్రాధాన్యం భారత్‌లోనూ పెరిగిందని తెలిపారు. మీడియేషన్ బిల్లు రాక వల్ల మధ్యవర్తిత్వం ప్రాధాన్యం మరింత పెరిగిందని, ఈ ప్రక్రియ విశ్వసనీయతతో వేగవంతంగా సాగాలని సూచించారు. ఉభయ పక్షాలకు ఉపయోగకరంగా మధ్యవర్తిత్వ ప్రక్రియ ఉండాలని, దీనిలో కృత్రిమ మేధనూ భాగం చేస్తున్నారని జస్టిస్ ఎన్.వి. రమణ వ్యాఖ్యానించారు. సమస్యకు సత్వర పరిష్కారంతోనే సమాజంతో పాటు దేశాభివృద్ధి సాధ్యమని చెప్పడంలో సందేహం లేదని చెప్పారు. న్యాయ వ్యవస్థలో మధ్యవర్తిత్వం ఓ కీలకమైన అంశమని జస్టిస్ ≫7



హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో మీజీ సిజెఐ రమణ


ఆదివారం మగ్దంపూర్ కొనుగోలు కేంద్రంలో మంత్రి గంగుల తదితరులు

# రాష్ట్ర వ్యాప్తంగా 7,100 ధాన్యం కేంద్రాలు

## ప్రతి గింజను కొనుగోలు చేస్తాం: మంత్రి గంగుల

**కరీంనగర్ ప్రభాతవార్త:** దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా యాసంగి పంటను కొనుగోలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని బీసీ సంక్షేమ పౌరసరఫరా శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఆదివారం కరీంనగర్ రూరల్ మండలం చర్లబూత్కూరు, మగ్దంపూర్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. యాసంగి పంట ముందుగానే కోతకు వస్తుందన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు 15 రోజులు ముందుగానే ధాన్యం కొనుగోలు ప్రారంభించామని తెలిపారు. ధాన్యం కొనుగోలుకు రాష్ట్ర వ్యాప్తంగా 7100 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. శనివారం 420 కొనుగోలు కేంద్రాలు ≫7



# 10 వేలుపైనే కొత్త కేసులు

## ఉధృతి పెరిగిన కరోనా

మరో 23 మందిమృతి


**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16:** దేశంలో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. పదివేల లోపు ఏరోజు కూడా కొత్తకేసుల నమోదు తగ్గకపోవడం వైరస్ ఉధృతిని స్పష్టంచేస్తోంది. గడచిన 24 గంటల్లో 10,093 కొత్త కేసులునమోదయ్యాయి. దీనితో క్రియాశీల కేసులు మొత్తం 57,542కి పెరిగాయని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. మరణాలు సైతం 5,31,114 కిపెరిగాయి. తాజాగా 23 మంది మృతిచెందినట్లు తేలింది. ఢిల్లీలో ఐదుగురు, ఛత్తీస్‌ఘర్, ≫2

# మంత్రి గంగులకు తప్పిన ముప్పు

**కరీంనగర్ ప్రభాతవార్త:** కరీంనగర్ రూరల్ మండలం చర్లబుత్కుర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన అనంతరం గ్రామంలో చిరుతల రామాయణం నిర్వహిస్తున్న వేదికపైకి మంత్రి గంగుల కమలాకర్ వెళ్లారు. మంత్రి గంగులతో పాటు బిఆర్‌యస్ నాయకులు వేదికపైకి చేరడంతో స్టేజి కూలిపోవడంతో మంత్రి కాలకి స్వల్ప గాయం అయింది. కాలికి ఫ్యాక్చర్ ఏమి కాలేదని వైద్య పరీక్షల అనంతరం డాక్టర్లు వెల్లడించారు. ఎడమ కాలికి గాయమై కరీంనగర్ నివాసంలో చికిత్స పొందుతున్న రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ ≫2

కన్నడ కదనానికి

# తెలుగు నేతలు




## బిజెపి, కాంగ్రెస్ నాయకులు ప్రచారంలో బిజీ

జెడిఎస్‌కు మద్దతుగా ప్రచారానికి సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్16:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో వివిధ పార్టీలకు చెందిన తెలుగు రాష్ట్రాల నేతలు జోరుగా ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. తమ తమ పార్టీల అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ అధిష్ఠానాల ఆదేశాల మేరకు అక్కడే మకా వేసి ప్రచార హోరు పెంచుతున్నారు. ప్రస్తుతం తెలంగాణ నుంచి కాంగ్రెస్, బిజెపి నేతలు అక్కడే తిరుగుతున్నారు. కీలక నేతలు మాత్రం హైదరాబాద్‌కు వచ్చి బెంగుళూరుకు వెళ్తున్నారు. మే 10న కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగుతుండగా 8వ తేదీ సాయంత్రం ప్రచారానికి తెరపడనుంది. కనీసం రెండు వారాల పాటు తెలంగాణ నేతలు కర్ణాటకలో మకాం వేసే అవకాశం ఉంది. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అసెంబ్లీ నియోజకవర్గాల పరిశీలకులుగా తెలుగు రాష్ట్రాల నేతలకు కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పించింది. తెలంగాణ నుంచి ఐదుగురిని ఎంపిక చేసింది. ఎమ్మెల్యే సీతక్క, ఎఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి, ఆదవాసీ జాతీయ ఉపాధ్యక్షులు బెల్లయ్య నాయక్‌లు ఉన్నారు. ఈ నేతలు వారికి కేటాయించిన అసెంబ్లీ నియోజకవర్గాలలో కాంగ్రెస్ ప్రచార బాధ్యతలతో పాటు ఇతర అంశాలను కూడా పరిశీలించి ఎప్పటికప్పుడు అధిష్ఠానానికి తెలియజేస్తారు. ఏపీకి చెందిన మరో ఇద్దరి నేతలను కూడా నియమించారు. బెంగుళూరు పరిశీలకుడిగా రఘువీరారెడ్డి, మరో ప్రాంతానికి మాజీ మంత్రి శైలజానాథ్‌ను నియమించారు. వీరిద్దరూ కర్టాటక సరిహద్దు రాష్ట్రమైన అనంతపురం జిల్లాకు చెందినవారు కర్ణాటకలో విస్తృత పరిచయాలు ఉన్నాయి. కర్ణాటక ఎన్నికలపై తెలంగాణలో అన్ని రాజకీయ పార్టీల నేతలు ప్రత్యేక దృష్టి పెట్టారు. అక్కడ ఏ పార్టీ గెలిస్తే ఇక్కడ ఆ పార్టీకి అడ్వాంటేజ్ ఉంటుంది. అందుకే కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ తెలంగాణ కాంగ్రెస్ నేతలు కూడా యాక్టీవ్ పార్ట్ తీసుకోవాలని కోరుతున్నట్లుగా తెలుస్తోంది. కర్ణాటక పీసీసీ చీఫ్ శివకుమార్‌తో రేవంత్‌రెడ్డికి ప్రత్యేక అనుబంధం ఉంది. ఆయన కర్ణాటకలో సిఎం అయితే ఇక్కడ తెలంగాణలో ఎలక్షన్ సింపుల్‌గా చేయవచ్చని రేవంత్‌రెడ్డి భావిస్తున్నారు. అందుకే కర్ణాటక ఎన్నికల్లో జోక్యం చేసుకోవాలనుకుంటున్న కెసిఆర్‌ను కాన్ఫిడెన్షియల్ ఇన్‌పుట్స్‌తో ఇరుకున పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇటీవల కర్ణాటక కాంగ్రెస్ కీలక నేత శివకుమార్‌తో కీలక సమావేశం నిర్వహించిన పీసీసీ చీఫ్ రేవంత్ ప్రచారం ప్లాన్‌ను రెడీ చేసుకున్నట్లుగా తెలుస్తోంది. రేవంత్‌తో సహా అగ్రనేతలు ఈనెల 20 తర్వాత కర్ణాటకకు తరలి వెళ్లేందుకు సిద్ధమయ్యారు. ప్రచారంలో పాల్గొనే వారి పేర్లను నమోదు చేసుకోవాలని రేవంత్ కోరడంతో వంద మందికి పైగా ఆసక్తి కనబరిచినట్లు కాంగ్రెస్ వర్గాలు ≫7

# అది 'బిఆర్ఎస్ బంధు'

## అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు వెనుక రాజకీయ ఎత్తుగడ

విశాఖ స్టీల్‌ప్లాంట్ గురించి మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్‌కు లేదు: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:** విశాఖ స్టీల్ ప్లాంట్ గురించి మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ ప్రభుత్వానికి లేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గత వారం రోజులుగా విశాఖ స్టీల్ ప్లాంట్‌పై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రచారం నేలవిడిచి సాము చేస్తున్నట్లుగా ఉందన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. విశాఖ ప్లాంట్ కొంటామని సింగరేణి అధికారులను ఆఘమేఘాల మీద అక్కడికి పంపించి రాజకీయ డ్రామాకు తెరతీశారన్నారు. బిఆర్ఎస్ మంత్రులు అనేక ప్రకటనలు చేసారన్నారు. అయితే అవకాశం లేదని కేంద్రం చెప్పిన రాజకీయ లబ్దికోసం సాధ్యం కాదని తెలిసినా బయ్యారం స్టీల్ ప్లాంట్‌ను రాష్ట్రమే ఏర్పాటు చేస్తుందన్న హామిని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. మూతపడిన అనేక పరిశ్రమలను వంద రోజుల్లో తెరిపిస్తామని సిఎం కెసిఆర్ ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలన్నారు. ప్రస్తుతం స్టీల్ ప్లాంట్ పేరుతో కల్వకుంట్ల కుటుంబం అబద్దాలు ప్రచారం చేస్తూ గప్పాలు ఫోజులు కొడుతుందన్నారు.

బయ్యారం ఉక్కు పరిశ్రమపై బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఖమ్మం జిల్లా ప్రజలు తెలంగాణ సమాజం ప్రశ్నించాలన్నారు. తెలంగాణను గాలికొదిలేసి బిఆర్ఎస్ పేరుతో దేశాన్ని ఉద్దరిస్తాననటం హాస్యాస్పదంగా ఉందన్నారు. తెలంగాణాలో పాలన వదిలేసిన కెసిఆర్ ప్రభుత్వం కేంద్రాన్ని విమర్శించడమే ఎజెండా సిఎం కెసిఆర్‌కుటుంబం పెట్టుకుందన్నారు. వంద రోజుల్లో నిజాం షుగర్స్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని అన్నారు. తొమ్మిది సంవత్సరాలు పూర్తవుతున్నా ఎందుకు తెరవలేదన్నారు. మూతపడిన పరిశ్రమలను వంద రోజుల్లో తెరిపిస్తామని కెసిఆర్ మాట తప్పారన్నారు. సిఎం కెసిఆర్ తన వైఫ్యాలను కప్పిపుచ్చుకునేందుకు పక్కదారి పట్టించేందుకు కల్వకుంట్ల కుటుంబం ఎత్తుగడలు వేస్తుందన్నారు. హైదరాబాద్‌లో డా.బి.ఆర్ అంబేద్కర్‌విగ్రహ ఆవిష్కరణపై మాట్లాడుతూ సుమారు తొమ్మిది సంవత్సరాల తరువాత అంబేడ్కర్ జయంతి రోజున కెసిఆర్ ఇంటి నుంచి బయటకు వచ్చారన్నారు. ఇది రాజకీయ ఎత్తుగడం తప్ప అంబేద్కర్‌పై ప్రేమ లేదన్నారు. గతంలో ప్రతి ముఖ్యమంత్రి ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించే సంప్రదాయం ఉండేదన్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రి అయిన తరువాత ఒక్కసారి కూడా రాలేదన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం రద్దు చేయాలన్న కెసిఆర్, కల్వకుంట్ల రాజ్యాంగం రావాలని అనుకుంటున్నారన్నారు. బషీర్‌బాగ్‌లో బాబు జగ్జీవన్‌రావు విగ్రహం వద్దకు కెసిఆర్ రాలేదన్నారు. అంబర్‌పేట పూలే విగ్రహం వద్దకు వెళ్లలేదన్నారు. తెలంగాణ సమాజం చైతన్యవంతమైందన్నారు. ఇఫ్తార్ వెళ్లేందుకు సమయం ఉన్న కెసిఆర్‌కు భద్రాచలం వెళ్లేందుకు సమయం ఉండదన్నారు. తెలంగాణను దోచుకున్నది చాలటం లేదన్నట్లుగా, బిఆర్ఎస్ అంటూ జాతీయ పార్టీ పెట్టారన్నారు. అవినీతిపై ఆరోపణలు వస్తే దర్యాప్తు జరపవద్దని రాజ్యాంగంలో రాసి ఉందా అంటూ ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతున్న రాష్ట్ర సహకరించడంతో ముఖ్యమంత్రి లేఖలు రాస్తూ వస్తున్నామన్నారు. ≫2

## ఎపి మాజీ ఎమ్మెల్యే నీరజారెడ్డి ప్రమాదంలో మృతి

గద్వాల జిల్లా బీచుపల్లి వద్ద పేలిన కారుటైరు 7లో

## వారం - వర్జ్యం

**17-4-2023 సోమవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
చైత్ర మాసం, కృష్ణ పక్షం, కార్తి అశ్వని
ద్వాదశి మ.02-47; పూర్వాభాద్ర రా.01-47
వర్జ్యం ఉ.09-12 ల 10-42
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగంలో ప్రతికూలతలు. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**వృషభం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ఉద్యోగం లభిస్తుంది. చర్చలు వాయిదా.

**మిథునం:** స్వల్ప ధన నష్ట సూచనలున్నాయి. విద్యార్థులకు విజయం.

**కర్కాటకం:** ప్రతికూలతలుంటాయి. కంటి సమస్యలు ఇబ్బంది కలిగిస్తాయి.

**సింహం:** అదనపు ఆదాయ మార్గాలు లభిస్తాయి. ఉద్యోగులకు పనివత్తిడి.

**కన్య:** తీర్థ యాత్రలు చేస్తారు. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**తుల:** ఉత్సాహంగా గడుస్తుంది. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. ప్రయాణ సూచన.

**వృశ్చికం:** వృత్తి రంగాల్లో వున్నవారికి ధన లాభం. సంతాన ప్రాప్తి.

**ధనుస్సు:** ఉద్యోగులకు స్థాన చలనం. రుణాలు లభిస్తాయి. సమస్యలు పరిష్కారం.

**మకరం:** అనుకోని సంఘటనలు ఎదురవుతాయి. సంయమనంతో మెలగండి.

**కుంభం:** క్రయ-విక్రయాలు సామాన్యం. ప్రముఖులను సందర్శిస్తారు.

**మీనం:** సందిగ్ధ పరిస్థితులు ఏర్పడతాయి. వ్యాపారులకు లాభదాయకం.

*- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్*



వైఎస్ భాస్కర్‌రెడ్డి అరెస్టుకు నిరసనగా పులివెందులలో ఆదివారం ఆందోళన చేస్తున్న వైఎస్సార్సీపీ శ్రేణులు

# చంచల్‌గూడ జైలుకు

≫ రెడ్డి తండ్రి అరెస్టుతో పాటు అక్కడి పరిస్థితులపై ఆరా తీశారు. విచారణను ధైర్యంగా ఎదుర్కొని నిజాయతీ నిరూపించుకుంటామని ఈ సందర్భంగా మీడియా సమావేశంలో అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. 2019 మార్చి నెలలో వివేకా హత్య జరిగింది. అప్పటి నుంచి ఈ కేసులో అనేక కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఈ కేసు దర్యాప్తుకు మొదట సిట్ వేయగా దర్యాప్తు సాఫీగా సాగకపోవడంతో వివేకానంద రెడ్డి కుమార్తె సునీత సుప్రీం కోర్టును ఆశ్రయించింది. సుప్రీం జోక్యంతో ఈ కేసును సిబిఐకి అప్పగించడంతో ఎ.పి. నుండి తెలంగాణ హైకోర్టుకు వివేకా కేసును బదిలీ చేశారు. అప్పటి నుంచి సిబిఐ ఆధ్వర్యంలో ఈ కేసు విచారణ కొనసాగుతుంది. 2017లో జరిగిన కడప స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కోటా ఎన్నికల్లో వివేకా ఓడిపోయారు. ఈ ఎన్నికల్లో తన ఓటమికి ఎం.పి. అవినాష్ రెడ్డి ఆయన తండ్రి వై.ఎస్. భాస్కర రెడ్డి బాధ్యులు అని భావించి వారిపై వివేకానందరెడ్డి మండిపడ్డారు. దీంతో తమ రాజకీయ ఎదుగుదలకు వివేకానందరెడ్డి అడ్డంకిగా మారాడనే ఉద్దేశ్యంతోనే ఆయనను చంపించారని సిబిఐ తమ రిమాండ్ రిపోర్టులో పేర్కొంది. గూగుల్ టేకౌట్ సహకారంతో ఈ కేసును దాదాపుగా ఓ కొలిక్కి తీసుకొచ్చారు. వివేకా హత్య కేసులో ఎ1గా ఎర్రగంగిరెడ్డి, ఎ2గా సునీల్ యాదవ్, ఎ3గా ఉమా శంకర్ రెడ్డి, ఎ4గా దస్తగిరి (అప్రూవర్) ఎ5గా దేవిరెడ్డి శంకర్ రెడ్డి, ఎ6గా ఉదయ్‌కుమార్ రెడ్డి, ఎ7గా వై.ఎస్. భాస్కర రెడ్డిలు ఉన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఈ కేసులో దర్యాప్తు అధికారి ఎస్పీ రాంసింగ్‌ను మార్చిన విషయం తెలిసిందే. రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చిన్నాన్న వైఎస్.వివేకానందరెడ్డి హత్య రాజకీయ కుట్రతోనే జరిగినట్లు సీబీఐ దాదాపు నిర్ధారణకు వచ్చింది. తమ విచారణలో కీలకమైన అంశాలు, హత్య చేయడానికి గల కుట్ర కోణాన్ని సీబీఐ వెలికి తీసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఈ హత్యకు కుట్ర దారుడుగా కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్.అవినాష్‌రెడ్డి తండ్రి వైఎస్.భాస్కర్‌రెడ్డి అని ఇందులో ఆయన ప్రమేయం ఉందని తమ విచారణలో వెల్లడైందని సీబీఐ ఆదివారం ఉదయం పులివెందులలోని వైఎస్.భాస్కర్‌రెడ్డి ఇంట్లో 6 గంటలకు ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. గత రెండు రోజుల క్రితం అవినాష్ ప్రధాన అనుచరుడు తుమ్మలపల్లె యురేనియం కర్మాగారంలో ఉద్యోగం చేస్తున్న గజ్జల ఉదయ్‌కుమార్‌రెడ్డిని సీబీఐ బృందం పులివెందులలోని అతని నివాసంలో అరెస్టు చేసి నేరుగా కడప కేంద్ర కారాగార అతిథి గృహంలో సుదీర్ఘంగా విచారించి అరెస్టు చేసి హైదరాబాదులోని నాంపల్లె సీబీఐ కోర్టులో హాజరు పరచడంతో జడ్జీ ఉదయ్‌కి 14 రోజులు రిమాండ్ విధించారు. రెండు రోజులు గడవక ముందే వెంటనే సీబీఐ అధికారులు ఆదివారం ఉదయం 2 ప్రత్యేక వాహనాల్లో భాస్కర్‌రెడ్డి ఇంటికి చేరుకొని అతన్ని అరెస్టు చేస్తున్నట్లు ఆయన భార్య లక్ష్మికి సమాచారం అందించి నోటీసు ఇచ్చి అతన్ని తమ వెంట తీసుకెళ్లారు. అక్కడి నుంచి నేరుగా కడప కేంద్ర కారాగార అతిథి గృహానికి తీసుకొచ్చి విచారించి కీలక సమాచారం సేకరించి ఉదయం 10 గంటల ప్రాంతంలో కడప నుంచి తెలంగాణకు సీబీఐ అధికారులు తీసుకెళ్లారు. అతనికి ఉస్మానియా ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం సీబీఐ జడ్జీ ఇంటి వద్ద హాజరు పరిచి 14 రోజులు రిమాండ్ విధించడంతో సీబీఐ అధికారులు జడ్జీ ఇంటి వద్ద నుంచి చంచలగూడ జైలుకు తరలించారు. అయితే ఈ కేసులో మరో కీలక వ్యక్తికి రెండు రోజుల్లో నోటీసులు ఇచ్చి అరెస్టు చేసే అవకాశం ఉన్నట్లు అధికారుల విశ్వసనీయ సమాచారం. వివేకా హత్య జరగడానికి ప్రధానంగా రాజకీయ కుట్ర కోణంలోనే జరిగినట్లు సీబీఐ భావిస్తోంది. 2017లో ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగిన సందర్భంలో వివేకాను అవినాష్‌రెడ్డి, అతని తండ్రి భాస్కర్‌రెడ్డి, వివేకా ప్రధాన అనుచరుడు ప్రస్తుతం జైలులో నిందితుడుగా ఉన్న దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డితో పాటు పలువురు వ్యక్తులు ఆయన్ను ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడించేందుకు కుట్ర పన్నారని సీబీఐ తమ విచారణలో నిగ్గు తేల్చింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వివేకా ఓడిన తరువాత భాస్కర్‌రెడ్డి, అవినాష్‌రెడ్డి ఇంటి వద్దకు వెళ్లి మీరు ఉద్దేశపూర్వకంగా తనపై కుట్ర పన్ని ఎన్నికల్లో ఓడించారని మీ అంతు చూస్తానని అవినాష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డిలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేయడంతో వివేకా బతికి ఉంటే తమ రాజకీయ భవిష్యత్తుకు ఆటంకం ఏర్పడుతుందని భావించి ఈ హత్యను చేసినట్లు సీబీఐ నిర్ధారణకు వచ్చింది. 2019 మార్చి 15న హత్య జరగడానికి ముందు రోజు మార్చి 14న భాస్కర్‌రెడ్డి ఇంట్లో ఈ హత్యకు కుట్ర జరిగినట్లు ఆ సమయంలో ఏ-2గా ఉన్న సునీల్‌కుమార్ యాదవ్ సాయంత్రం సుమారు గంట పాటు భాస్కర్‌రెడ్డి ఇంట్లోనే ఉన్నట్లు గూగుల్ టేకవుట్ ద్వారా వాస్తవాలు వెలుగులోకి తెచ్చింది. ఆ సమయంలో ఏ-4గా ఉన్న దస్తగిరి వివేకాను హత్య చేసేందుకు గొడ్డెలి కోసం కదిరికి వెళ్లి భాస్కర్‌రెడ్డి ఇంటి వద్దకు వచ్చే వరకకు సునీల్‌కుమార్ భాస్కర్‌రెడ్డి ఇంట్లోనే ఉన్నట్లు అప్రూవర్‌గా మారిన దస్తగిరి తన వాంగ్మూలంలో ప్రొద్దుటూరు మెజిస్ట్రేట్ ఎదుట చెప్పడం జరిగింది. అంతేకాకుండా ఈ హత్యకు సంబంధించి సుమారు రూ.40కోట్లను భాస్కర్‌రెడ్డి, ఎంపీ అవినాష్‌రెడ్డి, శంకర్‌రెడ్డిలు తమకు ఇస్తారని ఏ-1గా ఉన్న వివేకా ప్రధాన అనుచరుడు తనకు చెప్పినట్లు దస్తగిరి ఈ అంశాన్ని కూడా తన వాంగ్మూలంలో తెలిపాడు. వీటన్నింటినీ పరిశీలించిన సీబీఐ అధికారులు గత ఏడాది వరుసగా సునీల్‌కుమార్ యాదవ్, అతని బంధువు భరత్‌కుమార్, దస్తగిరిలను అరెస్టు చేసి విచారించారు. పలు దఫాలుగా వీరిని కడప కేంద్ర కారాగారంలోని అతిథి గృహంతో పాటు పులివెందుల ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో విచారించి ఎటక్టకేలకు వీరి పాత్ర ఉన్నట్లు అప్పట్లో వరుసగా వీరి ముగ్గురిని సీబీఐ అరెస్టు చేసింది. అనంతరం ఏ-4గా ఉన్న దస్తగిరి సీబీఐ అధికారులకు అప్రూవర్‌గా మారి హత్య కుట్రకోణాన్ని ఏ-5గా ఉన్న ఎంపీ అవినాష్‌రెడ్డి ప్రధాన శిష్యుడు శివశంకర్‌రెడ్డిని గతేడాది అరెస్టు చేసింది. అయితే ప్రస్తుతం సునీల్‌కుమార్ యాదవ్, భరత్‌కుమార్, శివశంకర్‌రెడ్డిలు ఏడాది కాలంగా జైలులోనే ఉన్నారు. వీరు పలుమార్లు ఏపీ, తెలంగాణ హైకోర్టులలో బెయిల్ పిటీషన్ దాఖలు చేసినప్పటికీ కేసు విచారణలో ఉన్నందున వారికి బెయిల్ మంజూరు కాలేదు. అయితే ఈ తరుణంలో సీబీఐ అధికారుల బృందంలో ప్రధాన అదికారి ఎస్పీ రాంసింగ్ ఏకపక్షంగా విచారణ చేయడం, ఈ కేసులో తమను ఇరికిస్తున్నారని అదే విధంగా తమ కుటుంబాల సభ్యులను రాంసింగ్ వేధిస్తున్నాడంటూ ఎంపీ అవినాష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డిలతో పాటు శివశంకర్‌రెడ్డి భార్య తులసమ్మ సుప్రీం కోర్టులో సీబీఐ అధికారులపై పిటీషన్ దాఖలు చేసింది. విచారణ ఆలస్యం అయ్యే అవకాశాలు ఉన్నందున తన భర్తకు బెయిల్ ఇవ్వాలని ఏడాదిగా జైలులోనే ఉన్నాడని ఆమె తన పిటీషన్‌లో పేర్కొనడంతో ఈ కేసుకు సంబంధించి ఆగ్రహం వ్యక్తం చేసిన సుప్రీం కోర్టు సీబీఐ అధికారులను మందలించి ఏప్రిల్ 30వ తేదీ లోపు కేసు విచారణ పూర్తి చేసిఛార్జిషీట్ దాఖలు చేయాలని ఆదేశించింది. అంతేకాకుండా విచారణ అధికారిగా కొనసాగిన ఎస్పీ రాంసింగ్ విచారణ జాప్యం చేస్తున్నందున అతనిపై పలు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో విచారణ అధికారిని మార్పు చేయడంతో పాటు కేసు త్వరితగతిన పూర్తి చేయాలని సీబీఐ డైరెక్టర్‌ను ఆదేశించడంతో ఈ కేసుకు సంబంధించి ఇన్‌ఛార్జిగా ఉన్న సీబీఐ డీఐజీ చౌరాసియా ఆధ్వర్యంలో ఎస్పీ విశాల్‌సింగ్, ఏఎస్పీ ముకేష్, ఇన్‌స్పెక్టర్లు శ్రీమతి, తునియాలతో పాటు ఆరుగురు సభ్యులతో కూడిన కొత్త బృందాన్ని ఈ కేసు విచారణకు నియమించింది. కొత్త టీం కేసు విచారణలో దూకుడు పెంచి ఎంపీ అవినాష్‌రెడ్డి ప్రధాన అనుచరుడు గజ్జల ఉదయ్‌కుమార్‌రెడ్డి రెండు రోజుల క్రితం అరెస్టు చేసి అతను ఇచ్చిన సమాచారంతో తాజాగా ఆదివారం అవినాష్‌రెడ్డి తండ్రి భాస్కర్‌రెడ్డిని సీబీఐ అరెస్టు చేసింది. వివేకా హత్య జరిగి నాలుగు సంవత్సరాలు పూర్తయిందది. ఈ హత్య జరిగినప్పుడు అప్పటి తెదేపా అధికారంలో ఉన్నప్పుడు ఎస్పీ అభిషేక్ మహంతి ఆధ్వర్యంలో ఒక సిట్‌ను ఏర్పాటు చేసింది. అయితే ఈ టీం వివేకా హత్య కేసులో ప్రస్తుతం నిందితుడిగా ఉన్న అందరి పాత్ర ఉందని అప్పట్లో ఉందని తేల్చి చెప్పినప్పటికీ ఆ సమయంలో వివేకా అనుచరుడు ఎర్రగంగిరెడ్డి, పీఏ కృష్ణారెడ్డి, వంట మనిషి కుమారునితో సహా ముగ్గురిని మాత్రమే అరెస్టు చేసింది. ప్రస్తుతం వీరు బెయిల్‌పై ఉన్నారు. అయితే ఎర్రగంగిరెడ్డి సాక్షులను బెదిరిస్తూ విచారణకు ఆటంకం కలిగిస్తున్నాడనే ఆరోపణలతో సీబీఐ ఎర్రగంగిరెడ్డి కేసు తెలంగాణకు మార్చిన నేపథ్యంలో ఆయన బెయిల్ రద్దు చేయాలని పిటీషన్ దాఖలు చేసింది. ఆ పిటీషన్ ప్రస్తుతం తెలంగాణ కోర్టులో విచారణలో ఉంది. అంతేకాకుండా భాస్కర్‌రెడ్డి సీబీఐ అధికారులపై ఆరోపణలు చేస్తూ వేసిన మరో పిటీషన్ ఇదే కోర్టులో విచారణలో ఉన్న నేపథ్యంలో వీటన్నింటినీ పక్కన పెట్టి ఎట్టకేలకు భాస్కర్‌రెడ్డిని ఏ-7 గా చేర్చి అరెస్టు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఈ కేసును సాధ్యమైనంత త్వరలో రోజుల వ్యవధిలోనే పూర్తి చేసేందుకు సీబీఐ కసరత్తు చేస్తోందని దీన్ని బట్టి అర్థమవుతోంది. వివేకా కుమార్తె సునీతారెడ్డి ఈ కేసు విచారణలో ఏపీ ప్రభుత్వం జాప్యం చేస్తోందని సుప్రీంకోర్టులో గత ఏడాది మార్చిన పిటీషన్ వేయడంతో విచారించిన ధర్మాసనం కేసు విచారణ తెలంగాణకు బదిలీ చేయడంతో దర్యాప్తు వేగవంతమైంది. అంతేకాకుండా సునితారెడ్డిపై ఆమె కుటుంబ సభ్యులతో పాటు వివేకా రెండో భార్య షేక్ షమీంల పాత్రపైన కూడా విచారించాలంటే అవినాష్‌రెడ్డి, ఆయన తండ్రి, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి భార్యలు తమ తరుపు న్యాయవాదుల ద్వారా వేర్వేరు పిటీషన్లు తెలంగాణ హైకోర్టులో దాఖలు చేశారు. అయితే ఈకేసుకు సంబంధించి పూర్తి వివరాలను తెలియజేస్తానంటూ ఆమె తన వద్ద ఉన్న సమాచారాన్ని కోర్టుకు చెప్పేందుకు వారు వేసిన పిటీషన్ ఇంప్లీడ్ కావడంతో ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వీరు చేసేది లేక మిన్నకుండి పోయారు. ఏది ఏమైనా వివేకా కుమార్తె సునీత చేసిన పోరాట ఫలితంగా సీబీఐ తమ విచారణలో దూకుడు పెంచి సొంత కుటుంబంలోనే కుట్ర దారులుగా ఉన్న భాస్కర్‌రెడ్డిని ఏ-7గా చేర్చి అరెస్టు చేయడం గమనార్హం.



ఖర్‌గార్‌లో ఆదివారం దత్తాత్రేయ నారాయణ్ ధర్మాధికారికి మహారాష్ట్రభూషణ్ అవార్డును అందజేస్తున్న కేంద్రహోంమంత్రి అమిత్‌షా, మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్, డిప్యూటీ సిఎం ఫడ్నవిస్

# ఆ ఫైలు ఏమైంది?

≫ సిసోడియాను ఇప్పటికే అరెస్టుచేసినందున ఆయన సమాచారంతో పాటు ఇతర కీలక సమాచారంపై ఆయనను ప్రశ్నించినట్లు తెలిసింది. కేజ్రీ వాల్ రాకసందర్భంగా సిబిఐ కార్యాలయం వద్ద భారీ బందోబస్తు ఏర్పా టుచేసారు. నాలుగ అంచెలుగా బ్యారికేడ్లు ఏర్పాటుచేసి ఎలాంటి నిరసన లకు తావులేనివిధంగా బందోబస్తు నిర్వహించారు. ఆదివారం సెలవు కావడంతో సిబిఐ అధికారులు కేజ్రీవాల్ విచారణను పొరుగుననే ఉన్న ప్రభుత్వ కాంప్లెక్స్‌లోనిర్వహించారు. దీనివల్ల ఆఫీసులకు వచ్చే సిబ్బం దికిసైతం ఎలాంటి ఆటంకాలు ఎదురుకాలేదు. విఐపిలు ఎవరిని విచారించా లని భావించినా శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా శెలవురోజుల్లోనే చేపడుతున్నారు. విచారణలో కేజ్రీవాల్‌ను పాలసి రూపకల్పన విధానం ప్రక్రి, ఆఫీసులో ఇప్పటికీ లభించని కీలకఫైలు వంటి వాటిపై ప్రశ్న లు వేసారు. ఇదే ఫైలును అంతకుముందు మంత్రిమండలిలో ప్రవేశపెట్టినందున ఆఫైలు కనిపించకపోవడంపైనా సిబిఐ ప్రశ్నిస్తోంది. నిపుణుల కమిటీ అభిప్రాయాలు, ప్రభుత్వ, న్యాయవిభాగాల అభిప్రాయాలు ఈఫైలులో ఉన్నాయి. అలాగే సహనిందితులు ఇచ్చిన సమాచారంపైనా సిబిఐ ప్రశ్నించినట్లు సమాచారం. లిక్కర్ వ్యాపారులకు, దక్షిణాది లిక్కర్ లాబీకి మేలుచేసేవిధంగా మద్యంపాలసీ రూపొందించారని సిబిఐ అనుమానిస్తోంది.అలాగే పాలసీ రూపకల్పనలో కేజ్రీవాల్‌ప్రమేయం ఎంతవరకూ ఉందన్న అంశంపైనా సిబిఐ ఆరాతీస్తోంది. అంతకుముందే ఇడి అధికారులు గతనెలలో సిసోడియాను కస్టడీలోకి తీసుకుని జ్యుడిషియల్ కస్టడీకి తరలించారు. ఆయన బెయిల్ అభ్యర్థనను ప్రత్యేకకోర్టుకూడా తిరస్కరించింది. మద్యం పాలసీ పరంగా ఆయన కీలక సూత్రధారి అని కుట్రకు మూలకారకుడని అందువల్ల బెయిల్ ఇవ్వలేమని అభిప్రాయపడింది.

కాగా ఆదివారం కేజ్రీవాల్ విచారణ సందర్భంగా నిరసన తెలపుతూ ఆప్‌కు చెందిన ఢిల్లీ రాష్ట్ర మంత్రులు, ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌మాన్ సిబిఐ కార్యాలయం వద్దనే ధర్నాకు దిగారు. కట్టుదిట్టమైన భద్రత ఉన్నప్పటికీ వీరంతా తమ నేత కోసం అక్కడే ఉంటామని అక్కడి కదిలేది లేదని తెగేసి చెపుతున్నారు. తాము శాంతియుతంగా నిరసన తెలుపుతూ ఉంటే, పోలీసులు తమను అరెస్టు చేస్తున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ ఆరోపించింది. కేజ్రీవాల్‌ను తమతో పాటు తీసుకెళ్లే వరకు తాము సిబిఐ ప్రధాన కార్యాలయం నుంచి కదిలేది లేదని ఆప్ నేతలు స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా కేజ్రీవాల్ రుకేగా నహీ అంటూ ట్విటర్‌లో ట్రెండ్ అవుతోంది. ఆయనను సిబిఐ ప్రశ్నించడంపై ఆమ్ ఆద్మీ పార్టీ దేశవ్యాప్తంగా నిరసన తెలుపుతోంది. వినయ్ మిశ్రా, విశేష్ రవి, అఃలేష్ సహా ఆప్ ఎమ్మెల్యేలను ప్రధాని మోడీ పోలీసులు నిర్బంధించారని ట్వీట్ చేసింది. మండుతున్న ఎండలో శాంతియుతంగా ప్రదర్శన చేయడమే తాము చేసిన తప్పు అని తెలిపింది. కేజ్రీవాల్ సిబిఐ కార్యాలయానికి వెళ్లే ముందు తన నివాసంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నవారిలో ఢిల్లీ రాష్ట్ర మంత్రులు అతిషి, కైలాశ్ గెహ్లాట్, రాజ్‌కుమార్ ఆనంద్, గోపాల్‌రాయ్, ఇమ్రాన్ హుస్సేన్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, ఆ రాష్ట్ర శాసనసభ స్పీకర్ సర్దార్ కుల్తార్‌సింగ్ సంధ్వాన్, ఆప్ ఎంపిలు రాఘవ్ చద్దా, ఎన్‌డి గుప్తా, ఢిల్లీ శాసనసభ సభాపతి రామ్ నివాస్ గోయల్ తదితరులు ఉన్నారు.

## తప్పుడు ఆరోపణ

≫ నేపథ్యంలో కేజ్రీవాల్‌కు సిబిఐ అధికారులు పలు ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది. విచారణ అనంతరం సిబిఐ కార్యాలయం నుంచి బయటకు వచ్చిన కేజ్రీవాల్ మీడియాతో సంక్షిప్తంగా మాట్లాడారు. సిబిఐ తనను దాదాపు 9 గంటలపాటు ప్రశ్నించగా, తాను సమాధానమిచ్చానన్నారు. మద్యం కుంభకోణం అనేది తప్పుడు ఆరోపణ అని ఆయన అన్నారు. ఇదంతా చెడు రాజకీయాల్లో భాగమన్నారు. ఆమ్‌కత్తర్ ఇమాందార్ పార్టీ అన్నారు. ఆప్‌ను అంతం చేయాలనుకున్నారు. కానీ, ఈ దేశ ప్రజలు తమతోనే ఉన్నారని కేజ్రీవాల్ అన్నారు. ఈ కేసులో సాక్షిగానే కేజ్రీవాల్‌ను సిబిఐ అధికారులు ప్రశ్నించినట్లు తెలుస్తోంది. సిసి కెమెరా పర్యవేక్షణలో కేజ్రీవాల్ స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు.

## 'బిఆర్ఎస్ బంధు'

≫ సిబిఐపై అవినాశ్‌రెడ్డి చేసిన కామెంట్‌లపై స్పందిస్తూ చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందన్నారు. కేసును కొలిక్కి తీసుకువచ్చేందుకు సిబిఐ పనిచేస్తుందన్నారు. అతీక్ అహ్మద్ హత్యపై స్పందిస్తూ పాతబస్తీలో అనే బస్తీల నుంచి ఆస్తులు అమ్ముకుని ప్రజలు కట్టుబట్టలతో వెళ్తున్నారని, దానికి కారణం ఎవరో అలాంటి వాటిపై ఓవైసి మాట్లాడితే బాగుంటుందన్నారు. హత్య జరిగిన వెంటనే కమిటీ వేశామని, వందల కేసులు ఉన్న వ్యక్తి చనిపోయాడని, అలా జరగాల్సింది కాదని, జరిగిందన్నారు మాఫియాపై జీరో టోలెరెన్స్‌తో వ్యవహరిస్తామన్నారు.

## కొత్త కేసులు

≫ రాజస్థాన్‌లలో ముగ్గురుచొప్పున కరోనాతో మృతిచెందారు. కర్ణాటక, మహారాష్ట్రల నుంచి ఇద్దరేసిచొప్పున, హర్యానా, ఒడిశా, తమిళనాడు, ఉత్తరాఖండ్‌లో ఒక్కొక్కరు, కేరళలో నలుగురు మరణించారని ఆరోగ్యశాఖ వివరించింది. రోజువారి పాజిటివిటీరేటు 5.61శాతంగా ఉంది. వారం ప్రాతిపదికన పాజిటివిటీరేటు 4.78శాతంగా ఉంది. కొవిడ్‌కేసులు మొత్తంగాచూస్తే 4.47 కోట్ల వరకూ ఉన్నాయి. 4,48,18,115కి చేరాయి. క్రియాశీల కేసులు ప్రస్తుతం 0.13శాతంగా ఉన్నట్లు తేలింది. జాతీయ స్థాయిలో కరోనా రికవరీరేటు 98.68శాతంగా ఉంది. రికవరీ అయిన రోగులు 4,42,29,459కి పెరిగారు. మరణాల రేటు 1.19శాతంగా ఉంది. దేశవ్యాప్తంగా 220.66 కోట్లమందికి టీకాలువేసామని చెపుతున్న కేంద్రం వైరస్‌పెరుగుతున్న తర్వాత ఎన్నిడోసులు వేసిందన్న వివరాలు మాత్రం సహేతుకంగా లేవు. ప్రస్తుం బులిటెన్ వివరాలప్రకారం 92.38 కోట్లమందికి పరీక్షలు నిర్వహించారు. గత 24 గంటల్లో 1,79,853 మందిక ఇపరీక్షలునిర్వహిస్తే 10,093 మందికి వైరస్ నిర్ధారణ అయింది.

## తప్పిన ముప్పు

≫ మంత్రి గంగుల కమలాకర్‌ను, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్ ఆదివారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయనతోపాటు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ సునీల్‌రావు, పార్టీ జిల్లా అధ్యక్షుడు జీ.వీరావు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్, కరీంనగర్ నగర పార్టీ అధ్యక్షుడు చల్లా హరిశంకర్, హుజూరాబాద్ మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు, అమ్జాద్, బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు యాదవ్, దూలం సంపత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# ఎంపీ అవినాష్‌రెడ్డికి మరోసారి సిబిఐ నోటీసు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్16:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి సిబిఐ అధికారులు మరోసారి నోటీసు అందజేశారు. ఆదివారం సాయంత్రం పులివెందులవెళ్లిన సిబిఐ అధికారులు అవినాష్ రెడ్డికి నోటీసు ఇచ్చారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు హైదరాబాద్‌లోని సిబిఐ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని నోటీసులో పేర్కొన్నారు. విచారణకు హాజరయ్యేందుకు అవినాష్‌రెడ్డి కూడా సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఇప్పటి వరకు అవినాష్‌రెడ్డిని సిబిఐ అధికారులు నాలుగుసార్లు హైదరాబాద్‌లోని సిబిఐ కార్యాలయంలో విచారించారు. ఆదివారం ఉదయం అవినాష్‌రెడ్డి తండ్రి వైఎస్ భాస్కర్‌రెడ్డిని సిబిఐ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించడంతో ఆయన్ను చంచల్‌గూడ జైలుకు తరలించారు.


SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:16/04/23

DAY - SINGAM SERIES Dr No:182
1st Prize Rs.100000/- 664936
2nd Prize Rs.7000/- 49079
3rd Prize Rs.3500/-
01663 17012 19317 54884 67117
68649 74104 79921 84746 88368
4th Prize Rs.200/-
0252 0326 2236 3264 3416 3620 5383
7172 9644 9651
5th Prize Rs.100/-
0179 1832 2312 3211 5699 8771 8867
9422 9504 9650
6th Prize Rs.50/-
0575 1810 4105 4944 6060 7506 8683
0581 1855 4231 4991 6121 7848 8752
0693 2106 4233 5110 6409 7942 8758
0713 2420 4262 5201 6440 8087 8903
0851 2478 4348 5252 6481 8113 8991
0856 2533 4490 5266 6805 8203 9005
0905 3056 4503 5289 6813 8211 9097
0915 3467 4575 5305 6815 8243 9155
1271 3489 4674 5316 6845 8285 9672
1281 3494 4718 5416 6883 8305 9920
1325 3666 4728 5417 6910 8373
1404 3703 4756 5451 7051 8447
1549 3950 4775 5633 7158 8461
1587 3956 4925 5663 7283 8527
1602 4073 4941 5856 7424 8586

DAY - KUIL SERIES Dr No:182
1st Prize Rs.100000/- 563629
2nd Prize Rs.7000/- 55910
3rd Prize Rs.3500/-
39327 44063 51427 70382 72621
79760 81216 91349 93717 96761
4th Prize Rs.200/-
1712 2496 3221 3503 4735 7535 8959
9358 9660 9855
5th Prize Rs.100/-
0357 0445 0597 0661 3101 4369 4914
6117 6416 7378
6th Prize Rs.50/-
0159 1842 3029 4132 5609 7743 9310
0253 1888 3143 4467 5652 7779 9355
0285 1892 3165 4504 5704 7965 9499
0287 2051 3209 4583 5806 8002 9619
0481 2194 3234 4748 5817 8090 9626
0487 2217 3293 4759 5925 8217 9651
0773 2235 3300 4762 5958 8221 9776
1361 2239 3371 4932 6031 8294 9974
1393 2364 3522 4956 6270 8331 9990
1394 2369 3534 5055 6389 8350 9996
1421 2402 3761 5175 6871 8898
1428 2521 3844 5189 7034 8916
1497 2555 3921 5267 7531 8956
1517 2808 3927 5375 7621 9115
1772 2919 4000 5461 7645 9171

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:16/04/23

DAY - ROSA SERIES Dr No:182
1st Prize Rs.100000/- 253287
2nd Prize Rs.7000/- 05446
3rd Prize Rs.3500/-
10096 13243 30602 37533 47995
75848 76684 92874 93856 98126
4th Prize Rs.200/-
0274 1866 3006 3821 4951 5569 6288
6499 6631 6956
5th Prize Rs.100/-
3280 3674 4040 5112 5220 7194 7781
8648 8983 9196
6th Prize Rs.50/-
0078 1137 2949 5397 6463 7380 8965
0167 1221 3265 5480 6493 7526 9027
0190 1303 3451 5558 6516 7673 9088
0202 1470 3595 5625 6608 7680 9173
0275 1620 3667 5646 6624 7808 9296
0403 1623 3742 5717 6772 8014 9352
0448 1688 3876 5754 6872 8147 9356
0697 1980 3910 5759 6914 8169 9404
0714 2280 3926 5905 7016 8170 9651
0806 2338 4288 6023 7041 8379 9719
0819 2426 4339 6244 7065 8537
0835 2609 4459 6252 7108 8639
0895 2739 4750 6314 7166 8855
0908 2768 5181 6457 7184 8898
1000 2784 5333 6462 7284 8921

DAY - DEAR SERIES Dr No:182
1st Prize Rs.100000/- 315542
2nd Prize Rs.7000/- 52893
3rd Prize Rs.3500/-
05631 08793 11428 52767 64481
67987 76530 92751 94774 96643
4th Prize Rs.200/-
1304 1619 2575 3310 4562 5067 6203
8045 8533 9374
5th Prize Rs.100/-
1013 3056 4396 5572 5598 5722 6611
7610 8890 9496
6th Prize Rs.50/-
0139 1855 3507 4861 6121 7420 8689
0186 1884 3602 4902 6168 7488 8696
0264 1925 3684 4999 6187 7804 8701
0354 1998 3726 5049 6270 8091 8784
0393 2116 3733 5128 6332 8101 8873
0423 2126 3772 5294 6627 8144 9199
0436 2197 3814 5329 6745 8250 9278
0521 2313 3825 5379 6903 8282 9336
0909 2336 3839 5410 7015 8341 9538
1281 2423 3845 5491 7041 8440 9926
1285 2572 4153 5697 7066 8490
1352 3212 4174 5733 7164 8495
1593 3230 4180 5942 7277 8501
1616 3288 4298 5985 7312 8519
1726 3433 4439 6115 7370 8522

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:16/04/23

DAY - THANGAM SERIES Dr No:182
1st Prize Rs.100000/- 182794
2nd Prize Rs.7000/- 09346
3rd Prize Rs.3500/-
13785 17990 28634 31057 31328
32688 34303 64428 67673 73875
4th Prize Rs.200/-
1452 2478 3294 7180 7659 7872 8282
8420 8585 9648
5th Prize Rs.100/-
0456 0752 1360 1808 3206 3589 3794
7375 8432 8494
6th Prize Rs.50/-
0095 2079 3690 5158 6743 7789 9221
0134 2144 3705 5381 6748 7891 9373
0168 2162 3748 5519 6954 7971 9392
0357 2260 3839 5523 6967 8293 9445
0490 2533 3861 5710 7051 8337 9530
0587 2560 3939 5794 7165 8338 9534
0929 2638 3996 5820 7194 8384 9767
0953 2657 4074 5974 7312 8439 9779
0962 2674 4644 6133 7364 8458 9830
1200 2714 4647 6187 7409 8464 9937
1605 2931 4703 6217 7491 8526
1749 3010 4765 6334 7536 8576
1751 3153 4908 6416 7693 8710
1974 3353 4986 6561 7730 8794
2001 3448 5125 6737 7766 8925

DAY - VAIRAM SERIES Dr No:41
1st Prize Rs.50000/- 864671
2nd Prize Rs.7000/- 13792
3rd Prize Rs.3500/-
02380 26089 26320 47836 49237
52509 58917 73316 74806 94880
4th Prize Rs.200/-
0041 0340 1297 2706 3633 4157 5500
6434 6759 7461
5th Prize Rs.100/-
0106 3233 3495 6654 7885 8273 8340
8543 8658 9658
6th Prize Rs.50/-
0080 1478 3313 4879 6944 7913 9628
0090 1490 3447 4951 7134 7930 9629
0122 1701 3533 5026 7138 8000 9661
0449 1733 3659 5291 7157 8048 9682
0468 1956 3928 5292 7351 8152 9817
0670 2230 4003 5605 7477 8212 9830
0852 2286 4088 5657 7538 8293 9833
1089 2298 4178 5833 7549 8380 9938
1144 2427 4193 5849 7555 8400 9964
1176 2686 4216 5902 7645 8476 9995
1251 2723 4335 6340 7692 8551
1256 2738 4352 6369 7720 8922
1332 2739 4548 6382 7734 9263
1400 2791 4692 6745 7862 9410
1419 3050 4756 6871 7897 9468

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:16/04/23

DAY - NALLANERAM SERIES Dr No:182
1st Prize Rs.50000/- 572411
2nd Prize Rs.7000/- 01559
3rd Prize Rs.3500/-
27101 30101 40364 43315 71269
80596 81581 91069 96614 99901
4th Prize Rs.200/-
0550 0806 1213 3764 6196 6228 6763
7414 8413 9273
5th Prize Rs.100/-
1065 2255 3768 4063 4156 6004 6037
6083 8195 8734
6th Prize Rs.50/-
0003 1528 3378 5520 6860 7705 9093
0037 1573 3412 5663 6902 7922 9210
0215 1614 3604 5734 6994 8027 9238
0511 1653 3748 5831 7054 8098 9336
0592 1672 3754 5833 7134 8226 9357
0645 1696 3905 6042 7142 8233 9421
0649 1998 4028 6067 7310 8313 9531
0746 2596 4057 6101 7415 8361 9767
0819 2748 4404 6106 7417 8623 9925
0910 2788 4568 6118 7442 8648 9963
1022 2795 4612 6174 7510 8651
1044 2902 4854 6212 7527 8729
1220 3087 4961 6453 7550 8739
1344 3243 5027 6590 7559 8771
1349 3341 5049 6780 7586 8842

DAY - MANI SERIES Dr No:41
1st Prize Rs.50000/- 986101
2nd Prize Rs.7000/- 03477
3rd Prize Rs.3500/-
00236 04272 17882 19248 27284
34701 50770 71965 84312 84531
4th Prize Rs.200/-
0974 1209 1389 1562 2606 3781 3970
5419 6368 7435
5th Prize Rs.100/-
0386 0509 1831 3929 4178 4455 4736
7725 8351 9364
6th Prize Rs.50/-
0031 1318 2816 4259 5970 7362 8764
0222 1478 3045 4346 6029 7405 8796
0428 1524 3079 4349 6107 7421 8870
0554 1680 3176 4467 6139 7682 8876
0601 1888 3228 4495 6223 7701 8975
0616 2068 3472 4627 6227 7830 9044
0647 2086 3565 4647 6445 7835 9203
0668 2143 3586 4908 6709 7853 9374
0672 2265 3619 5055 6726 7957 9395
0712 2312 3633 5349 6727 8005 9923
0809 2350 3813 5411 6742 8257
1145 2602 3847 5608 6770 8437
1196 2638 3905 5658 6860 8454
1219 2704 3965 5745 7100 8550
1258 2779 3978 5856 7210 8624

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:16/04/23

DAY - KUMARAN SERIES Dr No:182
1st Prize Rs.50000/- 836938
2nd Prize Rs.7000/- 25174
3rd Prize Rs.3500/-
01895 15936 32029 33679 51314
62948 69955 72804 78715 91455
4th Prize Rs.200/-
1613 2849 3078 5361 5592 6259 7420
8161 8228 8338
5th Prize Rs.100/-
0481 0491 1407 2177 2492 4820 5589
7528 8177 9551
6th Prize Rs.50/-
0035 1199 2950 4794 5881 7429 9014
0045 1247 3243 4831 6021 7523 9035
0057 1276 3244 4891 6054 7548 9547
0136 1329 3321 4945 6158 7628 9609
0233 1473 3408 5107 6331 7843 9658
0376 1776 3640 5124 6343 7866 9677
0418 1784 3841 5187 6410 7881 9698
0426 2189 3998 5487 6572 7898 9708
0509 2274 4048 5532 6900 7998 9740
0587 2447 4065 5552 6964 8009 9995
0682 2583 4226 5616 7008 8355
0696 2756 4274 5638 7156 8463
0850 2834 4548 5764 7214 8618
0856 2906 4628 5801 7304 8668
1009 2943 4712 5873 7401 8795

DAY - VISHNU SERIES Dr No:182
1st Prize Rs.50000/- 737538
2nd Prize Rs.7000/- 52738
3rd Prize Rs.3500/-
03928 06833 14510 18293 18324
33367 48193 51315 84447 86072
4th Prize Rs.200/-
0791 1653 2670 2947 4151 4420 4914
5151 5366 6142
5th Prize Rs.100/-
0308 0481 0852 1400 1714 4125 8602
8794 8883 9838
6th Prize Rs.50/-
0060 1447 2901 4659 6227 7484 9099
0099 1596 3103 4679 6268 7497 9289
0166 1699 3123 4727 6286 7768 9293
0260 1921 3159 4947 6349 7864 9314
0402 1935 3204 4956 6531 7871 9370
0446 1941 3412 5443 6703 7894 9388
0684 1960 3476 5445 6896 7899 9405
0990 2059 3489 5760 6961 7970 9524
0995 2062 3677 5826 6985 8164 9549
1034 2142 3715 5900 7123 8446 9899
1067 2261 3913 5948 7171 8487
1082 2427 4041 6049 7212 8523
1114 2495 4467 6082 7228 8811
1131 2746 4593 6097 7231 8981
1401 2794 4629 6111 7239 9029

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:16/04/23

SWARNALAXMI SERIES Dr No:182
1st Prize Rs.50000/- 347855
2nd Prize Rs.7000/- 71907
3rd Prize Rs.3500/-
14519 25144 36428 36829 47399
58724 69823 71236 82344 93440
4th Prize Rs.200/-
0999 2193 4130 6351 6658 6926 7120
9421 9748 9906
5th Prize Rs.100/-
0807 1046 2880 4352 4501 5596 6090
7397 9282 9450
6th Prize Rs.50/-
0192 1529 2857 4641 5507 7807 9257
0242 1582 3000 4869 5604 7856 9351
0398 1828 3278 4882 5638 8007 9493
0509 1860 3310 4885 5695 8015 9573
0548 1927 3407 4968 5790 8166 9607
0628 1941 3495 4981 5923 8244 9650
0680 2095 3607 5190 6227 8260 9677
0691 2222 3680 5254 6273 8295 9839
0791 2226 3922 5260 6406 8330 9877
0913 2279 3933 5322 6762 8474 9938
0925 2281 4326 5376 6990 8627
1063 2597 4362 5424 7148 8903
1229 2602 4464 5450 7290 8909
1337 2669 4586 5470 7391 9031
1358 2693 4606 5489 7786 9204

DAY - LION SERIES Dr No:41
1st Prize Rs.50000/- 135636
2nd Prize Rs.7000/- 46916
3rd Prize Rs.3500/-
13388 24600 35248 35491 35897
57418 68274 79235 81607 92486
4th Prize Rs.200/-
0549 3104 3406 4583 4618 6042 6258
6401 6553 8390
5th Prize Rs.100/-
0005 2457 2714 3777 3934 4354 6523
6534 6659 8185
6th Prize Rs.50/-
0032 1409 3155 4392 5817 7114 8314
0051 1524 3184 4401 5944 7237 8501
0089 1571 3235 4512 5968 7294 8681
0120 1696 3239 4545 6022 7363 8711
0141 1850 3246 4571 6162 7424 8755
0202 2343 3272 4665 6182 7442 8760
0451 2351 3345 4873 6199 7646 9087
0476 2372 3452 5057 6485 7792 9156
0645 2447 3570 5111 6550 7936 9537
0648 2476 3575 5238 6673 8013 9749
0987 2598 3648 5307 6851 8071
0991 2718 3968 5447 6998 8097
1044 2989 4095 5470 7015 8237
1077 3045 4328 5643 7048 8304
1318 3127 4355 5744 7100 8306

# పత్రికల్లో విమర్శలు మంచిదే

**విలువలు పాటించని నేతలను విమర్శిస్తే తప్పులేదు**

**రాజకీయాల్లో పొద్దుతిరుగుడు పూలు పెరిగాయ్**

**పాతతరం నేతలను, సంపాదకులను ఆదర్శంగా తీసుకోవాలి**

**మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు**

**పాత్రికేయుడు కృష్ణారావుకు 'గోరా శాస్త్రి' పురస్కారం**

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఏప్రిల్ 16, ప్రభాతవార్త:** విలువలు పాటించని, స్థాయికి తగ్గట్లు పనిచేయని రాజకీయ నాయకులను విమర్శిస్తే తప్పులేదని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు అన్నారు. సద్విమర్శలను స్వాగతించడం ఉత్తమ లక్షణమని అన్నారు. ఆదివారం నగరంలోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నవసాహితీ ఇంటర్నేషనల్(నెస్లి) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇండియాగేట్ కృష్ణారావుగా సుపరిచితులైన కృష్ణారావుకు ఉద్దండ పాత్రికేయులు స్వర్గీయ గోరాశాస్త్రి పేరిట ఏర్పాటు చేసిన పురస్కారాన్ని అందించి ప్రసంగించారు. పాత్రికేయులు చేసే విమర్శల్లో విషయం ఉండాలని, ప్రస్తుతం నేతల సందర్భంగా, పత్రికలద్వారానైనా విషయం లేకుండా విమర్శలు వస్తున్నాయన్నారు. రాజకీయాల్లో నాయకులను, పాత్రికేయులను విమర్శించాల్సింది, అయితే అలాంటి వారి మాటలకు ప్రాధాన్యం ఇచ్చి, సక్రమంగా మాట్లాడిన వారి మాటలకు ప్రాధాన్యం తగ్గించటం సముచితం కాదన్నారు. ప్రస్తుత నేతలు, కొత్తగా రాజకీయాల్లోకి ప్రవేశించాలనుకునేవారు పాతతరం నేతలు అనుసరించిన విలువలు, ప్రమాణాలు తెలుసుకుని అనుసరించాలని హితవు పలికారు. రాజకీయాల్లో గంభీరతతో పాటు హ్యూమర్, గ్రామర్ ఉంటే అప్పుడే గ్లామర్‌వస్తుందన్నారు. ఇక్కడ గ్లామర్ అంటే విషయం అని, అధికారం ఎటువైపు ఉంటే అటువైపు నేతలు జేరుతున్నారంటూ రాజకీయాలు పొద్దుతిరుగుడు పువ్వులు ఎక్కువ య్యాయని చమత్కరించారు. తాను పార్లమెంట్ గ్రంథాలయానికి వెళ్లి ఆనాటి నేతల ప్రసంగాలు, విమర్శలు చదివి జ్ఞానం పెంచుకున్నానని వెల్లడించారు. సుపరిచితులైన గోవిందరామ్‌శాస్త్రి, ముట్నూరి కృష్ణారావు, ఖాసా సుబ్బారావు, నార్ల వెంకటేశ్వరరావు, వామనరావు, సిన్హా, చింతామణి వంటి ఉద్దండులైన పాత్రికేయులను ఆదర్శంగా తీసుకోవాలని హితవు పలికారు. అక్షరాలలో, వార్తల్లో జీవం అవసరమని, పాత్రికేయంలో ఈ రెండింటి మేళవింపు అవసరమన్నారు. ఇంటిలో, వీధిలో, గుడిలో, బడిలో, మాతృభాషను కాపాడుకోవాలని అన్నారు.

ప్రస్తుత నేతలు, పత్రికల్లో విలువలు, ప్రమాణాలు తగ్గుతున్నాయని, అందరూ అలాగే ఉన్నారని తాను చెప్పడం లేదని, కానీ విలువలు పాటించే వారి సంఖ్య తగ్గుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. న్యూస్, వ్యూస్ కలపకూడదని, ప్రస్తుతం ఈ ధోరణి పెరిగిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో పెడధోరణులు పెరిగిపోతున్నాయని, కొన్ని సందర్భాల్లో జుగుప్సాకరంగా కూడా ఉంటుందన్నారు. గోరాశాస్త్రి పురస్కారాన్ని కృష్ణారావుకు అందించడం ఆనందంగా ఉందన్నారు. సంపాదకీయాలతో గాక, అక్షరాల్లో దెబ్బతీసిన మహోన్నత పాత్రికేయ గోరాశాస్త్రి అని అన్నారు. సాహితీప్రపంచంలోనూ కృష్ణారావు తమదైన ముద్ర వేశారన్నారు. నిజాన్ని నిర్భయంగా, నిష్పక్షపాతంగా, కుండబద్దలుకొట్టినట్టు చెప్పి...సునిశిత విమర్శతో హాస్యాన్ని, వ్యంగ్యాన్ని, ధర్మాగ్రహాన్ని, సాహితీ వైదుష్యాన్ని సమపాళ్లలో మేళవించి గోరాశాస్త్రి సంపాదకీయాలతో ఆనాటి పాఠకులు ఎంతో ఇష్టపడేవారని, తాను కూడా ఆయన సంపాదకీయాలను ఎంతో ఇష్టంగా చదివేవాడినని అన్నారు. అనేక భాషలు దాసులను గోరాశాస్త్రి చెప్పి ఓ మాట ప్రతి పాత్రికేయుడు గుర్తుపెట్టుకోవాలంటూ 'కలం చేత్తో పట్టుకోగానే ఒక్కటటి స్ఫూరణకు తెచ్చుకోండి..మనకంటే ఉత్తమ సంస్కారాలూ, జీవితాన్ని సమగ్రంగా అర్థం చేసుకున్న వారు పాఠకుల్లో ఎందరో ఉన్నారు, పరిమితమైన మన అవగాహనకు అతీతమైన ఉన్నత హృదయులు, మేధావంతులుంటారు, అందువల్ల గడుసుతనం ప్రదర్శించకండి, మీ రాతల్లో వ్యర్థమైన గారడీలు చేసి నవ్వులపాటు కాకండి. సహృదయులు బాధపడతారు. నమ్ర హృదయంతో మీకు నిజమని తోచిన అనుభూతులను చిత్తశుద్ధితో పాఠకుల ముందు ఉంచండి, నేటి పాత్రికేయులు నిత్యం మననం చేసుకోవాలన్నారు.

కృష్ణారావు మాట్లాడుతూ పాత్రికేయ వృత్తి కష్టనష్టాలతో కూడుకున్నదని, వారికి కుటుంబంతో గడిపే సమయమే ఉండదని, ఎంత నిష్పక్షపాతంగా ఉన్నా నేతలు వారికి పార్టీల ముద్ర వేస్తారని అన్నారు. వెంకయ్యనాయుడు లాంటి నేతలు అరుదని, ఎంతో నిబద్ధత ఉన్న వ్యక్తి అని ప్రశంసించారు. ఉపరాష్ట్రపతి పదవీకాలం అయిన తర్వాత నిర్వహించిన ఉగాది సమ్మేళనం కార్యక్రమానికి వివిధ పార్టీల నేతలు హాజరయ్యారని, రాజ్యసభలో వెంకయ్యనాయుడు లేనిలోటు స్పష్టంగా కనిపిస్తోందని వారంతా చెప్పారని గుర్తు చేసుకున్నారు. పార్టీ వ్యవహారాలు చూసినప్పుడు ఆయన ఉదయం 8 గంటలకల్లా పార్టీ కార్యాలయంలో ప్రత్యక్షమయ్యేవారని, మళ్లీ ఎప్పుడో రాత్రిపొద్దుపోయాక గానీ ఇంటికి వెళ్లేవారని, అలాంటి నేతలను తాను ఎక్కడా చూడలేదన్నారు. కార్యక్రమంలో ప్రెస్ అకాడమి చైర్మన్ అల్లం నారాయణ, సీనియర్ పాత్రికేయులు కె.శ్రీనివాస్, కె.రామచంద్రమూర్తి, నవ్యసాహితీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్‌వి సూర్యప్రకాశ్‌రావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.



ప్రముఖ పాత్రికేయుడు కృష్ణారావుకు 'గోరా శాస్త్రి' పురస్కారం ప్రదానం చేస్తున్న మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చొరవతో

## శబరిమలలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టుకు పచ్చజెండా

**ప్రధానికి కృతజ్ఞతలు తెలిపిన కేంద్రమంత్రి**

**తెలుగు రాష్ట్రాల అయ్యప్ప భక్తులకు గొప్ప అవకాశం**

**హైదరాబాద్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:** శబరిమలలో అయ్యప్పస్వామి దర్శనం కోసం వెళ్లే భక్తుల కోసం కేంద్ర ప్రభుత్వం తీపికబురు అందించింది. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చొరవతో శబరిమల సమీపంలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టును నిర్మించేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ అంగీకరిం చారు. ఈ సందర్భంగా ప్రధానికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితోపాటు అయ్యప్ప భక్తుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ విషయంలో సహకరించిన పౌర విమానయాన మంత్రి జ్యోతి రాదిత్య సింధియాకు ధన్యవాదాలు తెలిపారు. ప్రతి సంవత్సరం కోటిమందికిపైగా అయ్యప్ప భక్తులు శబరిమలను సందర్శిస్తారు. ప్రధానంగా తెలుగురాష్ట్రాల నుంచి ఎక్కువ సంఖ్యలో డిసెంబరు, జనవరి నెలల్లో మండల దీక్ష సందర్భంగా శబరిమల వెళ్తారు. ఈ సందర్భంగా భక్తులకు విమానసౌలభ్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలన్న డిమాండ్ ఉంది. ఈ విష యాన్ని ప్రధానమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లగా, తాజాగా దీనిపై సూత్రప్రాయంగా అంగీక రించారు. విమానాశ్రయానికి అవసరమైన సైట్ క్లియరెన్స్‌కు పచ్చజెండా ఊపారు. ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత దేశంలో మధ్యతరగతి ప్రజలు కూడా విమానాలు ఎక్కేలా అందుబాటు ధరల్లోకి విమానప్రయాణాన్ని తీసుకువచ్చేలా కృషి చేస్తున్నారు. 2014కు ముందున్న విమానాశ్రయాలు ఎనిమిది సంవత్సరాల్లో రెట్టింపు అయ్యాయి. ప్రస్తుతం దేశంలో 150 విమానాశ్రయాలు ప్రస్తుతం దేశంలో పనిచేస్తున్నాయి. గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌ఫోర్టు పాలసీ ఆమోదం నిబంధనల ప్రకారం విమానాశ్రయం ఏర్పాటుకు రెండురకాల అనుమతులు అవసరం అవుతాయి. మొదటి దానికి పచ్చజెండా రాగా, రెండోది వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖల అనుమతులు ఉంటాయి. ఈ విమానాశ్రయం అభివృద్ధికి 2263.18 ఎకరాల ప్రభు త్వం స్థలం గుర్తించగా, టెక్నో ఎకనమిక్ ఫీజిబిలిటీ నివేదిక ప్రకారం పిపిపి మోడల్‌లో నిర్మాణం కోసం రూ.3973 కోట్ల అంచనా వ్యయం కానుంది.

## సహకార యూనియన్ చైర్మన్‌గా వరప్రసాద్

**హైదరాబాద్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్‌కు పాలకవర్గాన్ని ఏర్పాట్లు చేస్తూ సర్కార్ నిర్ణయం తీసుకుంది. సహకార యూనియన్ చైర్మన్‌గా వరప్రసాద్‌ను నియమిస్తూ వ్యవసాయ, సహకార శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇక సభ్యులుగా ఎం పురుషోత్తం, మహేష్‌లను నియమించింది. కాగా వరప్రసాద్ 2001లో పార్టీలో చేరి తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేశారు. 2001 నుండి 2007 వరకూ షాద్‌నగర్ పట్టణ పార్టీ అధ్యక్షునిగాను, తదుపరి 2010 వరకూ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, 2010 నుండి 2016 వరకూ ఉమ్మడి పాలమూరు జిల్లా యువజన విభాగం అధ్యక్షునిగా పనిచేశారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు-30

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 15:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లిగా పెరుగుతున్నాయి. శనివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 31 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,42,932 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 6493 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,87,12,540మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,38,574 మంది కోలుకోగా (99.48శాతం) శనివారం 31 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 247కు చేరింది. శనివారం జిహెచ్‌ఎంసి పరిధిలో 8 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

## హైదరాబాద్‌లో 4 కొత్త షోరూంలను ప్రారంభించిన జోయాలుక్కాస్



**హైదరాబాద్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:** వరల్డ్ ఫేవరేట్ జ్యూయెలరీ రీటైల్ బ్రాండ్ జోయాలుక్కాస్ భారతదేశ వ్యాప్తంగా తమ జ్యూయె లరీ షాప్స్ విస్తరణలు కొనసాగిస్తోంది. వీటిలో రెండు కొత్త షోరూంలు మెహిదీపట్నం మరియు సుచిత్రా ప్రాంతాల్లో ఆదివారం ఉదయం, సాయంత్రం ప్రారంభిం చింది. ఆధునిక సిగ్నేచర్ జోయాలుక్కాస్ డిజైన్‌తో ఆనందకరమైన, గొప్ప షాపింగ్ అనుభవాన్ని ఈ కొత్త షోరూంలు అందిస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది జ్యూయెలరీ అభిమానుల ప్రోత్సాహాన్ని జ్యూయెలరీ బ్రాండ్ అందిస్తోంది. ప్రతి షోరూం అన్నిరకాల ప్రెషస్ జ్యూయెలరీ అనగా గోల్డ్, డైమండ్స్, ప్లాటినమ్, జెమ్ స్టోన్స్, పెరల్ అండ్ వెండి వంటి వాటి నుంచి తయారైన లక్షలాది డిజైన్స్‌ను ప్రదర్శిస్తుంది. ప్రదర్శించబడిన డిజైన్స్ ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుంచి సేకరించబడిన సంప్రదాయబద్ధమైన సమకాలీన మరియు సాంస్కృతిక సమకాలీన జ్యూయెలరీలో విస్తృత శ్రేణిని అందిస్తున్నాయి. కొత్త షోరూమ్‌ల ప్రారంభం సందర్భంగా కస్టమర్స్ కొనుగోళ్లు చేసినప్పుడు ఉచిత గిఫ్ట్ వోచర్స్ వంటి ప్రత్యేకమైన ఆఫర్స్‌ను పొందవచ్చని నిర్వాహకులు తెలిపారు. రూ. 10వేలు, అంతకన్నా ఎక్కువ విలువ గల సిల్వర్ జ్యూయెలరీ కొనుగోలుపై రూ. 500 గిఫ్ట్ వోచర్స్, రూ. 50వేలు అంతకంటే ఎక్కువ విలువ గల గోల్డ్ జ్యూయెలరీ కొనుగోలుపై రూ. 1000 గిఫ్ట్ వోచర్, రూ. 50వేలు ఎక్కువ విలువ గల డైమండ్స్, అన్‌కట్ డైమండ్స్, ప్రెషస్ జ్యూవెలరీ కొనుగోళ్లపై రూ. 2000 గిఫ్ట్ వోచర్స్‌ను పొందవచ్చని తెలిపారు.

## మొక్కజొన్న ధరలు పతనం

**హైదరాబాద్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మొక్కజొన్న ధరలు క్రమేపీ పతనం దిశగా సాగుతున్నాయి. వ్యాపారులు, పౌల్ట్రీ కంపెనీలు సిండికేట్‌గా ఏర్పడి మొక్కజొన్న ధరలను తగ్గిస్తున్నాయనే ఆరోపణలు రైతుల నుండి వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుత యాసంగి మార్కెటింగ్ సీజన్ ప్రారంభంలో క్వింటలుకు 2,400 రూపాయల నుండి 2,500 రూపాయల వరకూ కొనుగోలు చేశారు. లోడింగ్, అన్‌లోడింగ్, హమాలీలు, రవాణా ఖర్చులు తదితర వాటిని దృష్టిలో ఉంచుకుని ధరలను నిర్ణయించుకుని అందుకు అనుగుణంగా కొనుగోలు చేసేవారు. అయితే ఇప్పుడు మొక్కజొన్న కొనుగోలు ధర గత నాలుగు రోజులుగా పడిపోయింది. క్వింటాలుకు 1,900 రూపాయల నుండి 1,950 రూపాయల వరకూ కొనుగోలు చేశారు. ఈ విధంగా ప్రారంభంలో ఉన్న ధర కంటే దాదాపు 500 రూపాయల మేర తగ్గించి మొక్కజొన్నను రైతుల వద్ద నుండి కొనుగోలు చేస్తున్నారు. దీంతో నష్టపోవాల్సి వస్తోందని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## మియాపూర్‌లో బోర్డు తిప్పేసిన రియల్‌ఎస్టేట్ సంస్థ

**కంపెనీ కార్యాలయం ఎదుట బాధితుల ఆందోళన**



**హైదరాబాద్ (మియాపూర్), ఏప్రిల్ 16, ప్రభాతవార్త:** మైత్రి ప్రాజెక్ట్స్ పేరుతో మియాపూర్ కేంద్రంగా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్న రియల్‌ఎస్టేట్ సంస్థ సామాన్య, మధ్యతరగతి ప్రజలను నిండా ముంచేసింది. సుమారు మూడువందల మంది నుండి 50కోట్లు సేకరించి.. ఉన్నట్టుండి బోర్డు తిప్పేసింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గుంటూరు చెందిన జానీపాషా, రామాంతాపూర్‌లో నివాసం ఉంటున్నాడు. ఇతను మియాపూర్‌లోని ఆల్విన్‌చౌరస్తాలో మైత్రి పాజెక్ట్స్ రియల్‌ఎస్టేట్ కార్యాలయాన్ని ప్రారంభించాడు. హైదరాబాద్‌లోని రాయల్ ఫ్యారడైజ్, రియల్‌మెంట్ అనే పేర్లతో నగర శివార్లలలోని వివిధ ప్రాంతాల్లో.. ఈపేర్లతో తనకు వెంచర్లు ఉన్నాయంటూ.. సామాన్య, మధ్యతరగతి ప్రజలనుంచి ఒక్కొక్కరి వద్ద 25లక్షల మేర డబ్బులు కట్టించుకున్నాడు. ఇందులో పెట్టుబడులు పెట్టినవాళ్లు తమకు రిజిస్ట్రేషన్ చేయమని అడుగగా.. ఎదో ఇకసాకు చెబుతూ మూడేండ్లుగా కాలం గడుపుతున్నాడు. దీంతో బాధితులు మియాపూర్ ఆల్విన్ చౌరస్తాలోని అతని కార్యాలయం వద్ద ఆదివారం ధర్నా నిర్వహించి, స్థానిక మియాపూర్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## టిడిపి అధికారంలోకొస్తే విద్వేష రాజకీయాలకు ముగింపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 16:** ప్రస్తుత విద్వేష రాజకీయ పరిస్థితుల్లో తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి తెలుగు రాష్ట్రాల సర్వతోముఖాభివృద్దికి అవిశ్రాంతంగా కృషి చేస్తున్న తెలుగుదేశం పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకురావాల్సిన ఆవశ్యకత ఇప్పుడు తెలుగు ప్రజలపై ఉందని తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పేర్కొన్నారు. భూస్వామ్య,దొరల కబంధ హస్తాల్లో నలిగిపోయిన తెలంగాణ ప్రాంత పేద వర్గాలకూ సామాజిక స్వాతంత్ర్యం, రాజకీయ అధికారం కల్పించిన ఘనత స్వర్గీయ నందమూరి తారక రామారావుకే దక్కుతుందని తెలిపారు. ఎన్టీఆర్,నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో మేటి సంక్షేమ పాలనకు తెరలేపి అభివృద్దిలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలబెట్టిన చరిత్ర తెలుగుదేశం పార్టీకి ఉందని,అలాంటి సుపరిపాలన రావాలంటే అన్ని వర్గాల ప్రజలు ఆ పార్టీకి మద్దతు పలుకాలని పిలుపునిచ్చారు. ఆదివారం తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎస్.మాసయ్య ఆధ్వర్యంలో పరిగి అసెంబ్లీ నియోజకవర్గం చౌడాపూర్ మండలానికి చెందిన 10 మంది కాంగ్రెస్,బిఆర్ఎస్,బిజెపికి చెందిన యూత్ నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి కాసాని జ్ఞానేశ్వర్, పొలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి పచ్చ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాసాని మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి అధికారాన్ని నిలబెట్టుకునేందుకు అప్పులు చేస్తూ ప్రజలను వంచిస్తున్న ప్రస్తుతం అధికారంలో ఉన్న రాజకీయ పార్టీల మోసాన్ని గ్రహించకపోతే రాబోయే రోజుల్లో పెను ప్రమాదం తప్పదన్నారు. గత పాలకులు నైతిక విలువలతో పాలన సాగిస్తే నేటి పాలకులు తమ అధికారాన్ని శాశ్వతంగా నిలుపుకోవాలన్న కాంక్షతో రాజ్యాంగ సూత్రాలను సైతం ఉల్లంఘించి ప్రతిపక్ష పార్టీల గొంతు నులిమి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నాయని విమర్శించారు. ఈ దారుణ రాజకీయ పరిస్థితులు పోయి ప్రజాస్వామ్యయుత,సామరస్య సుపరిపాలన మరలా రావాలంటే అది ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు.

**కాసాని జ్ఞానేశ్వర్ సమక్షంలో టిటిడిపిలో చేరిన పలువురు నేతలు**

కర్ఫ్యూలకు కేరాఫ్ అడ్రస్‌గా ఉన్న హైదరాబాద్ నగరాన్ని ఫీస్ సిటీగా మార్చి హైటెక్ సిటీగా తీర్చిదిద్ది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంపదను ఎన్నో రేట్లు పెంచింది తెలుగుదేశం ప్రభుత్వం అని కాసాని పేర్కొన్నారు. నాడు విజన్ 2020 పేరిట చంద్రబాబునాయుడు నాటిన ఐటీ విత్తనం నాటితే నేడు చెట్టయి దాని ఫలాలను పొందుతున్నదని నేడు కెసిఆర్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. నాడు రూ.46వేల కోట్ల బడ్జెట్‌లోనే ఉమ్మడి రాష్ట్రంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడంతో పాటు ప్రజలు కోరుకున్న మేరకు పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను అమలు చేసిన వాస్తవ పరిస్థితులను మరలా ప్రజల్లోకి తీసుకుపోవాలని టిడిపి శ్రేణులకు పిలుపునిచ్చారు.

మార్క్‌ఫెడ్ ద్వారా

## మొక్కజొన్న కొనుగోలు చేపట్టాలి

**తెలంగాణ రైతు సంఘం డిమాండ్**

**హైదరాబాద్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పండిన మొక్కజొన్నలను మార్క్‌ఫెడ్ కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం వరి కొనుగోలుపై చూపిన శ్రద్ధ ముతక ధాన్యాల సేకరణపై చూపడం లేదని సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ విమర్శించారు. రాష్ట్రంలో మొక్కజొన్న, రాగులు, కొర్రలు, సజ్జలు 2022-23 సంవత్సరంలో 14.25 లక్షల ఎకరాల్లో వేశారని గుర్తు చేశారు. అందులో 7 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పంట వేశారని తెలిపారు. వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం 20 లక్షల టన్నుల మొక్కజొన్న దిగుబడి వచ్చే అవకాశం ఉందన్నారు. కేంద్రం మొక్కజొన్నకు కనీస మద్దతు ధరను క్వింటాల్‌కు రూ.1962గా నిర్ణయించిందని.. కానీ ప్రైవేటు వ్యాపారులు మాత్రం క్వింటాల్‌కు రూ. 1200 నుంచి రూ. 1300లకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. రైతులు క్వింటాల్‌కు రూ. 500 వరకు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్క్‌ఫెడ్ ద్వారా కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసి.. అవసరమైన వారికి కోళ్ళ పరిశ్రమకు, చేపల పెంపకానికి, పశువుల దాణాకు వినియోగించే వారికి అమ్మాలని సుదర్శన, సాగర్ సూచించారు. తక్షణమే మార్క్‌ఫెడ్ కనీస మద్దతు ధరలకు మొక్కజొన్నలను కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం డిమాండ్ చేసింది.



## అమెరికాలో 'మన అమెరికన్ తెలుగు అసోసియేషన్'

**హైదరాబాద్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:** అమెరికాలోని తెలుగు వారి సంక్షేమం కోసం మరో కొత్త తెలుగు సంఘం ఏర్పాటయింది. మన అమెరికన్ తెలుగు అసోసియేషన్(మాట) పేరుతో సంస్థను ఏర్పాటు చేశారు. ఉత్తర అమెరికాలో నివసిస్తున్న ప్రవాస తెలుగు ప్రజల కోసం సేవ, సంస్కృతి మరియు సమానత్వం అందిస్తూ మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ, యువతను ప్రోత్సహిస్తూ వయోధిక పౌరులకు ఉత్తమమైన సంరక్షణను అందించడం లక్ష్యంగా పెట్టుకొని కొత్త సంఘాన్ని ఏర్పాటు చేసినట్టు సంస్థ వ్యవస్థాపకులు శ్రీనివాస్ గనగోని, ప్రదీప్ సామల తెలిపారు. ఈ నెల 14న న్యూజెర్సీలో ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రధానంగా సేవా, సంస్కృతి, సమానత్వం అనే ప్రధాన సూత్రాల ఆధారంగా సంస్థను స్థాపించినట్టు తెలిపారు. దాదాపు 20 నగరాల్లో మాట తన చాప్టర్‌లను ప్రారంభించిం దన్నారు. 2000 మంది జీవిత సభ్యులుగా నమోదయ్యారని చెప్పారు. ప్రారంభ సభలో 2500 మంది తెలుగువారు పాల్గొన్నారని తెలిపారు. డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ రచించిన మాట స్వాగత గీతంతో సభను ప్రారంభించినట్టు తెలిపారు. ప్రముఖ నేపథ్యగాయనీ సునీత, గాయకుడు అనిరుధ్‌తో కలిసి చేసిన సంగీత కచేరి అహుతులను ఆనంద పరిచిందన్నారు. కార్యక్రమంలో శ్రీఅట్లూరి, శ్రీధర్ చిల్లర, దాము గేదెల, స్వాతి అట్లూరి, జితేందర్‌రెడ్డి, డాక్టర్ స్టాన్లీరెడ్డి, పవన్ దరిసి, ప్రసాద్ కూనిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో తెలుగువాడి జెండా ఎగరవేసే

# సమయం ఆసన్నం.. అది కెసిఆర్‌తోనే సాధ్యం

**సిఎం కెసిఆర్ పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తుంది**

**ఇఫ్తార్ విందులో కేంద్ర మాజీమంత్రి సయ్యద్ ఇబ్రహీం**




ఇఫ్తార్ విందులో మాట్లాడుతున్న కేంద్ర మాజీమంత్రి ఇబ్రహీం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** ఢిల్లీలో తెలుగువాడి జెండా ఎగరవేసే సమయం అసన్న మవుతున్నదని, అది కెసిఆర్‌యేనని కర్ణాటకకు చెందిన కేంద్ర మాజీమంత్రి సయ్యద్ ఇబ్రహీం అన్నారు. జిల్లా కేంద్రంలోని ఈద్గాలో ఆదివారం అధికారికంగా ఇచ్చిన ఇఫ్తార్ విందులో అయన మంత్రి హరీష్‌రావుతో కలిసి మాట్లాడారు. ఎన్నికల సమయంలో కొత్త బిచ్చగాళ్ళలాగా వివిధ పార్టీల నాయకులు వస్తారు పోతారు వారిని నమ్మొద్దని..అభివృద్ధి చేస్తున్న బిఅర్ఎస్‌ను నమ్మాలన్నారు. సిఎం కెసిఅర్ పాలన దేశానికే అదర్శంగా నిలుస్తుందన్నారు. కర్ణాటకలో కుమారస్వామి ప్రభుత్వం ఏర్పడుతుందని అందుకు సిఎం కెసిఅర్ పూర్తిస్థాయిలో సహకారం చేస్తున్నారని తెలిపారు. హరీష్‌రావు లాంటి గొప్ప నాయకుడు ఈ ప్రాంతంలో దొరకడం మీ అదృష్టమన్నారు. హరీష్‌రావు సేవలు బీదర్‌కు అందించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో హరీష్‌రావును కనివిని ఎరగని రీతిలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ప్రభుత్వం అక్కడున్న హరీష్‌రావు మాత్రం అత్మలాగా ప్రతి చోటా తిరుగుతాడన్నారు. మం త్రి హరీష్‌రావు మాట్లాడుతూ తెలంగాణలో అమలవుతున్న పథకాలను అమలు చేయాలని కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడుతో పాటు ఇతర రాష్ట్రాల ప్రజలు సైతం నినాదంగా పెట్టుకున్నారని తెలిపారు. సిఎం కెసిఅర్ పాలన యావత్ దేశానికే అదర్శంగా నిలుస్తుందన్నారు. కెసిఅర్ సిఎం అయ్యాక కుల, మతాలకు అతీతంగా అందరి పండుగలను గౌరవించి అధికారికంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. కర్ణాటకలో కుమారసా ్వమికి మద్దతుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్, బిఅర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఫక్రొద్దీన్, పట్టణ బిఅర్ఎస్ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

**మైనార్టీ గురుకుల పాఠశాలలను ముస్లింలు సద్వినియోగం చేసుకోవాలి: మంత్రి హరీశ్‌రావు**

ముస్లింలు తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని..మైనార్టీ పిల్లలకు ఉన్నత విద్యను అందించడానికి సిఎం కెసిఅర్ అనేక గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేశారని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు కోరారు. జిల్లా కేంద్రంలోని కొండా మల్లయ్య గార్డెన్‌లో అదివారం రాష్ట్ర ప్రభుత్వం అందించే రంజాన్ కానుకలు పంపిణీ చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ మైనార్టీ గురుకుల పాఠశాలలో కొన్ని ఖాళీలు ఉన్నాయని వాటిని భర్తీ చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్ ప్రాంతాల్లో మైనార్టీల గురుకుల పాఠశాలలు ఉన్నాయని ఇంటర్ వరకు ఉచితంగా విద్యను అందించడం జరుగుతుందన్నారు. టిడిపి, కాంగ్రెస్ పాలనలో ముస్లిం మైనార్టీలకు ఒరగబెట్టిందేమిలేదన్నారు. సిఎం కెసిఅర్ ముస్లిం అడబిడ్డల పెళ్లికి షాదిముబారక్ పేరిట లక్ష 116 అర్థిక సహాయం అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తుందని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా చేసి మున్సిపల్ వాహనానికి అందించాలన్నారు. పట్టణం పరిశుభ్రంగా ఉంటనే అందరం అరోగ్యంగా ఉంటామన్నారు. సిద్దిపేట ప్రభుత్వ అసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్, బిఅర్ఎస్ నాయకులు పూజల చిన్న, వజీర్, మోయిజ్, కౌన్సిలర్ రియాజ్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో అర్డీఓ అనంతరెడ్డి, కౌన్సిలర్లు, బిఅర్ఎస్ నాయకులు మచ్చ వేణు గోపాల్‌రెడ్డి, సాయిరాం, ఇర్షద్ హుస్సేన్, అత్తర్‌పటేల్, మోహన్‌లాల్, నాగరాజురెడ్డి, కల్వకుంట్ల మల్లికార్జున్, వంగ తిరుమల్‌రెడ్డి, సాకి అనంద్ తదితరులు పాల్గొన్నారు.

PROCLAMATION REQUIRING ATTENDANCE OF DEFENDANT
(Order & Rule 20 of the Code of Civil Procedure)
Ms. Deeksha Rao, Civil Judge-04, (Central Delhi)
Room No. 137A, Tis Hazari Courts, Delhi
M/s. Delhi Integrated Multi Modal
Against
Shri Muli Chandraekhar Reddy
.... Defendant
To,
Shri Muli Chandraekhar Reddy
S/o Shri Muli Gangi Reddy
Also at : 5/1A, Nandipalle, Kathaluru
Vempalli, Mandal Kathluru Cuddapah
Andhra Pradesh- 516350
THE DEFENDANT ABOVE NAMED
Whereas you are intentionally evading service of summons it is hereby notified that if you shall not defend the case on the 18/04/2023 the day fixed for the final disposal, it will be heard determined ex-parte.
Given my hand and the seal of the court, this 24/02/2023.
Seal
Civil Judge-04
Central Delhi

వార్త


ప్రపంచాన్ని మరిచిపోయినవాడే ఈ ప్రపంచంలో ఆనందంగా ఉండగలడు.

-అనటోల్ ఫ్రాన్స్

# పెంటగాన్‌ను షేక్‌చేసిన భారీ లీక్!


అమెరికా చరిత్రలో అతిపెద్ద రక్షణరంగ రహస్యాలు లీక్ అయి ప్రపంచదేశాలను కుదిపేసింది. పెంటాగన్ రక్షణ వ్యవస్థ నుంచి లీక్ అయిందాలేక ఎక్కడినుంచి వచ్చాయన్నది ఇప్పటికీ చెప్పకపోయినా ఉక్రెయిన్‌కు అందించే యుద్ధ సాయం, సైనికశిక్షణ, సామగ్రి సరఫరా, నిధుల సాయం వంటి అంశాలు వీటిలో చోటుచేసుకున్నాయి. ఇందుకు సంబంధించి నిఘా వ్యవస్థల్లో పనిచేసిన ఒక యువకుడే ఈ పనికి పాల్పడినట్లు చెపుతూ అమెరికా నిఘా అధికారులు ఒక 21ఏళ్ల యువకుడిని అరెస్టుచేసారు. అయితే ఇపుడు ఈపత్రాలు ఎక్కడినుంచి అతడికి వచ్చాయి?ఎలా సంపాదించాడు?ఎవరి సాయంతో వీటిని సాధించగలిగాడు?వీటిని బహిర్గతంచేయడంలో అతనిలక్ష్యం ఏమిటి? యుద్ధతంత్రాలు ఇతరత్రా కీలకరహస్యాలను శత్రుదేశాలకు చేరవేయడం రివాజు. లేదా శత్రుదేశాలకు సంబంధించిన గూఢచారులు అదేపనిలోఉంటూ వాటిని చేజిక్కించుకునేందుకు శతవిధాలా ప్రయత్నాలు చేస్తుండటం మనం చూస్తున్నాం.అన్నింటికీ భిన్నంగా ఈ యువకుడు చేసిన ఈ హ్యాకింగ్,ఆ తర్వాత సోషల్ వెబ్‌సైట్‌లలో వాటిని బహిర్గతం చేయడం వెనుక ఆంతర్యం ఏమిటన్నది ఎవ్వరికీ అంతుబట్టకుండా ఉంది. పైగా అరెస్టు అయిన వ్యక్తి ఇప్పటికీ అమెరికా సెక్యూరిటీ వ్యవస్థల్లోనే పనిచేస్తుండటం గమనార్హం.ఈ దశాబ్దకాలంలో ఇంతపెద్ద రహస్యాల లీక్ ఇదేనని రక్షణరంగ నిపుణులుసైతం పేర్కొంటున్నారు. ఎయిర్ నేషనల్ గార్డ్ ఇంటెలిజెన్స్ విభాగంలో జర్నీమ్యాన్ ఈ రహస్యపత్రాల భారీ లీక్‌కు కారణం అయ్యాడంటే అధికారులే విస్తుపోతున్నారు. అమెరికా వాయుసేన దాడులకు ముందు డ్రోన్లద్వారా సమాచారంసేకరిస్తారు.ఇరాక్, సిరియావంటి చోట్లఅమెరికా పదాతిదళాలకు అవసరమైన సహాయ కార్యక్రమాలు కూడా వీటిద్వారానే అమలవుతుంది. అమెరికాలోని 600 మందికిపైగా సైనిక అధికారులకు మాత్రమే వీటితో అనుసంధానం ఉండే లింక్‌లు కేవలం 21 ఏళ్ల కుర్రాడికి ఎలాచేరాయన్నది ఇపుడు అమెరికా సిఐఎ విశ్లేషించాల్సిన అవసరం వచ్చింది.ఈ రక్షణ రహస్యాలు మొట్టమొదటిసారిగా డిస్కార్డ్ అనే సోషల్ వెబ్‌సైట్‌పై కనిపించాయి. తర్వాత వీటిసంఖ్య రానురాను పెరుగుతూవచ్చింది. డిస్కార్డ్‌ను ఎక్కువగా విడియోగేమర్లు చాట్‌రూమ్‌ల కోసం వినియోగిస్తుంటారు. వాటిలో మైన్‌క్రాఫ్ట్ అనే గేమ్ కోసం ఫిలిప్పినో యూట్యూబర్‌కోసం ఏర్పాటు చేసినచాట్‌రూమ్‌లో ఇవి కనిపించాయి.రానురాను ఈ పత్రాలు మరిన్ని ఎక్కువ సంఖ్యలో కనిపించడంతో అమెరికా గూఢచర్య యంత్రాంగం మొత్తం విస్తుపోయింది.14నెలలక్రితం రష్యాదాడితో ఉక్రెయిన్ యుద్ధం మొదలైన తర్వాత అమెరికా సైన్యంనుంచి బయటకువచ్చిన అతిపెద్ద రహస్య పత్రాల లీకేజీగా వారే అంగీకరిస్తున్నా రు. వీటిలో కొన్ని ఆరువారాల క్రితమే రూపొందించినవి కూడా ఉన్నాయి. పెంటగాన్ అధికారులు కూడా ఇవి వాస్తవపత్రాలేనని అంగీకరించడం గమనార్హం.ఉక్రెయిన్‌కు అందిస్తున్నయుద్ధ సామగ్రి, సైనికుల శిక్షణకు సంబంధించిన వివరాలున్నాయి. మరికొన్నివారాల్లో మొదలు కాబోతున్న కొత్తదాడుల వ్యూహాల వివరాలు,కొన్ని బ్రిగేడ్ల వివరాలు కూడా వీటిలో ఉండటంచూసి అమెరికా పాలనవ్యవస్థ మొత్తం ఆశ్చర్యానికిలోనైంది. ఇతరదేశాలనుంచి రహస్య డాక్యుమెంట్లు సేకరించివాటిని తమకు అనుగుణంగా మార్చుకోవడం ఈ రష్యా,చైనా,అమెరికా దేశాలకు నిత్యకృత్యంగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే.కేవలం ఈమూడేకాదు ప్రపంచంలోని ఏ ఇతర పెద్ద దేశమైనా ఇదేవిధానాలు అనుసరిస్తుంటాయి.తాజాగా ఈ లీక్ వ్యవహారంలో ఏయేట్యాంకులు అందించే వివరాలుకూడా ఉన్నాయి.ఉక్రెయిన్‌కు ఎక్కువగా పశ్చిమదేశాలు అందించినవే ఉన్నాయి. మరోపత్రంలో ఉక్రెయిన్ తూర్పుప్రాంతంలో క్షేత్రస్థాయి పరిస్థితుల్లో మార్పులు కూడా వివరించారు.శీతాకాలంలో ఉక్రెయిన్ వైమానిక దళానికి ఒకపరీక్షలాగే కొనసాగింది.ఈవైమానిక సామర్థ్యం ఎలాఉంది అనేవివరాలు కూడా ఈ లీక్‌అయిన పత్రాల్లో ఉన్నాయంటే ఈ యువకుడు ఎంతో నైపుణ్యంతోనే కీలకపత్రాలను బహిర్గతం చేసాడన్నది నిర్వివాదాంశం. ఇజ్రాయిల్‌తో మొదలుకుని దక్షిణకొరియా వరకూ ఉక్రెయిన్‌పై ఎలాంటిచర్చలు జరిగాయన్న వివరాలుకూడా వెల్లడిఅయ్యాయి.వీటిలో కొన్ని డాక్యుమెంట్లు టాప్‌సీక్రెట్ అని మార్క్‌చేసారు. మరికొన్ని అమెరికాకు మిత్రపక్షాలుగా ఉన్న దేశాల నిఘావిభాగాలే చూసేందుకు అనుమతి ఉందని కూడా వీటిలో ప్రస్తావించడంచూస్తే అత్యంతలోతుగా ఎంతో వ్యూహాత్మకంగానే వ్యవహరించి వీటినిరాబట్టినట్లు తెలు స్తోంది.అయితే ఉక్రెయిన్‌యుద్ధంలో మృతులవివరాలపైనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. 1.25 లక్షలనుంచి 1.31 లక్షలుగా చెప్పారు.అలాగే రష్యా సైనికులు2.23 లక్షలవరకూ చనిపోయినట్లు ప్రస్తావించిన అంశాలనేరష్యా కూడా అంగీకరించడంలేదు. రష్యాను నిస్తేజపరిచేందుకు మాత్రమే ఈపత్రాల లీక్‌ను అమెరికా వ్యూహాత్మకంగా బయటపెట్టిందని దీనివల్ల రష్యాకు ఎంత మాత్రం నష్టంలేదని ఈలీక్ అంతా భూటకమని కొట్టిపారేస్తోంది.ఇలాంటి లీకులు 2019లో కూడా బ్రిటన్ ఎన్నికల ముందు అమెరికా బ్రిటన్‌వాణిజ్య సంబంధాలను ప్రభావితం చేసే కీలకపత్రాలు వెలుగులోకి వచ్చాయి. రెడిట్, ఫోర్‌చాన్ మరికొన్ని సోషల్ వెబ్‌సైట్లలో దర్శనమిచ్చాయి. అయితే ఈపత్రాలు తమకు రష్యా వైపునుంచి వచ్చాయని రెడిట్ అంగీకరించింది కూడా గత ఏడాది ఆన్‌లైన్ గేమ్ వార్ థండర్‌లోకూడా కొందరు ప్లేయర్లు ఇలాంటి కొన్ని కీలక డాక్యుమెంట్లను పోస్టుచేసారు. అయితే ఇపుడు ఇవన్నీ బయటకువచ్చిన తర్వాత ఉక్రెయిన్‌పై రష్యా వ్యూహం ఏమిటన్నదే ఇపుడు ప్రపంచదేశాల్లో చర్చజరుగుతోంది. వ్యూహం మార్చి రష్యా మరింతభీకర పోరుకు దిగితే ఉక్రెయిన్‌పరిస్థితి ఏమిటి? మద్దతిచ్చే దేశాల నుంచి ఉక్రెయిన్‌కు ఎంతమాత్రం అండదండలుంటాయి అన్నదే ఇపుడు మిలియన్ డాలర్‌ప్రశ్నగా మారింది.

అది చేస్తాను, ఇది చేస్తాను అని ప్రతినలు చేయకు. అది నీ శక్తిని ప్రదర్శించకపోగా, నీ వెనుక నీవే పరుగెత్తేటట్లు చేస్తుంది.



ఫుల్లర్

అతి తక్కువ అధికారం చెలాయించేది ఉత్తమ ప్రభుత్వం. అతి ఎక్కువ వసతులు సమకూర్చేది అత్యుత్తమ ప్రభుత్వం.



వాల్ట్ విట్‌మన్

## ప్రజావాక్కు



### ప్రేరణ కోణం తేల్చండి!

కోడికత్తికేసులో కుట్రకోణం లేదని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) సంస్థ నిగ్గు తేల్చింది. అంతేకాకుండా నిందితుడు జగన్మోహన్‌రెడ్డి వీరాభిమాని అనికూడా దర్యాప్తులో వెల్లడయినట్లు చెప్పడంజరిగింది.మరి దాడి ఎందుకు చేసినట్లు? అసలు గాయం అయిందా? రాష్ట్రపోలీసులకు ఫిర్యాదు చేయకుండా, వారిపై నమ్మకం లేదని చెప్పడమే కుట్రపూరితం.వైద్యం చేసిన వైద్యులను కూడా విచారించాలి. జగన్మోహన్‌రెడ్డి నాలుగు సంవత్సరాల తర్వాత తాజాగా కోర్టులో వేసిన పిటిషన్ కూడా అనేక అనుమానాలకు తావిస్తోంది. రాజకీయ లబ్ధికోసమే ఈ డ్రామా నడిపించినట్లు ప్రజలు భావిస్తున్నారు. నిందితుడిని, కేసుతో ప్రత్యక్షంగా, పరోక్షంగా సంబంధం ఉన్న అందరినీ విచారించి డ్రామా కోణాన్ని కూడా ఛేదించాలి. జగన్మోహన్‌రెడ్డి తాజాగా వేసిన పిటిషన్‌లో అనేక అవాస్తవాలు ఉన్నాయి. విమానాశ్రయంలో సిసికెమెరాలు పనిచేస్తున్నా చేయడం లేదని కోర్టును తప్పుదారిపట్టించారు. కుట్రకోణం ఉందనడం పెద్ద కుట్రగా భావించాలి. చట్టం ముందు అందరూ సమానమే! నిజం నిగ్గు తేలాలి. తప్పుచేసిన వారికి శిక్షపడాలి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### ప్రతి వ్యక్తికి బాదుడు సెగ?

ప్రతి కుటుంబానికి మేలు చేశామంటూ శాసనసభ వేదికగా ముఖ్యమంత్రి ఓ రంగుల ప్రపంచాన్ని చూపించే ప్రయత్నం చేశారు.నిజానికి ప్రజలకు ఒనగూరిన లబ్ధికంటే పన్నుల భారం అధికంగా ఉంది. గతంలో కూడా సంక్షేమ పథకాలు ఉండేవి. అయితే గత ప్రభుత్వాలు సామాన్యులపై పన్నుల భారం మోపాలంటేఒకటికి రెండుసార్లు ఆలోచించేవారు. ఇప్పుడు నిత్యం ఏ విధంగా జనాన్ని పిండుకు తినాలా అన్న కోణంలోనే పాలన సాగుతోంది.అభివృద్ధి లేకపోగా దుబారా ఖర్చు భారీగా పెరిగాయి.నవరత్నాలు అంటూ ప్రచారం చేసుకుంటున్నా నాసిరకం సేవలతో సామాన్యులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ ఆస్పత్రులు, రోడ్ల పరిస్థితి దయనీయం.

-జి.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ఆవాసాలు ఏర్పాటు చేయాలి

పట్టణ ప్రాంతాల్లో, రోడ్లమీద, బస్టాండుల్లో ఎక్కడ చూసినా బిచ్చగాళ్లు కనిపిస్తుంటారు. అద్దాలు అతికించి బస్టాండ్లు కడితే అక్కడ అడుక్కునేవారిని చూస్తే మనసు చలిస్తుంది. ప్రభుత్వం వారి స్థితిగతుల్ని తెలుసుకొని వారికి ఉపాధిని కల్పించి నివాస గృహాలు ఏర్పాటు చేయాలి. అప్పుడే సంపూర్ణ అభివృద్ధి అవుతుంది. పేదరికం అనే అసమానతలు తగ్గుతాయి.

-ముక్కపల్లి సాగర్, సిద్ధిపేటజిల్లా

### అమూల్ వద్దు!

పక్కన కర్ణాటక రాష్ట్రంలో అమూల్ పాలు, పాల ఉత్పత్తులకు వ్యతిరేకంగా అక్కడిప్రజలు పెద్దఎత్తున సంఘటితం అవుతున్నారు. అక్కడి పాలకుల దుర్బుద్ధి నిర్ణయాలకు వ్యతిరేకంగా వచ్చిన ప్రజాస్పందనగా అర్థం అవుతున్నది. మన రాష్ట్రంలో కూడా పాలకులు పాడి రైతులకు ఇచ్చిన హామీకి విరుద్ధంగా గుజరాత్ రాష్ట్రానికి చెందిన అమూల్‌కు ఎర్రతివాచీపరిచి అన్ని విధాలాసహకరిస్తున్నారు.అందుకు ఎంతోప్రజాధనం ఖర్చుపెడుతున్నారు. అధికార యంత్రాంగం మొత్తం అమూల్ సేవలకు అంకితమైపోయింది. పోటీతత్వాన్ని పెంచితే పర్వాలేదు కానీ దుర్బుద్ధితో స్థానికడెయిరీలను దెబ్బతీయడానికి అధికార దుర్వినియోగంచేస్తున్న పాలకులకుయుక్తులను ప్రజలు తిప్పికొట్టాలి. మన రాష్ట్రంలో కూడా పాడి రైతులు అమూల్ సంస్థకు పాల విక్రయాలు నిలిపివేయాలి. వినియోగదారులు కూడా బహిష్కరించి స్థానిక సహకార డెయిరీల ఉత్పత్తులు వినియోగించాలి.

-జి.రామకృష్ణ,ఏలూరు, ఏలూరుజిల్లా

### రాజన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయాలి

ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వం చేపట్టిన అన్నా క్యాంటీన్లు తొలగించారు. అయితే వాటిస్థానంలో రాజన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఉమ్మడి రాష్ట్రంలో ఉచిత విద్యుత్‌తోపాటు ఎన్నోసంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినఘనత స్వర్గీయ రాజశేఖరెడ్డి గారిది. ఆయన పేరు మీద రాజన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తే బాగుంటుంది.పేదలకు మంచి జరుగుతుంది.ఏపి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ విషయాన్ని గమనించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

### ఛార్జీలు తగ్గించాలి

వందే భారత్ రైలు సికింద్రాబాద్ నుంచి తిరుపతి వేశారు. 130 కిలోమీటర్ల వేగంతో అత్యంత వేగంగా గమ్యానికి చేరుస్తుండడం మన ప్రయాణీకులకు ఒక గొప్పవరం. వచ్చే రెండేళ్లలో దేశమంతటా ఈ వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టేందుకు రైల్వేశాఖ ఇప్పటికే ఒక ప్రణాళికను సిద్ధం చేసింది. అంతా బాగానే ఉందికానీ రైల్వే ఛార్జీలు మాత్రం చాలా ఎక్కువగాఉన్నాయి. అయితే ముఖ్య విషయం ఏమిటంటే సికింద్రాబాద్‌నుంచి విజయవాడకు నాలుగుగంటల సమయం పడుతోంది. అయితే సూపర్ ఫాస్ట్, ఎక్స్‌ప్రెస్ రైళ్లు గమ్యస్థానానికి ఆరుగంటల్లో చేరుస్తాయి. టిక్కెట్లు ధర చాలా ఎక్కువ. అంటే ఇతర రైళ్లకు, వందే భారత్‌కు తేడా కేవలం రెండు గంటలు మాత్రమే. రెండుగంటల సమయానికి ఆ రెండు గంటల సమయం కోసం అదనంగాచెల్లించుకోవాల్సి వస్తుంది.

-ఎం.రామస్వామి, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సిబిఐ స్వతంత్ర ప్రతిపత్తిని పరిరక్షించలేమా?

కార్యనిర్వాహక వ్యవస్థలో ఓ అతి సంవేదనా శీలమైన విభాగంగా కొనసాగుతున్న సిబిఐ అవినీతిపై బ్రహ్మాస్త్రంగా మారాలంటే అధికార పక్షానికి నమ్మిన బంటనే అపకీర్తికి దూరంగా నిష్పక్షపాతం, నిజాయితీలే తన సహజ ఆభరణాలుగా, రాజ్యాంగ విధేయతతో విధి నిర్వహణలో రుజువర్తనతో ముందుకు సాగినప్పుడే ఇటీవల ఈ దేశ ప్రధానమంత్రి గారన్నట్లు అవినీతి నిర్మూలనకు బ్రాండ్ అంబాసిడర్‌గా సిబిఐ తన అస్థిత్వాన్ని కాపాడుకోగలుగుతుంది. లేనిపక్షంలో దేశంలో పెద్దపెద్ద నేరాలను పరిశోధించి నేరస్తులను కఠినంగా శిక్షించే బాధ్యతను మోయాల్సిన అత్యంత ప్రతిష్టాత్మక నేరపరిశోధన సంస్థయైన సిబిఐ ప్రతిష్ట మసకబారి, నేరాల సంఖ్య పెచ్చుమీరి సామాజిక భద్రతకూ, దేశ ప్రగతికి అవరోధంగా మారి ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద ప్రజాస్వామ్యవ్యవస్థ ప్రమాదంలో పడవచ్చనే మేధావుల, ప్రజాస్వామిక వాదుల అభిప్రాయాన్ని గౌరవించ కతప్పదు.



డాక్టర్ నీలం సంపత్

కేంద్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకమైన నేర పరిశోధనా సంస్థ నిన్నటికి నిన్న సిబిఐ వజ్రోత్సవాలు జరుపుకున్న శుభవేళ ఆసంస్థ 60 సంవత్సరాల చరిత్రలో చిరస్మరణీయమైన విజయాలతోపాటు, చెరపలేని ఆరోపణలమకిలీని అంటించుకున్న సంఘటనలూ అనేకమే. ఢిల్లీ ప్రత్యేక పోలీస్ చట్టంస్థాయి నుండి సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌గా రూపాంతరం చెందిన తర్వాత నుండి నేటివరకూ కేంద్రంలోని ఏ రాజకీయ పార్టీ అధికారంలో కొనసాగినా సిబిఐ స్వతంత్ర ప్రతిపత్తి గలిగిన దర్యాప్తుసంస్థగా కాకుండా కేంద్ర ప్రభుత్వ చెప్పుచేతల్లోనే వ్యవహరించే జేబుసంస్థగా వ్యవహరిస్తుందనే అపఖ్యాతిని మూటగట్టుకోవడం గమనార్హం.తొలినాళ్లలో ఆ సంస్థ వ్యవస్థాపక డైరెక్టర్ డి.పి కోహ్లి గారన్నట్లుగా ఆ సంస్థ ఉద్యోగులకు కర్తవ్యానికి విధేయులుగా, బాధ్యతల నిర్వహణలో సామర్థ్యం,రుజువర్తనలే గీటురాళ్లుగా విధి నిర్వహణను కొనసాగించే పరిస్థితులు నేడు ఉన్నాయానే ప్రశ్న ఉత్పన్నం కాకమానదు. ఎందుకంటే తదనంతర డైరెక్టర్లంతా పలుసందర్భాల్లో సిబిఐని కేంద్రప్రభుత్వ ఉక్కుపంజరంలో బందీయైన చిలకగా అభివర్ణించడాన్ని నిష్ఠుర నిజంగా భావించక తప్పదు.ఆనాడే కాదు నేడుకూడా దేశంలో ఏ ఘోర నేరంజరిగినా వెంటనే దాని నిగ్గుతేల్చే బాధ్యతను సిబిఐకి అప్పగించాల్సిందేననే డిమాండ్ అధికార విపక్షమనే తేడా లేకుండా ముందుకు రావడం నేరపరిశోధనలో దాని తిరుగులేని సామర్థ్యానికి ప్రతీకగా అభివర్ణించక తప్పదు. కేంద్రంలో సుదీర్ఘకాలం పాటు ప్రభుత్వాన్ని నడిపిన కాంగ్రెస్, సిబిఐని నియంత్రించిన శైలిని బట్టి ఆనాడు సిబిఐని కాంగ్రెస్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌గా ప్రతిపక్షాలు ఆరోపించడం తెలిసినదే. ఇకపోతే గత తొమ్మిదేళ్లలో జరిగిన ఘటనలూ, గణాంకాలతో సహాసిబిఐ పనితీరుని విశ్లేషించినప్పుడు సిబిఐపెడుతున్న కేసుల్లో తొంబైశాతం కేసులు కేంద్రంలో అధికారంలో ఉన్న రాజకీయపార్టీ ప్రత్యర్థులైన విపక్షరాజకీయ పార్టీలకు చెందిన వ్యక్తులపై వారిని రాజకీయంగా అణచివేసే బ్రహ్మాస్త్రంగా, నేలమట్టం చేసే బుల్‌డోజర్‌గా వ్యవహరిస్తున్న వైనాన్నిబట్టి సిబిఐ స్వభావం మారలేదనే సత్యాన్ని రుజువు చేస్తోందనే భావన సర్వత్ర వెల్లువెత్తుతోంది. మరోవైపు ఆరోపణలను ఎదుర్కొంటున్న సదరు వ్యక్తులు అధికార పార్టీలోచేరితే విచారణ స్తబ్ధతను చేరుకొని కేసుల మూసివేతకు దారితీస్తున్నాయనే ఆరోపణ వార్తల్లోని నిజాల నిగ్గు తేల్చాల్సిందే. రాజకీయ రాగద్వేషాలకు అతీతంగా నేరస్తులకు అరదండాలు వేయడంలో సిబిఐ విశ్వసనీయత పాతాళానికి చేరిందనే కఠోర వాస్తవాల నేపథ్యంలో వివక్షాపూరితమైన సిబిఐ దాడుల నుండి తమను తాము కాపాడుకోవడానికి ప్రతిపక్షపార్టీల పాలనలో ఉన్న తొమ్మిదిపార్టీలలో నేర పరిశోధన కోసం సిబిఐ ప్రవేశాన్ని నిషేధిస్తూ తమతమ రాష్ట్రాల అసెంబ్లీల్లో తీర్మానాలు చేయడం రాజకీయాలకు అతీతంగా నిజాయితీకి నిష్పక్షికతకూ నిలువెత్తూ నిదర్శనంగా పూర్తి స్వతంత్ర ప్రతిపత్తిగలిగిన నేరపరిశోధన సంస్థగా సిబిఐ పనిచేయడం లేదనే అభిప్రాయాన్ని పాలనా నిపుణులే కాదు, న్యాయస్థానాలు సైతం వ్యక్తీకరిస్తుండడం గమనార్హం. నిన్నగాక మొన్న మహారాష్ట్రలో ప్రతిపక్షంలో ఉన్న ఉద్ధవ్‌థాకరే ప్రభుత్వం ఆ రాష్ట్రంలో సిబిఐ ప్రవేశాన్ని నిలుపుదల చేయగా తదనంతర పరిణామాల నేపథ్యంలోఅధికారంలోకి వచ్చిన ఏకనాథ్‌షిండే ప్రభుత్వం సిబిఐకి ఎర్రతివాచీ పరిచి స్వాగతం పలకడం కేంద్ర ప్రభుత్వానికి సిబిఐకి మధ్య ఉన్న అనుబంధానికి నిలువెత్తు ఉదాహరణగా భావించకతప్పదు. అంతెందుకు నిన్నటికి నిన్న తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యేల ఎరకేసును సిబిఐకి అప్పగించాల్సిందేనని కేంద్రంలో అధికారంలో ఉన్న రాజకీయ పార్టీ న్యాయస్థానాల తలుపు తట్టినవైనం ఆ కోవలోకే వస్తుందనే సత్యాన్ని జీర్ణించుకోకతప్పదు. ఈనేపథ్యంలో సిబిఐ ప్రజాస్వామ్యవ్యవస్థ




మూడు మూలస్తంభాలలోఒకటైన కార్యనిర్వాహక వ్యవస్థ, పోలీసు శాఖల ప్రామాణిక గైడ్‌లైన్స్‌ను త్రికరణశుద్ధిగా పాటిస్తూ రాజ్యాంగానికి, చట్టాలకు విధేయతతో పనిచేయాలే తప్ప అధికారంలో ఉన్న రాజకీయపార్టీల ప్రయోజనాల కోసంకాదనే భారత సర్వోన్నత న్యాయస్థానం మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యన్.వి. రమణ గతేడాది చేసిన ఉద్బోధన దాని వ్యవహారశైలికలో ఎలాంటి మార్పుని తీసుకురాకపోవడం గమనార్హం. 2018లో ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్‌కు చేసిన సవరణ ప్రకారం లంచాన్ని తీసుకునే వారితోపాటు దాన్నిఇచ్చేవారు కూడా నేరస్తులూ. చట్టప్రకారం శిక్షార్హులే అయినప్పుడు తప్పని పరిస్థితుల్లో లంచాలను ఇచ్చినవారు తాము లంచాలనిచ్చామని తెలియచేస్తూ శిక్షకు గురికావడానికి ఎలా సిద్ధపడతారో తెలియడం లేదనే అభిప్రాయాన్ని సిబిఐ మాజీ డైరెక్టర్ నాగేశ్వర్‌రావు గారు వ్యక్తీకరించడం గమనార్హం. మరోవైపు కేంద్ర ప్రభుత్వ ముందస్తు అనుమతిలేకుండా ఆరోపణలను ఎదుర్కొంటున్న ఏ వ్యక్తులపై, సంస్థలపై కూడా సిబిఐ కేసులు ఫైల్ చేయడానికి వీల్లేదు.ఈ సవరణ ఫలితంగా వికృత రాజకీయ కోణాలు ఆవిష్కరించబడి అధికార పార్టీకి చెందిన వారికి సదరు నేరాల నుండి ఇమ్యూనిటీ లభించడమే కాకుండా ప్రతిపక్షపార్టీలకుచెందిన వ్యక్తులపై, వ్యవస్థలపై కక్షసాధింపు కేసుల సంఖ్య పెరుగుతుందనే వాదనకు వాస్తవ గణాంకాలు బలాన్ని చేకూరుస్తున్నాయనిపిస్తోంది. ఈ దేశ ఆర్థికమూలాలను సైతం బలహీనపరిచే అనేక కుంభకోణాలలో రాజకీయ నాయకుల పాత్రపై ఆరోపణల నేపథ్యంలో దశాబ్దాలు గడిచినా కనీసం అభియోగపత్రాలు దాఖలు చేయడానికి ఆసక్తిని కనపరచకపోవడం ఫలితంగా ఓవైపు పెండింగ్ కేసుల సంఖ్య పెరగడమేకాదు సరైన సాక్ష్యాలు లేకనో,ఆధారాలను సేకరించడంలో వైఫల్యం చెందడం మూలాననోగాని న్యాయస్థానాలలో అత్యధికశాతం, సిబిఐ కేసులలో కన్విక్షన్ రేటు తగ్గిపోతుండడం గమనార్హం. రాజకీయ ఒత్తిళ్ల మూలాన నత్తను మరిపిస్తున్న సిబిఐ విచారణ ప్రక్రియతో 20 సంవత్సరాలు గడిచినా ఇంకా అభియోగపత్రాలను దాఖలు పరచని కేసులపట్ల సాక్షాత్తూ ఈ దేశ సర్వోన్నత న్యాయస్థానం అసహనాన్ని ప్రదర్శించడమేకాదు ఆక్షేపించినా ఆశించిన ఫలితాలు రాకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో సదరు నేర పరిశోధన సంస్థ పని తీరుని సమగ్రంగా మదింపు చేయాలనే నిర్ణయాన్ని 2021లోనే ఈ దేశ సర్వోన్నత న్యాయస్థానం తీసుకున్న వైనం ఆ సంస్థ పనితీరుపై అనేకప్రశ్నలు తలయెత్తేలా చేయడమే కాకుండా దాని ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేదే.పాలనలో పారదర్శకత మార్గదర్శకాలలో స్పష్టతలు కార్యనిర్వాహక వ్యవస్థ ప్రాధమ్యాలైనప్పుడు ప్రభుత్వపరంగా లబ్ధిదారులైన ప్రజలకు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఫలితాలు అందేక్రమంలో అవినీతి పుట్టుకకు ఆస్కారమేలేదు. కాని ఆచరణలో వివిధ చట్టాలు,పాలనా విధానాల అమలులో లోపాల ఫలితంగా అవినీతి పేట్రేగిపోతుంది.లంచాలు లేకుండా అడుగు కదపని బ్యూరోక్రసీ వ్యవహారశైలితోపాటు రాజకీయాలు, ఎన్నికలు ఓ లాభసాటి వ్యాపారంగా మారుతున్న నేపథ్యంలో అక్రమ మార్గాల ద్వారా కోట్లను గడించడం రాజ్యాంగ వ్యవస్థయైన ఎన్నికల కమిషన్ కళ్లు గప్పి ఓటర్లను ప్రలోభాలకు గురిచేసి కోట్లాది రూపాయలను ఖర్చుచేయడం ద్వారా మాత్రమే రాజ్యాధికారాన్ని చేజిక్కించుకునే పరిస్థితులేర్పడడం, మళ్లీ ఎన్నికల్లో గెలిచిన తర్వాత తాము ఎన్నికల్లో పెట్టిన కోట్ల రూపాయలను వడ్డీతోసహా తిరిగి సంపాదించుకోవడానికి అనేక కుంభకోణాలకు పాల్పడుతున్న వైనాన్ని గమనించినప్పుడు ఇదో విషవలయంగా మారి రాజకీయ అవినీతి పెరుగుదలకు కారణభూతంగా మారుతుందని బుద్ధిజీవులనుకుంటున్నారు.ఒకకోణంలో ఎన్నికల అవినీతే రాజకీయఅవినీతిగా రూపాంతరం చెందుతూ మిగతా అన్ని రకాల అవినీతులకు మూలంగా మారుతున్న నేపథ్యంలో ఈఅవినీతిని నియంత్రించాల్సిన బాధ్యత నిక్కచ్చిగా ప్రభుత్వాలదే. దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన నేర పరిశోధనా సంస్థగా పేరుగాంచిన సిబిఐ కేంద్రంలో అధికారంలో ఉన్న రాజకీయ పార్టీల ఒత్తిళ్ల సంకెళ్ల నుండి విడివడి పూర్తి స్వతంత్ర ప్రతిపత్తిగలిగిన నేరపరిశోధన సంస్థగా పనిచేస్తూ పార్లమెంటుకు ప్రజలకూ జవాబుదారీగా వ్యవహరించాలంటే ఓప్రత్యేక చట్టం ద్వారా ఆ వెసులుబాటుని కలిగించడంతోబాటు ఆ సంస్థ డైరెక్టర్ నియామకం కూడా ఎన్నికల కమిషనర్ల నియామక ప్రక్రియలాగా జరిగితే బాగుంటుందనే న్యాయనిపుణుల అభిప్రాయంతో ఏకీభవించతప్పదు.అదేవిధంగా ఆయన పదవీ కాలపరిమితి రెండు సంవత్సరాలకు మించి ఉండరాదనే సుప్రీం ఆదేశాలను పరిగణనలోకి తీసుకుంటూ తమ కిష్టమైనవారిని ఐదు సం॥ కాలపరిమితితో కొనసాగించవచ్చనే ఆర్డినెన్స్‌ను వెనక్కితీసుకోవాలి. సిబిఐ తన సంస్థాగత సమస్యల నుండి బయటపడి నాణ్యమైన సేవలను అందించాలంటే అందులో ఖాళీగాఉన్న 1673 ఉద్యోగాలను సమర్థులైన అధికారులచే తక్షణమే భర్తీ చేయాలని పార్లమెంటరీ స్థాయీ సంఘంచేసిన సిఫార్సులను అమలుపరచాల్సిందే. ●

# 'స్టిక్కర్ రాజకీయం'తో టిక్కెట్‌లేని వినోదం!



అన్నవరపు బ్రహ్మయ్య

రాజకీయ పార్టీల స్టిక్కర్ల పోటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు టిక్కెట్ లేని వినోదాన్ని కలిగిస్తోంది.దాదాపు ముప్పయి నలభైఏళ్లక్రితం గ్రామ పంచాయితీ, పురపాలక సంఘాల ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు డోర్ పోస్టర్లు పేరిట సాధారణ పేపరుపై తమ ఎన్నికలగుర్తును ముద్రించి ఇంటి తలుపులపై మైదా పిండితో అంటించేవారు. దానినే పెద్ద ప్రచారం అనిభావించేవారు.ఎవరికివారు తమ గొప్పతనాన్ని చెప్పుకొంటుంటే సెల్ఫ్‌డబ్బా లేదా సొంత డబ్బాఅంటారు. గతంలో కొంతకాకపోయినా కొంతైనా ఎవరికి వారుతన గురించి తానే చెప్పుకోవడానికి కొంచెం సిగ్గుపడేవారు. కానీ నేడు సొంత డబ్బా కొట్టుకోవడం అలవాటైంది. పైగా మన డబ్బామనం కొట్టుకోవాలే కానీ మన డబ్బాఇతరులు ఎందుకు వాయిస్తారు?అంటూ తప్పులేదనట్టుగా మాట్లాడుతారు. అందుకే కాబోలు మీరే మా నమ్మకం అని స్టిక్కర్లు అంటిస్తుంటే కాదు కాదు మీరే మా దరిద్రం అని కౌంటర్‌గా స్టిక్కర్లు వస్తున్నాయి.జగన్ కాదు పవన్ మా నమ్మకం అని ఒకరు స్టిక్కర్లు అంటిస్తున్నారు. నిజానికి ఎవరి కాళ్లు వారు మర్దనం చేసుకొంటే అంతగా బాగోదు. మన కాళ్లను ఇతరులు మర్దన చేస్తే బాగుంటుంది కాని ఇదేమి విచిత్రమో ఒకవైపు షెడ్యూల్ ప్రకారం బటన్‌నొక్కి వందల కోట్లను ధారపోస్తున్నారు. అయినా ప్రజల నుంచి స్పందన లేకుండాపోయింది. అందుకే కాబోలు సొంత డబ్బా అనివార్యమైంది. గతంలో సాధారణ ఎన్నికలొస్తే వీధులలోని గోడలన్నీ కరాబయ్యేవి.రాజకీయ పార్టీ అభ్యర్థులేకాదు స్వతంత్ర అభ్యర్థులు కూడా తన శక్తి మేరకే తన గుర్తుకు లేదా తన పార్టీకి ఓటు వేయండిఅంటూ రాయించేవారు. ఒక దశలో ఎన్నికలకు రెండు, మూడు నెలల ముందుగానే ఎన్నికల్లో పోటీ చేయాలనుకొనే అభ్యర్థులు తమ సొంతింటి గోడలన్నట్టుగా వీధులలోని




గోడల మీద రిజర్వుడ్ అని రాసుకొనేవారు.వారికి పార్టీ టిక్కెట్ వచ్చిన తర్వాత గోడలపై రాతలు రాసుకొనేవారు. ఎన్నికలు అయిపోయిన తర్వాత పోటీచేసిన అభ్యర్థులు ఎవ్వరూ గోడలను పట్టించుకొనేవారు కాదు. స్తోమత కలిగిన ఇంటి యజమానులు గోడలకు సొంత ఖర్చులతో సున్నాలు వేయించుకొంటే అటువంటి స్తోమత లేనివారి గోడలను వదిలేసేవారు. దాంతో మళ్లీ ఎన్నికలు వచ్చేవరకుగోడలపై రాసిన నేతలపేర్లు ఎండకు ఎండి, వానకు తడిసి వెలిసిపోయి, మాసిపోయి ఉండేవి. కొంత మంది ఎవరికి వారే తమ పేర్ల ముందు వారు చేస్తున్న పనిని బట్టి పెద్దపెద్ద సమాసాలతో, ఎవరికి అర్థంకానీ పదాలే కాకుండా సామ్రాట్,రత్నం, కిరీటి,మహనీయుడు అనే పదాలు తగిలించుకొంటారు. ఈ బిరుదులు ఎవరు ఇచ్చారు మహానుభావా? అని అడిగితే మీరు భలే వారండీ గంగిరెద్దు మీద పాత వస్త్రాలు ఎంత మంది వేయడం లేదూ అనేవారూ ఉన్నారు. ఇటువంటి సమస్య ఏదోవస్తుందని ఇబ్బంది కలుగుతుందనే ముందు జాగ్ర త్తతో ముందుగానే తన సొంత వ్యయంతో ఏదో ఒకసంస్థ పేరుతో సన్మానం చేయించుకొని బిరుదులు, సన్మాన పత్రాలు రాయించుకొంటారు. వారికి అదోతృప్తి. గతంలో దిన పత్రికలలో అప్పుడ ప్పుడు వ్యంగ వ్యాసాలు వచ్చేవి. ఎన్నికల సమయంలో ఒక రచయిత వీధి గోడల సమావేశం అంటూ ఒక సెటైర్ రాశారు. ఆ సమావేశంలో వీధి గోడలన్నీ రాజధాని నగరంలో సమావే శమై, తమపై దుష్టులు, దుర్మార్గుల పేర్లు రాయడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాయి. పాపం వీధి గోడల ఇబ్బందులను గమనించిన శేషన్ అనే ఎన్నికల అధికారి గోడలపై రాతలను నిషేధించారు.మీ ప్రచారం కోసం అమాయక ప్రజల గోడలను కలుషితం చేసే హక్కు మీకెవరు ఇచ్చారంటూ ప్రశ్నించడమే కాకుండా అలా గోడలపై రాతలు రాసే అభ్యర్థులకు పోటీ చేసే అర్హత లేకుండా చేస్తానంటూ ఉత్తర్వులు జారీ చేశారు. దాంతో వీధులలోని గోడలు, ఆ గోడల యజమానులు బతికిపోయారు. ప్రస్తుతం పోటీ పడి వివిధ పార్టీల కార్యకర్తలు తమ పార్టీ నేతలకు లేని గొప్పలను స్టిక్కర్లుగా మార్చి అంటిస్తుండడంతో తమ గురించి పట్టించుకొనేవారు ఎవరు? అంటూ స్టిక్కర్లను మోస్తున్న ఇంటి తలుపులు, గోడలు ఆవేదన చెందుతున్నాయి. తమను ఆదుకొనే శేషన్ల కోసం ఇంటి తలుపులు, గోడలు ఆశగా ఎదురు చూస్తున్నాయి. ●

# అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తత అవసరం!



రామకిష్టయ్య సంగనభట్ల

అగ్ని వలన జరిగే ప్రమాదాలను అగ్ని ప్రమాదాలు అంటారు. ఇవి వేడి ఎక్కువగా ఉండే వేసవికాలంలో ఎక్కువగా జరుగుతాయి. ఈ ప్రమాదాల వలన ఎంతో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవిస్తుంది. పాదచారులు, గుర్తు తెలియని వ్యక్తులు బీడీలు, సిగరెట్లు తాగి వాటిని ఆర్పకుండా అలాగే పారేస్తుండటంతో అవి అంటుకొని మంటలు పాకి ప్రమాద ఘటనలు తరచుగా జరుగుతున్నాయి. అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో యేటా ఏప్రిల్ మూడవ వారంలో వారం రోజుల పాటు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. జనం రద్దీగా ఉండే ప్రాంతాలు, ఆస్పత్రులు, కంపెనీల్లో అవగాహన కార్యక్రమాలు చేపడతారు. ఆర్టీసీ బస్టాండ్లు, పెట్రోల్ బంకులు, మార్టులు, అపార్ట్మెంట్లు, పాఠశాలలు, ఫ్యాక్టరీల, గ్యాస్ సరఫరా కేంద్రాల వద్ద డెమో నిర్వహిస్తారు. అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తారు. అగ్నిమాపక శాఖను కేవలం అగ్నిప్రమాదాలకే పరిమితం కాకుండా ప్రకృతి వైపరీత్యాలు, రోడ్లు, రైలు ప్రమాదాలు, వానలు, వరదలు భూకంపాలు, ఇతర ప్రాణాపాయ పరిస్థితులు ప్రజలకు ఏర్పడినప్పుడు విపత్తుల శాఖ అధికారులు వెంటనే రంగంలోకి దిగుతారు. బాధితులు, ఆర్తులకు అవసరమైన సేవలు అందించడం ద్వారా ప్రాణ,ఆస్తి, నష్టాన్ని సాధ్యమైనంత తగ్గించడానికి ప్రయత్నిస్తారు. 101 నెంబర్‌కు ఫోన్ చేస్తే శాఖాపరంగా బాధితులకు అవసరమైన సేవలుఅందిస్తారు. అగ్నిప్రమాదం సమయంలో ప్రతిక్షణం విలువైనది.వీలైనంత మేరకు అగ్నిమాపకశాఖకు సమాచారం అందించగలిగితే ఎక్కువ నష్టం కలుగకుండా నివారించవచ్చు. ఆస్తి, ప్రాణనష్టం లేకుండా చూడవచ్చు. అగ్నిప్రమాదం జరిగినవెంటనే 101కు ఫోన్‌చేసి వివరాలు తెలియచేయాలి. ప్రమాద సంఘటన గురించి వివరించాలి. విద్యుద్ఘాతం, ఎండవేడిమి ప్రమాదాలకు కారణాలవుతున్నా, ప్రకృతి వైపరీత్యాల



వల్ల సంభవించే బీభత్సాలను పక్కన పెడితే మనిషి అజాగ్రత్త వల్ల జరిగే అగ్నిప్రమాదాలే ఎక్కువ జరుగుతున్నాయి. ఎండాకాలంలో ఏమాత్రం అజాగ్రత్తగా వ్యవహరించినా పెద్దపెద్ద అగ్నిప్రమాదాలు జరిగే ఆస్కారముంది.ముందు జాగ్రత్తగా కొన్ని నియమాలను పాటిస్తే వాటిని అరికట్టవచ్చు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ప్రమాదాలు సంభవించినప్పుడు కంగారు, అయోమయానికి గురికాకుండా ఉండాలి. గందరగోళం తొక్కిసలాటకు దారితీసి, అగ్ని ప్రమాదం కన్నా పెద్ద దుర్ఘటనకు కారణం కావొచ్చు. ఆస్పత్రులు, హోటళ్లు, షాపింగ్ కాంప్లెక్సుల చుట్టూ ఫైర్ ఇంజన్ తిరిగేందుకు వీలుగా అవసరమైన ఖాళీస్థలం ఉండాలి.భవనాల చుట్టూ,ముందు భాగంలో గాలి, వెలుతురు వచ్చే కిటికీలు ఏర్పాటు చేయాలి. భవనాల ముందు పెద్ద సైజ్ హోర్డింగులు ఏర్పాటు చేయకూడదు. అధిక నీటి సామర్థ్యంగల ట్యాంకులను అమర్చుకోవాలి. నీళ్ల తోడటానికి అనువుగా మోటార్‌ను అమర్చాలి. భవనాలకు ఒకే స్టెయిర్ కేసు కాకుండా అత్యవసర సందర్భాల్లో ఉపయోగించడానికి మరో స్టెయిర్ కేసు సమకూర్చుకోవాలి. ఎమర్జెన్సీలో విద్యుత్ సరఫరా నిలిచిపోయేలా సర్క్యూట్ బ్రేకర్లు అమర్చుకోవాలి. విద్యాసంస్థలు, ఫ్యాక్టరీలు, ఆస్పత్రులు, సినిమాహాళ్లు తదితర వాటిల్లో ఖచ్చితంగా అగ్నిప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి.ఇళ్లలో వంటగ్యాస్ కనెక్షన్లు,వాటి ఫిట్టింగులు సరిగ్గా ఉన్నాయా లేదా ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలి. స్టౌమండుతున్న సమయంలో జాగ్రత్త అవసరం. మండుతున్నపొయ్యికి దూరంగా ఉండి వస్తువులను ఉపయోగించాలి. అగ్గిపెట్టెలు,లైటర్లు, కిరోసిన్, దీపాలను దూరంగా ఉంచాలి. కాగితం వంటి మండే పదార్థం,వస్త్రం, కలప, పెయింట్స్, ఎల్పిజీ సిలిండర్లు, ప్లాస్టిక్ సాధారణంగా భవనాలలోనిల్వ చేయబడతాయి. ఇది ఎక్కువ ప్రమాదాన్ని కలిగిస్తుంది. ప్రధానంగా దీపావళి సందర్భంగా బాణాసంచా కాల్చడంవల్ల సామాన్యంగా అగ్నిప్రమాదాలు జరుగుతాయి.వీటిపట్ల పిల్లలకు అవగాహన కల్పించాలి. అగ్నిప్రమాదం సంభవించినప్పుడు ఇంటి తలుపులు మూపి పొరుగువారిని పిలవాలి. ప్రమాదం జరగగానే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించాలి. అగ్నిప్రమాదం జరిగినప్పుడు కంగారు పడక జాగ్రత్తగా వ్యవహరించాలి. దుస్తులకు నిప్పు అంటుకున్నప్పుడు పరుగెత్తడానికి ప్రయత్నించక, నేల మీద పడకుని దుప్పటి లేదా రగ్గు శరీరం మొత్తం చుట్టుకుని పొర్లటంవల్ల మంటలను ఆర్పుకోవాలి.ఒళ్లు కాలి గాయ మైతే వదులుగా ఉండే దుస్తులను ధరించి వైద్యుడి దగ్గరకెళ్లి చికిత్స చేయించుకోవాలి. ●

# అతీక్ హత్యపై కాంగ్రెస్ పరోక్ష స్పందన

## చట్టాలకు లోబడే శిక్షించాలని వ్యాఖ్య

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16:** నేరస్తులను కఠినంగా శిక్షించా ల్సిందేనని..అయితే, అది చట్టానికి లోబడే జరగాలని కాంగ్రెస్ పేర్కొంది. రాజకీయ ప్రయోజనాల కోసం చట్టాన్ని అతిక్రమించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదమని అభిప్రాయ పడింది. రాజకీయ నేతగా ఎదిగిన ఉత్తర్‌ప్రదేశ్ గ్యాంగ్‌స్టర్, మాజీ ఎంపి అతీక్‌అహ్మద్(60), అతడి సోదరుడు అష్రాఫ్‌లను గుర్తు తెలియని వ్యక్తులు శనివారం రాత్రి 10 గంటల సమయంలో ప్రయాగ్‌రాజ్‌లో కాల్చి చంపిన నేపథ్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఈ ప్రకటన విడుదల చేసింది.



అయితే, అతీక్ పేరుగానీ, కాల్పుల ఘటనగానీ కాంగ్రెస్ పార్టీ నేరుగా ప్రస్తావించలేదు. రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాలే అత్యుత్తమమని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేశ్ అన్నారు. నేరానికి పాల్పడినవారిని కఠినంగా శిక్షించాల్సిందేనని, అలాగే అలాంటి వారికి రక్షణ కల్పించేవారిని కూడా బాధ్యుల్ని చేయాల్సిందేనని రమేశ్ పేర్కొన్నారు. చట్టబద్ధంగా వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. దేశంలో చట్టం, న్యాయానికి సముచిత గౌరవం దక్కేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఇదే అభిప్రాయాన్ని కాంగ్రెస్ మరో ప్రధాన కార్యదర్శి ప్రియాంకాగాంధీ కూడా ట్వీట్ చేశారు. అతీక్ అహ్మద్, అతడి సోదరుడు అష్రాఫ్‌లను గుర్తు తెలియని వ్యక్తులు శనివారం రాత్రి కాల్చి చంపారు. ప్రయాగ్‌రాజ్‌లోని ఓ వైద్య కళాశాల వద్ద ఈ కాల్పుల ఘటన జరిగింది. వైద్య పరీక్షల కోసం అతీక్,అష్రాఫ్‌లను తరలిస్తుండగా..మీడియా ప్రతినిధులు వారిని అనుసరిస్తూ ప్రశ్నలడిగారు. ఆ సమయంలోనే జర్నలిస్టుల్లా వచ్చిన ముగ్గురు వారిపై తుపాకులతో అతి దగ్గర నుంచి కాల్చారు. కాల్పుల దృశ్యాలు మీడియా కెమెరాల్లో రికార్డయ్యాయి. కాల్పులు జరిపిన ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. అతీక్ సమాజ్‌వాదీ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా, ఎంపీగా పని చేశారు.

# జవాబిచ్చే దాకా మోడీని ప్రశ్నిస్తూనే ఉంటా



## అనర్హతకు, జైలుకు బెదిరేవాడిని కాను కోలార్ కాంగ్రెస్ శ్రేణుల సభలో రాహుల్‌గాంధీ

**కోలార్, ఏప్రిల్ 16:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రధానమంత్రిని లక్ష్యంగా చేసుకుని ప్రశ్నలు సంధించడంలో భాగంగా తాజాగా ఆదివారం పారి శ్రామికవేత్త అదానీతో ప్రధానికి ఉన్న బంధంపై మళ్లీ ప్రశ్నించారు. తనకు జవాబు ఇచ్చే వరకు ప్రధాని మోడీని ప్రశ్నిస్తూనే ఉంటానని ఆయన అన్నారు. పారి శ్రామికవేత్త గౌతం అదాని దేశంలోని అవినీతికి ఓ చిహ్నం అన్నారు. ఎన్నికల సమయంలో నాలుగేళ్ల క్రితం రాహుల్‌గాంధీ చేసిన 'మోడీ మరియు దొంగలు' వ్యాఖ్యలు లోక్‌సభలో ఆయన ఎంపి సభ్యత్వంపై వేటు పడటమే కాకుండా జైలు శిక్షకు దారితీసిన సంగతి తెలిసిందే. పార్లమెంట్‌లో తాను మాట్లాడడం, ప్రశ్నలు లేవనెత్తడం బిజెపి సభ్యులు కు రుచించలేదు. పారిశ్రామికవేత్త అదానీపై తాను పార్లమెంట్ సాక్షిగా ప్రశ్నిస్తానని వారు భయకంపితులయ్యారు. అందుకే తనను పార్లమెంట్ సభ్యత్వానికి అనర్హుడిని చేశారు. అలా చేస్తే తాను మౌనంగా ఉంటానని, భయపడతానని వారు తలపోశారు. అది ఎన్నటికీ జరగదు. తాను ఎవరికీ భయపడే ప్రసక్తే లేదు. పైగా తాను ప్రధాని మోడీని ప్రశ్నిస్తూనే ఉంటానని కోలార్‌లో కాంగ్రెస్ శ్రేణుల మహాసభలో రాహుల్‌గాంధీ ప్రసంగించారు. ప్రధాని నుంచి తనకు సమాధానాలు వచ్చే దాకా తాను ఆయనను ప్రశ్నిస్తూనే ఉంటానని, అంతవరకు ఆగేదే లేదని ఆయన అన్నారు. తనను పార్లమెంట్ సభ్యత్వానికి అనర్హుడిని చేసినా, జైలుకు పంపినా తనను ఎటువంటి ప్రభావం పడదని రాహుల్‌గాంధీ స్పష్టం చేశారు. రాహుల్‌గాంధీని ఎంపిగా అనర్హుడిని చేయడాన్ని వ్యతిరేకిస్తూ, అలాగే ప్రజా స్వామ్యాన్ని కాపాడాలని పిలుపు నిచ్చి బెంగళూరుకు 80 కి.మీ. దూరంలోని కోలార్‌లో నిర్వహించిన జై భారత్ సత్యాగ్రహలో రాహుల్‌గాంధీ మాట్లాడారు. వచ్చే నెల 10న కర్ణాటక అసెంబ్లీకి జరిగే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ పార్టీ రూపొందించిన కార్యక్రమాల్లో ఈ కార్యక్రమం మొదటిది. ఈ సభలో రాహుల్ గాంధీ ప్రసంగిస్తూ.. పారిశ్రామికవేత్త గౌతంఅదానీతో ప్రధానికి ఉన్న సంబంధం ఏమిటని తాను పార్లమెంట్‌లో ప్రశ్నించానని అన్నారు. దాంతో మొదట తన గొంతు నొక్కే క్రమంలో భాగంగా మైక్‌ను కట్ చేశారు. ఆ తర్వాత తనపై బిజెపి మంత్రులు తనపై ఉన్నవి, లేనివి అబద్ధాలు చెప్పారు. పార్లమెంట్‌లో సభ్యుడిగా తనకున్న హక్కుతో సమాధానం కావాలని కోరగా లోక్‌సభ స్పీకర్ తనకు అనుమతి ఇవ్వలేదన్నారు. అసలు వాళ్లు తనను పార్లమెంట్‌లో మాట్లాడనీయొద్దను కున్నారు. అందులో భాగంగానే తనను సభ్యుడిగా అనర్హుడిని చేశారని రాహుల్‌గాంధీ అన్నారు. సాధారణంగానైతే పార్లమెంట్ సభాకార్యకలాపాలను ప్రతిపక్షాలు అడ్డుకుంటాయి, లేదా అడ్డుపడతాయి. కానీ చరిత్రలో మొదటిసారి అధికార పార్టీ సభ్యులే పార్లమెంట్‌ను స్తంభింపచేశారు. 2019 ఏప్రిల్ 13న లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధానిపై చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వివాదాస్పదమయ్యాయి. అప్పుడు జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్‌గాంధీ వయనాడ్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు. అయితే ఎన్నికల ప్రచారంలో భాగంగా కోలార్ జిల్లాలోని కోలార్ గోల్డ్‌ఫీల్డ్స్‌లో నిర్వహించిన ర్యాలీలో రాహుల్‌గాంధీ మాట్లాడుతూ.. 2014 నుంచి ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలోని ప్రభుత్వ పాలన అంతా అవినీతిమయం అయిందన్నారు. అలాగే దొంగలందరికీ మోడీ ఇంటిపేరే ఎందుకు ఉందన్నారు. అందులో భాగంగా రాహుల్‌గాంధీ ఉదాహరణగా లలిత్‌మోడీ, నీరవ్‌మోడీ, ప్రధానమంత్రి నరేంద్రమోడీ అంటూ చెప్పుకొచ్చారు. కోలార్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఏడుసార్లు గెలిచిన మాజీ కేంద్రమంత్రి కె.హెచ్.మునియప్ప కోసం అప్పటి లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్‌గాంధీ ప్రచారం చేశారు. అయితే చివరకు బిజెపి అభ్యర్థి ఎస్.మునిస్వామి చేతిలో ఓటమిపాలయ్యారు. కర్ణాటకలోని మొత్తం 28 ఎంపి స్థానాల్లో 25 చోట్ల బిజెపి అభ్యర్థులే గెలిచారు. సూరత్ కోర్టులో దాఖలైన పరువునష్టం కేసులో రాహుల్‌గాంధీ దోషిగా నిరూపణ అయి రెండేళ్ల జైలుశిక్ష పడింది. దాని పర్యవసానంగా పార్లమెంట్‌లో రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్యుడిగా అనర్హుడయ్యారు. సూరత్ పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే, మాజీ మంత్రి పూర్ణేశ్‌మోడీ దాఖలు చేసిన పిటిషన్‌పై కోర్టు విచారణ జరిపింది. అయితే తమ తీర్పుపై రాహుల్‌గాంధీ పైకోర్టుకు అప్పీల్ చేసుకునేందుకు శిక్షను 30 రోజుల పాటు సస్పెండ్ చేసింది. తన ప్రకటనల ద్వారా ఓబీసీలను అవమానపరిచారన్న ఆరోపణలపై కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్‌గాంధీ స్పందించారు. 2011లో నిర్వహించిన కుల గణనపై వివరాలన్నీ వెల్లడించాల్సిందిగా ఆయన ప్రధాని మోడీని సవాల్ చేశారు. తద్వారా దేశంలోని అన్ని సమాజాల వారు అభివృద్ధిలో భాగమవుతాయన్నారు. అంతకుముందు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే మాట్లాడుతూ.. పబ్లిక్ రంగాలను కాపాడుకోవడంలో భాగంగా పారి శ్రామికవేత్త అదానికి వ్యతిరేకంగా ప్రశ్నలు సంధించినందుకే నదరు వ్యక్తులపై ఎఫ్‌ఐఆర్‌లు నమోదు కావడం, ఆ తర్వాత జరిగిన పరిణామ క్రమంలోనే కోర్టు రాహుల్‌గాంధీని దోషిగా తేల్చిందన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కెపిసిసి అధ్యక్షుడు డికె శివకుమార్, ఎఐసిసి ప్రధాన కార్యదర్శి రణదీప్ సుర్జేవాలా, కె.సి.వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# నదిలోకి పడిపోయిన ట్రాక్టర్ ట్రాలీ

## 13మంది మృతి, 22 మందికి గాయాలు

**లక్నో, ఏప్రిల్ 16:** ఉత్తర్‌ప్రదేశ్‌లోని షాజహాన్‌పూర్‌లో ఘోర ప్రమాదం జరిగింది. దాదాపు 30మందికిపైగా భక్తులతో వెళ్తున్న ట్రాక్టర్ ట్రాలీ అదుపు తప్పి వంతెన మీది నుంచి గర్రా నదిలోకి పడిపోయింది. ఈ ఘటన తిహార్ గ్రామ సమీపంలోని బిర్సింగ్‌పూర్ వద్ద జరిగింది. ఈ ఘటనలో 13మంది చనిపోగా, మరో 22మంది గాయపడ్డారు. మృతుల్లో మహిళలు, చిన్నారులు కూడా ఉన్నారు. బాధితులంతా అజ్జుత్‌పూర్ ప్రాంతానికి చెందినవారిగా పోలీసులు గుర్తించారు. గాయపడినవారిని సమీపంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వీరంతా గర్రా నదిలో పవిత్ర జలాల సేకరణ కోసం వెళ్లగా ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంపై యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడినవారికి రూ.50,000 చొప్పున పరిహారం ప్రకటించారు.

# బిజెపికి మాజీ సిఎం శెట్టర్ రాజీనామా

## మా పార్టీలో చేరాలంటూ కాంగ్రెస్ ఆహ్వానం

**బెంగళూర్, ఏప్రిల్ 16:** కర్నాటకలో బిజెపికి వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. తాజాగా ఆ రాష్ట్ర మాజీ సిఎం జగదీశ్ శెట్టర్ బిజెపికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఎమ్మెల్యే పదవికి కూడా ఆయన రాజీనామా చేశారు. ఆదివారం మధ్యాహ్నం శిరసి పట్టణానికి చేరుకున్న శెట్టర్..స్పీకర్ విశ్వేశ్వర్‌హెగ్డేకాగేరికి తన రాజీనామా పత్రాన్ని అందజేశారు. ఈ నేపథ్యంలో శెట్టర్‌ను తమ పార్టీలో చేరాలంటూ కాంగ్రెస్ ఆహ్వానించింది. తాజా ఎన్నికల్లో టికెట్ నిరాకరించడంతో బిజెపిపై శెట్టర్ ఆగ్రహంతో ఉన్నారు. పార్టీ అధిష్ఠానం తనను కరివేపాకులా వాడుకున్నదని మండిపడ్డారు.



తనకు టికెట్ నిరాకరించినందున వచ్చే జరిగే ఎన్నికల్లో బిజెపి 20 నుంచి 25 సీట్లు కోల్పోతుందని ఆయన హెచ్చరించారు. శెట్టర్ రాజీనామాపై స్పందించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు నళిన్‌కుమార్‌కటీల్..పార్టీ నిర్ణయం వెనుక ఎలాంటి కుట్ర లేదన్నారు. గతంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేసిన శెట్టర్..ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఈసారి ఎన్నికల్లోనూ ఎలాగైనా పోటీ చేస్తానని స్పష్టం చేశారు. ఎంతో నిజాయితీగల నాయకుడిగా పేరున్న శెట్టర్ తమ పార్టీలో చేరుతానంటే ఆహ్వానిస్తామన్నారు.



# పాక్‌లో రూ.282కు చేరిన పెట్రోల్ ధర

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 16:** ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన పాకిస్తాన్‌లో మరోసారి పెట్రోల్ ధర పెరిగింది. ఒకేసారి లీటర్‌కు రూ.10 పెంచడంతో తాజా ధర రూ.282కు చేరుకుంది. శనివారం రాత్రి పాక్ ఆర్థికమంత్రి ఇషాఖ్‌దార్ ధరల పెరుగుదలపై ప్రకటన చేశారు. డీజిల్, లైట్ డీజిల్ ధరల్ని మాత్రం యథాతథంగా ఉంచుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం వాటి ధరలు వరుసగా రూ.293, రూ.174.68గా ఉన్నాయి. కిరోసిన్ ధర కూడా రూ.5.78 పెరగడంతో తాజా ధర రూ.186.07కు చేరుకుంది. పెరిగిన ధరలు ఆదివారం మధ్యాహ్నం 12 గంటల నుంచి అమలులోకి వస్తాయని పాక్ ఆర్థికమంత్రి తెలిపారు. అదుపు తప్పిన ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేయడంలో పాక్ ప్రభుత్వం విఫలమవడంతో నిత్యావసరాల ధరలు అనూహ్యంగా పెరుగుతున్నాయి. దానికి తోడు చమురు ఉత్పత్తి దేశాలు ఇటీవల ధరలు పెంచేందుకు నిర్ణయించడంతో పెట్రోల్ ధరను మరింత పెంచారు.

# అతిక్ హంతకులు ముగ్గురూ యువకులే!

## ఇద్దరిపై కొనసాగుతున్న హిస్టరీ షీట్లు

**లక్నో, ఏప్రిల్ 16:** గ్యాంగ్‌స్టర్‌నుంచి రాజకీయ నేతగా ఎదిగిన ఆతిక్ అహ్మద్ ఆయన సోదరుడు అష్రాఫ్‌ను హత్యచేసిన ముగ్గురు హంతకులు జర్నలిస్టుల ముసుగులో వచ్చారు. మీడియా ఆతిక్‌ను ఇంటర్వ్యూచేస్తున్న సమయంలోనే చాకచక్యంగా వారు మధ్యలోంచి దూసుకుని వచ్చి ఇద్దరిపైనా కాల్పులుజరపడంతో అక్కడికక్కడే చనిపోయారు. జర్నలిస్టులు, విడియోమెన్ తరహాలోనే విడియోకెమేరాలు, మైకు, మీడియా గుర్తింపు కార్డులతో వచ్చారు.



అడిజి ప్రశాంత్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ప్రాథమిక ఇంటరాగేషన్‌లో తుర్కియేలో తయారయిన పిస్తోళ్లను వారు వినియోగించారు. పాయింట్ బ్లాంక్‌రేంజిలో గురిపెట్టి మరీ నిందితులపై కాల్పులుజరిపారు. హమీర్‌పూర్‌కు చెందిన 23 ఏళ్ల సన్నీ, బండాకు చెందిన 22 ఏళ్ల లవ్లేష్ తివారి, కష్‌గంజ్‌ప్రాంతానికి చెందిన 18 ఏళ్ల మౌర్యలుగా వీరిని గుర్తించారు.అయితే వీరి కుటుంబాలతో కూడా వీరికి సత్సంబంధాలు లేవు. డ్రగ్స్‌కు అలవాటుపడి విచ్చలవిడిజీవితాలకు బానిసలయినట్లు తేలింది. ఈ ముగ్గురిలో సన్ని నేరాలే ప్రవృత్తిగా ఎంచుకున్నాడు. హిస్టరీషీట్‌కూడా ఉంది. 14 క్రిమినల్‌కేసులు ఆతనిపై ఉన్నాయి. హత్య, దోపిడీ, డ్రగ్స్ సరఫరా, హత్యాయత్నం కేసులున్నాయి. తివారి కూడా అక్రమ మద్యం విక్రమం, అందరిపైనా చేయిచేసుకుని దాడులుచేయడం,మహిళలను వేధించడం వంటికేసులున్నాయి. బండాలోని బెబెరు, బండా సిటీ పోలీస్‌స్టేషన్లలో కేసులున్నాయి. ఐటి చట్టం పరిధిలోకూడా ఆతనిపై కేసులున్నాయి. ఇక 18 ఏళ్ల మౌర్య నేరచరిత్రపైనా ఆరా తీస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. మూడు పిస్టోళ్లు, స్వాధీనంచేసున్నారు. వాటిలో ఎ30 పిస్టల్ తుర్కియేలో తయారయింది. 9ఎంఎం గిర్సన్ పిస్టల్, 9ఎంఎం జిగానా పిస్టల్ లు కూడా వారినుంచి తీసుకున్నారు. ఇవికూడా తుర్కియేలో తయారయనివే. షాగంజ్‌పోలీస్‌స్టేషన్‌లో వీరిపై కేసులునమోదయ్యాయి. మొత్తం నివేదికను జాతీయ మానవహక్కుల కమిషన్‌కు, రాష్ట్ర మానవహక్కుల సంస్థకు పంపించారు. ఆతిక్ అహ్మద్ గతంలోనే తాను ఎప్పుడో పోలీసుల ఎన్‌కౌంటర్‌కు బలవుతానని, పోలీసులు ఎన్‌కౌంటర్‌చేసి తనను రోడ్డుపక్కపడేస్తారని చెప్పాడు. అనుకున్నట్లుగానే పోలీస్ భద్రతా వలయం మధ్యనే ఆతిక్ సోదరులు హత్యకు గురయ్యారు. దివంగత ముఖ్యమంత్రి ములాయంసింగ్ యాదవ్ నేతృత్వంలోనే మొట్టమొదటిసారి ఫుల్‌పూర్‌నియోజకవర్గంనుంచి పోటీచేసి ఎన్నికల్లో గెలిచారు. ఇదే నియోజకవర్గంనుంచి స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత జవహర్‌లాల్‌నెహ్రూ మొదటిసారి పోటీచేసిన నియోజకవర్గంగా చెపుతారు.

అయితే ఆతర్వాత ఈ నియోజకవర్గంనుంచి పలువురు కీలకనేతలు పోటీచేసారు. ఆ మహనీయుడు పోటీచేసిన నియోజకవర్గంలో అత్యంత కరుడుకట్టిన నేరచరిత్ర ఉన్న ఆతిక్ అహ్మద్‌పోటీచేయడంపైనా తీవ్ర నిరసనలు వ్యక్తం అయ్యాయి. ఐదుసార్లు ఎమ్మెల్యేగాను, ఒకసారి ఎస్‌పి ఎంపిగాను ఎన్నికయ్యారు. మరోసారి అప్నాదళ్ ఎస్ ఎంపిగా ఉన్నారు.

మూడుసార్లు అలహాబాద్ వెస్ట్ స్థానంనుంచి స్వతంత్రునిగా గెలిచారు. అంతేకాకుండా ఆతిక్ అహ్మద్ తనను నైనిజైలులో ఉంచడంపైనా గర్వంగా చెప్పుకుంటాడు. అదే జైలులో స్వాతంత్ర్య సంగ్రామాలో పండిన్‌నెహ్రూను కూడా నిర్బంధించారని తరచూ చెపుతుండేవాడని సమాచారం.

# దుబాయ్‌లో అగ్నిప్రమాదం

## నలుగురు భారతీయులు సహా 16మంది మృతి

**దుబాయ్, ఏప్రిల్ 16:** దుబాయ్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో నలుగురు భారతీయులుసహా 16మంది చనిపోయారు. దుబాయ్‌లోని అల్‌రాస్ ప్రాంతంలో శనివారం ఈ దుర్ఘటన జరిగింది. ఐదంతస్థుల భవనంలోని నాలుగో అంతస్థులో నిర్వహిస్తున్న సూపర్ మార్కెట్‌లో ఈ అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో 16మంది మృతి చెందగా, 9మంది గాయపడ్డారు. మృతుల్లో ఇద్దరు కేరళకు చెందిన దంపతులున్నారు. మలప్పురంలోని వంగెరకు చెందిన రిజేశ్(38), ఆయన భార్య జెషీ(32) ఈ ప్రమాదంలో చనిపోయారు. తమిళనాడుకు చెందిన అబ్దుల్ ఖాదర్, సలియాకుండ్ అనే మరో ఇద్దరు భారతీయులు కూడా ఈ ప్రమాదంలో మరణించారు. మృతుల్లోని మిగతావారు పాకిస్థాన్, నైజీరియా, సూడాన్‌కు చెందినవారని స్థానిక అధికారులు తెలిపారు.

# రోజురోజుకూ పెరుగుతున్న వైరస్ ఉధృతి

## ప్రపంచదేశాల్లో 68.52 కోట్లకు పెరిగిన బాధితులు

## 68.42 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, ఏప్రిల్ 16:** ప్రపంచదేశాల్లో కరోనా ఉధృతి క్రమేపీ పెరుగుతూ పోతోంది. మాయదారి మహమ్మారి మళ్లీ కబళించడం ప్రారంభించిందని చిన్నచిన్నదేశాలు తల్లడిల్లిపోతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఆదివారం నాటికి 68.56 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.42 లక్షలమంది చనిపోయారు. మరో 39,538 మందిపరిస్థితి విష మించింది. రికవరీలు 65.83 కోట్లకుపైగా నమోదు కాగా మరో 2.04 కోట్లమందివరకూ ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లోమొత్తం 24.83 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 20.34 లక్షలమంది చని పోయారు. మరో 6412 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.41కోట్లకుపైగా నమోదుకాగా మరో 21.93 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.59 కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.25 లక్షలమంది చనిపోయారు. మరో 6802 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.16 కోట్లకుపైగా నమోదుకాగా మరో 27.01 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.59 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 15.42 లక్షలమంది చనిపోయారు. మరో 15,539 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.01 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.42 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.84 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.53 లక్షలమంది చనిపోయారు. మరో 10,166 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 6,67,046 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు తేలింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా



బాధితులుంటే వారిలో 2,58,682 మంది చనిపోయారు. రికవరీలు 1.21 కోట్లవరకూ నమోదుకాగా మరో 4,74,304 మందిపరిస్థితి ఇప్పటికీ సీరియస్‌గానే ఉన్నట్లు తేలింది. ఇక 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.41 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 26,940 మంది చనిపోయారు. రికవరీలు 1.39 కోట్లవరకూ ఉన్నాయి. వీరుకాక మరో 1,56,703 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఆ దేశాలు హెల్త్‌బులిటెన్లు వెలువరించాయి.

# జర్నలిస్టులుగా వచ్చి అతిక్ సోదరుల హత్య

### సంచలనంకోసమే చేశామని ఒప్పుకోలు

### ఇంటరాగేషన్‌లో ముగ్గురు హంతకుల నుంచి సమాచారం

### యుపి మొత్తం రెడ్ అలర్ట్...సిఎం అధ్యక్షతన ఉన్నతస్థాయి సమీక్ష

### హత్యపై విచారణకు న్యాయవిచారణకమిటీ

**లక్నో, ఏప్రిల్ 16:** గ్యాంగ్‌స్టర్ రాజకీయ నాయకుడు ఆతిక్ అహ్మద్ ఆతని సోదరుడి హత్యపై ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం విచారణకమిషన్ నియమించింది. ఆతిక్ అహ్మద్‌తోపాటు ఆతని సోదరుడు ఖలీద్ అజీమ్ అలియాస్ అష్రాఫ్‌లను పోలీస్ కస్టడీలో ఉండగానే ఆసుపత్రి ఆవరణలో కాల్చి చంపిన సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించి సమగ్ర న్యాయవిచారణకు యుపి ప్రభుత్వం ఆదేశించింది. హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి అరవింద్‌కుమార్‌త్రిపాఠి, రిటైర్డ్ జడ్జి బ్రిజేష్‌కుమార్‌సోని, మాజీ డిజిపి సుభేష్‌కుమార్‌సింగ్‌లు సభ్యులుగా ప్రత్యేక విచారణ కమిటీని నియమించింది. కమిషన్ తన విచారణ నివేదికను రెండునెలల్లోపు అందచేయాలని సూచించింది. రాష్ట్ర హోంశాఖ ఇందుకు సంబంధించి కమిషన్ ఆఫ్ ఇంక్వయిరీ చట్టం 1952 పరిధిలో ఈకమిషన్‌ను నియమించినట్లు తెలిపింది. ముందురోజు రాత్రే ప్రయాగరాజ్‌లో ఆసుపత్రికి తీసుకువచ్చిన ఆతిక్ అహ్మద్, అష్రాఫ్‌లను ముగ్గురు వ్యక్తులు కాల్చి చంపేసారు. 60 ఏళ్ల ఆతిక్ అహ్మద్,ఆతడి సోదరుడిని పాయింట్ బ్లాంక్‌రేంజ్‌లో కాల్చిచంపారు ఈ ముగ్గురు వ్యక్తులు జర్నలిస్టులుగా పేర్కొంటూ మీడియా ఆతిక్‌ను ఇంటర్వ్యూచేస్తున్న సమయంలో వారిని తోసుకుని ముందుకువచ్చి కాల్చివేసారు. ప్రయాగరాజ్ జైలులోనే ఆతిక్ సోదరులిద్దరూ ఉన్నారు. వారిచేతికి బేడీలు వేసిఉన్న సమయంలో పలు టివిఛానళ్ల కెమేరా క్రూ ఉన్న తరుణంలోనే రాత్రి పది గంటల సమయంలో ఇరువురినీ కాల్చిచంపారు. సంఘటనపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ముగ్గురుసభ్యుల న్యాయవిచారణకమిటీని నియమించినట్లు శాంతిభద్రతల విభాగం ప్రత్యేక డిజి ప్రశాంత్‌కుమార్ తెలిపారు. స్పాట్‌లోనే ముగ్గురు హంతకులను అరెస్టుచేసారు. ప్రయాగరాజ్‌లో ఈసంఘటన తర్వాత సిఎం ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోను నిషేధాజ్ఞలు విధించినట్లు సమాచారశాఖ డైరెక్టర్ షిశిర్ తెలిపారు. పోలీస్ కమిషనర్ రమిత్‌శర్మ మాట్లాడుతూ ముగ్గురు హంతకులను అరెస్టుచేసామని, మీడియా వ్యక్తుల గ్రూపులో చేరి అహ్మద్, అష్రాప్‌లనుంచి విడియోబైట్స్ తీసుకుంటున్నట్లు నటించారన్నారు. ఆతిక్ అహ్మద్, అష్రాఫలకు వైద్యపరీక్షలు అవసరమయినందున వారిని ఆసుపత్రికితీసుకువచ్చామన్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం ఈ ముగ్గురు వ్యక్తులు జర్నలిస్టుల్లా వచ్చారు. మీడియా ముసుగులో గ్రూపును దాటుకుంటూ వచ్చి కాల్పులుజరిపారు. ఈ దాడిలో ఇద్దరుసోదరులు అక్కడికక్కడే చనిపోయారు. ప్రస్తుతం హంతకులను ఇంటరాగేట్‌చేస్తున్నట్లు తెలిపారు. ఈ సంఘటనలో కానిస్టేబుల్ మాన్‌సింగ్‌కు గాయాలయ్యాయని, ఒకపాత్రికేయుడికిసైతం గాయాలయ్యాయి. కాల్పులు జరిగిన తర్వాత జరిగిన తొక్కిసలాటలో వీరికి గాయాలయ్యాయి. ఇదిలా ఉంటే ఇంటరాగేషన్‌లో వారు సంచలనం చేయాలనే ఈ హత్యచేసినట్లు తెలిపినట్లు పోలీస్ వర్గాలు వెల్లడించాయి. ఆతిక్ కుటుంబంలో ఇపుడు భార్యకూడా పరారీలో ఉంది. ఆమె విషయమై పోలీసులు కూడా దర్యాప్తు జరుపుతున్నారు. ఆమె ఆచూకీ కోసం ముమ్మరగాలింపు చేస్తున్నట్లుఉన్నతాధికారులు వెల్లడించారు.

# సూడాన్‌లో సాయుధ బలగాల మధ్య ఘర్షణలు

## ఓ భారతీయుడుసహా 56 మంది మృతి



**ఖార్తూమ్, ఏప్రిల్ 16:** ఆఫ్రికాలోని సూడాన్.. సైన్యం, పారామిలిటరీ బలగాల మధ్య ఘర్షణలతో అట్టుడుకుతోంది. రాజధాని ఖార్తూమ్‌లోనూ హింసాత్మక ఘటనలు జరుగుతున్నాయి. పలుచోట్ల కాల్పులు, బాంబు పేలుళ్ల ఘటనలు జరిగాయి. పరస్పర దాడుల్లో ఇప్పటివరకు 56మంది మృతి చెందగా, వందలమంది గాయపడ్డారు. మృతుల్లో ఓ భారతీయుడు కూడా ఉన్నారని అక్కడి భారత రాయబార కార్యాలయం తెలిపింది. సూడాన్‌లోని దాల్ గ్రూప్ అనే ఓ కంపెనీలో పని చేస్తున్న భారతీయుడు ఆల్బర్ట్ ఆగస్టీన్(48) బుల్లెట్ గాయాలతో మరణించినట్లు పేర్కొంది. మృతుడిది కేరళలోని కన్నూర్ అని తెలిపింది. మృతదేహం తరలింపు విషయంలో కుటుంబసభ్యులు, అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నామని భారత ఎంబసీ పేర్కొంది. పారామిలిటరీ విభాగం ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్(ఆర్‌ఎస్‌ఎఫ్)ను రెగ్యులర్ సైన్యంలో విలీనం చేయడానికి రూపొందించిన ప్రతిపాదనపై ఆర్మీ..పారామిలిటరీ మధ్య విభేదాలే తాజా ఘర్షణలకు కారణమని పరిశీలకులు చెబుతున్నారు. ఈ అంశంలో సైన్యాధినేత అబ్దెల్‌ఫతా అల్ బుర్హాన్‌కూ..పారా మిలిటరీ కమాండర్ మహ్మద్ హమ్దాన్ డగాలో మధ్య కొన్ని వారాలుగా నెలకొన్న విభేదాలు ఘర్షణలకు కారణమైనట్లు భావిస్తున్నారు. శని వారం మొదలైన ఈ ఘర్షణలు ఆదివారం తీవ్రరూపం దాల్చాయి. ఖార్తూమ్‌లోని చాలా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయినట్లు స్థానికులు తెలిపారు. ఘర్షణల నేపథ్యంలో ఇళ్ల నుంచి బయటకు రావొద్దని, అప్రమత్తంగా ఉండాలని సూడాన్‌లోని భారతీయులకు భారత దౌత్య కార్యాలయం సూచించింది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 10,089, మృతులు 19 మంది

## దేశంలో మొత్తం కరోనా బాధితుల సంఖ్య 4,48,18,115

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధిహైదరాబాద్,ఏప్రిల్16:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 10,089కేసులు నమోదయ్యాయి. మృతి 19 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,48,18,115కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,42,29,459మంది కోలుకోగా 57,542మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,114కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.69 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,55,189కి చేరారు.

# విద్యార్థులతో లైంగిక చర్యలు ఆరుగురు మహిళా టీచర్ల అరెస్ట్

**వాషింగ్టన్, ఏప్రిల్ 16:** విద్యార్థులతో లైంగిక చర్యలకు పాల్పడిన ఆరుగురు మహిళా టీచర్లను అరెస్ట్ చేసిన ఉదంతం అమెరికాలో జరిగింది. రెండు రోజుల వ్యవధిలోనే వీరి అరెస్టులు వేర్వేరు చోట్ల జరిగాయి. వీరిపై అత్యాచారం కేసులు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు...కాలిఫోర్నియాకు చెందిన ఎలెన్‌షెల్(38) స్థానిక పాఠశాలలోని 16 యేళ్ల వయసున్న ఇద్దరు యువకులతో పలుమార్లు లైంగిక చర్యలకు పాల్పడినట్లు అభియోగాలు నమోదయ్యాయి. కేసు నమోదు చేసిన పోలీసులు ఆమెను అరెస్ట్ చేసి గరార్డ్ కౌంటీ కోర్టు ముందు హాజరుపరిచారు. ఆమెపై థర్డ్ డిగ్రీ అత్యాచారం కింద కేసు నమోదు కావడం గమనార్హం. ఆర్కాన్సస్ రాష్ట్రానికి చెందిన హెథర్ హారే(32) అనే మహిళా టీచర్‌పైనా లైంగిక దాడికి సంబంధించిన కేసు నమోదైంది. టీనేజ్ విద్యార్థితో లైంగిక సంబంధం కొనసాగిస్తున్నట్లు ఆమెపై ఆరోపణలొచ్చాయి. ఒక్లహోమాకు చెందిన ఎమిలీ హాన్‌కాక్(26) అనే టీచర్ కూడా ఓ విద్యార్థితో లైంగిక సంబంధం కొనసాగిస్తుందన్న ఆరోపణలతో ఆమెను స్థానిక పోలీసులు అరెస్ట్ చేశారు. లింకన్‌కౌంటీలోని ఓ పాఠశాలలో ఒప్పంద అధ్యాపకురాలుగా పని చేస్తున్న ఎమ్మాడిలానే..అదే పాఠశాలలో 15 యేళ్ల విద్యార్థితో సంబంధం పెట్టుకున్నట్లు ఆరోపణలొచ్చాయి. ఆ విద్యార్థితో స్నాప్‌చాట్‌లోనూ ఆమె సంభాషించినట్లు రికార్డయింది. అయోవా రాష్ట్రంలోని డెస్ మొయిన్స్‌లోని ఓ హైస్కూల్‌లో ఇంగ్లీష్ టీచర్‌గా పని చేసే క్రిస్టెన్ గ్యాంట్..అదే పాఠశాలకు చెందిన టీనేజీ విద్యార్థితో లైంగిక చర్యలకు పాల్పడిన దృశ్యాలు సిసిటివిల్లోనూ రికార్డయ్యాయని దర్యాప్తు అధికారులు వెల్లడించారు. వర్జీనియాలోని ఓ హైస్కూల్‌లో ఓ మహిళా టీచర్(33) ఓ విద్యార్థితో కొన్ని నెలలుగా అసభ్యంగా ప్రవర్తిస్తున్న విషయం వెలుగు చూడటంతో ఆమెపై కేసు నమోదైంది. వీరితోపాటు పెన్సిల్వేనియాకు చెందిన జావెలిన్ కోచ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.

# సిఎంను గద్దె దించడమే నా లక్ష్యం

- కెసిఆర్.. బిజెపి కళ్లు తెరిస్తే మాడిపోతావ్
- హుజూరాబాద్ సిఐని సస్పెండ్ చేయాలి: ఎమ్మెల్యే ఈటల రాజేందర్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**హుజూరాబాద్, ప్రభాతవార్త :** రాష్ట్రంలో రాజ్యాంగానికి వ్యతిరేకంగా పరిపాలన చేస్తున్న సిఎం కెసిఆర్‌ను గద్దె దించడమే నా లక్ష్యమని హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద పట్టణ సిఐ బొల్లం రమేష్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన దీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా పని చేసిన నాయకులను, కార్యకర్తలను అధికార పార్టీ నాయకులు పోలీసులను అడ్డం పెట్టుకొని తప్పుడు కేసులు బనాయిస్తున్నారని అన్నారు. చెల్పూర్ గ్రామ సర్పంచ్ నేరెళ్ల మహేందర్‌గౌడ్‌పై సిఐ బొల్లం రమేష్ థర్డ్ డిగ్రీ ప్రయోగించడం సహించరానిదని అన్నారు. వెంటనే సిఐ రమేష్‌ను సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రాజ్యాంగానికి అతీతంగా నిరంకుశ పాలన చేస్తున్న సిఎం కెసిఆర్‌ను అడ్డుకోవడమే లక్ష్యంగా పని చేస్తున్నానని తెలిపారు. బిజెపి కళ్ళు తెరిస్తే కెసిఆర్ మాడి మసైపోతాడని ఆయన హెచ్చరించారు. రైతుబంధు అందరికి వర్తింప చేయవద్దని అన్నందుకు, డబుల్ బెడ్ రూముల ప్రభుత్వం నిర్మించడం సాధ్యం కాదని చెప్పినందువల్లనే సిఎం కెసిఆర్ కక్ష పెంచుకున్నాడని అన్నారు. కెసిఆర్ చెప్పే మాటలకు చేసే పనులకు తేడా ఉంటుందని అన్నారు. హామీలు అమలు చేయాలని అన్నారు. ఎనిమిదేండ్లలో సిఎం కెసిఆర్ లక్ష కోట్ల రూపాయిలు ఎలా సంపాదించారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. టిఎస్‌పిఎస్సీ పేపర్ లీకేజి విషయంలో ప్రభుత్వం రాజీనామా చేయాని పరీక్షలు తిరిగి నిర్వహించాలన్నారు. అధికారం వచ్చిందని ఏ నాయకుడు మితిమీరి ప్రవర్తిస్తున్నాడని, అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నాడని ఆరోపించారు. అధికారులను ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి దుర్వాపయోగపరుస్తున్నాడని అతనికి పద్ధతి నేర్పించాలని విమర్శించారు. నియమ నిబంధనలకు లోబడి పాలించకుండా ఇష్టం వచ్చిన రీతిలో పరిపాలిస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి చెల్పూర్‌లో లక్ష మందితో సభ ఏర్పాటు చేస్తానని, ప్రభుత్వంపై యుద్ధం చేస్తామని అన్నారు. నియోజకవర్గంలో దళితులందరికి దళితబంధు ఇచ్చామని గొప్పలు చెప్పుకుంటున్నారు. ఇంకా 3500 మందికిపైగా దళితులకు దళితబంధు రాలేదని, కొంత మంది లబ్ధిదారులకు రూ. 4 నుండి 5 లక్షల మాత్రమే వచ్చాయని అన్నారు. డిసెంబర్ వరకే బిఆర్ఎస్ అధికారంలో ఉంటుందని ఆ తర్వాత సిఐ ఎక్కడా పని చేస్తావని అన్నారు. పోలీసులు అక్రమ కేసులకు భయపడవద్దని బిజెపి వారికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు ధర్మారావు, బొడిగ శోభ, బిజెపి కరీంనగర్, వరంగల్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, రావు పద్మ, నాయకులు బిక్షపతి, రాకేష్‌రెడ్డి, గుగ్గిల జయశ్రీ, రమణారెడ్డి, శివకుమార్, గంగిశెట్టి రాజు, దేవేందర్‌రావు, ప్రవీణ్, నల్ల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# తెల్లపూర్ హెచ్ఎండిఏ భూముల్లో ఆక్రమణలు

### కూల్చివేసిన అధికారులు

**హైదరాబాద్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :** తెల్లపూర్ మున్సిపాలిటీ పరిధిలో హెచ్ఎండిఏ స్థలాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నించిన వారిపై అధికారులు కన్నెర చేసింది. తెల్లపూర్‌లో కబ్జా విషయంలో మెట్రపాలిటన్ కమిషనర్ అరవింద్‌కుమార్ దృష్టికి రావడంతో వెంటనే సంబందిత అధికారులను అప్రమత్తం చేసి చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. దీంతో హెచ్ఎండిఏ ఎస్టేట్ అధికారులు, ఇన్‌ఫోర్స్ యంత్రాంగం శనివారం సాయంత్రం రంగం ప్రవేశం చేసి కూల్చివేత చర్యలు ప్రారంభించింది. తెల్లపూర్ మున్సిపాలిటీ పరిధిలోని సర్వేనెంబరు.361లో హెచ్ఎండిఏకు సంబంధించిన దాదాపు 350 గజాల స్థలాన్ని ఆక్రమించి, హోటల్ నిర్మాణం జరిపి వ్యాపార లావాదేవిలు నిర్వహిస్తున్నారు. ఈ విషయాలను ధృవీకరించుకుని హెచ్ఎండిఏ యంత్రాంగం స్థానిక పోలీసులు సహకారంతో రిమూవల్ ఆపరేషన్ చేపట్టింది. హెచ్ఎండిఏ అధికారుల కూల్చివేత చర్యలను అడ్డుకునేందుకు కబ్జాదారులుచేసిన ప్రయత్నాలు చేసి విఫలం అయ్యారు. చివరకు హెచ్ఎండిఏ స్థలాన్ని తిరిగి కైవసం చేసుకున్నారు. హెచ్ఎండిఏ భూముల జోలికి వస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.



# మంత్రి మల్లారెడ్డి వర్సెస్ మలిపెద్ది సుధీర్‌రెడ్డి

### బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో వాగ్వాదం

**హైదరాబాద్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :** మంత్రి మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. మేడ్చల్ నియోజకవర్గంలో ఎక్కడ బిఆర్ఎస్ మీటింగ్ జరిగినా.. వీరిద్దరు ఎడమొహం పెడమొహం పెట్టుకుంటున్నారు. తాజాగా ఆదివారం బోడు ప్పల్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం సాక్షిగా వీరిద్దరి మధ్య విభేదాలు మరోసారి బహి ర్గతమయ్యాయి. ఈ సమావేశంలో మంత్రి మల్లారెడ్డిపై మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. ఆత్మీయ సమావేశానికి బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డిని ఎందుకు పిలవలేదని ప్రశ్నించారు. పార్టీకి సంబంధించిన ఎలాంటి కార్యక్రమాలకు ఆయన్ను పిలవటం లేదని మండిపడ్డారు. చంద్రా రెడ్డితో పాటు.. ఇతర బిఆర్ఎస్ కార్యకర్తలకు కూడా పిలుపు అందలేదన్నారు. మేడ్చల్ నియోజకవర్గం అభివృద్ధి తన హయాంలో కూడా జరిగిందని అన్నారు. కానీ ఆ విషయాన్ని మంత్రి మల్లారెడ్డి చెప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే సుధీర్‌రెడ్డి మాట్లాడుతుండగానే..ఆగ్రహానికి గురైన మల్లారెడ్డి మైక్ లాక్కునే ప్రయ త్నం చేశారు. దీన్ని గమనించిన ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి వారిద్దరికి సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. మేడ్చల్ నియో జకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తనే అని మంత్రి మల్లారెడ్డి తనకు తానే ప్రకటిం చుకోవడం ఏమిటని, అధిష్ఠానం ఏమైనాచెప్పిందా అని సుధీర్‌రెడ్డి నిలదీశారు.

# విద్యా శాఖ నిబంధనలు గురుకులాలకు వర్తించవా?

### సమ్మర్ క్యాంపుల పేరుతో వచ్చే విద్యా సంవత్సరం సిలబస్ బోధన

### ఆందోళనకు సిద్ధమవుతున్న విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :** పాఠశాల విద్య శాఖ జారీ చేసే నిబంధనలు, మార్గదర్శ కాలను రాష్ట్రంలోని సంక్షేమ గురుకులాలు కూడా అమలు చేయాలని విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. వేసవి సెలవుల్లో గురుకుల విద్యాలయాలు విద్యార్థులకు సమ్మర్ క్యాంపుల పేరుతో వచ్చే విద్యా సంవత్సరం సిలబస్‌ను బోధింప చేయాలని ప్రయత్నం చేస్తున్నాయని పలు విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తు న్నాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు ఈ నెల 24 నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులు ప్రకటిస్తూ పాఠశాల విద్య శాఖ ఆదేశాలు జారీ చేసింది. వేసవి సెలవుల్లో తరగతులను నిర్వహించడానికి వీల్లేదని.. ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించి ఎవరైనా తరగతులను నిర్వహిస్తే యాజమాన్యంపై కేసులు నమోదు చేస్తామని.. పాఠశాల గుర్తింపు రద్దు చేస్తామని విద్యా శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేస్తారు.. కానీ ఆ నిబంధనలేవి సంక్షేమ గురుకుల విద్యాలయాల సొసైటీలకు పట్టడం లేదని విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలు విమర్శిస్తున్నాయి. ఏడాది పొడవునా తల్లిదండ్రులకు దూరంగా ఉంటూ గురుకులాల్లో ఉంటున్న విద్యార్థులను కనీసం వేసవి సెలవుల్లో కూడా తల్లిదండ్రులతో గడపనివ్వకుండా సమ్మర్ క్యాంప్‌ల పేరుతో వచ్చే విద్యా సంవత్సరం సిలబస్ బోధించడానికి ప్రయత్నాలు చేస్తున్నారని సంఘాల నేతలు మండిపడుతున్నారు. సమ్మర్ క్యాంపుల పేరుతో జిల్లాకు రెండు, మూడు కేంద్రాలను ఏర్పాటు చేసి 9వ తరగతి పూర్తయిన విద్యార్థులందరినీ అక్క డికి చేర్చి సిలబస్‌ను బోధించడం కోసం ప్రయత్నిస్తున్నారని వి ద్యార్థి, ఉపాధ్యాయ సంఘాల నేతలు చెబుతున్నారు. విద్యార్థులకు, తల్లిదండ్రులకు సమ్మర్ క్యాంపులు ఇష్టం లేకపోయినప్పటికీ బలవంతంగా అడ్మిషన్ రద్దు చేస్తామని బెదిరించి బలవంతంగా అంగీకార పత్రాలు తీసుకుని మరీ పిల్లలను సమ్మర్ క్యాంపులకు తరలిస్తున్నారని సంఘాలు ఆరోపిస్తున్నాయి. గురుకుల సొసైటీలు బలవంతపు సమ్మర్ క్యాంపులను రద్దు చేసుకోకపోతే ఉద్యమించాల్సి వస్తుందని విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలు హెచ్చరిస్తున్నాయి.

# రాష్ట్రంలో భారీగా పెరిగిన వాహనాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వాహనాలు భారీగా పెరిగాయి. రాష్ట్రం ఏర్పడే నాటికి 71.52 లక్షల వాహనాలు ఉండగా, ఈ తొమ్మిదేళ్లలో దాదాపు రెట్టింపు వాహనాలు పెరిగాయిజ ఈ నేపథ్యంలో రాష్ట్రం మొత్తం మీద 1.53 కోట్ల వాహనాలు ఉన్నాయి. వీటిలో అత్యధికంగా బైక్‌లు 73.7 శాతం ఉన్నాయి. అలాగే కార్లు 13 శాతం ఉన్నట్లు రవాణా శాఖ వివరాలు వెల్లడిస్తున్నాయి. వీటి తర్వాత ట్రాక్టర్లే ఎక్కువగా ఉన్నాయి. ఆర్టీసీ బస్సుల విషయానికి వస్తే 10,479 నుండి 9,164కు అంటే 12.5 శాతం తాగ్గాయి. ఇక వ్యవసాయానికి ఎక్కువగా వినియోగించే ట్రాక్టర్ల విషంలో రాష్ట్రంలో వీటి సంఖ్య భారీగా పెరుగుతోంది. తెలంగాణలో వ్యవసాయ సాగు విస్తీర్ణం పెరగడంతో పాటు, అదే సమయంలో కూలీల కొరత ఏర్పడింది. దీన్ని అధికమించేందుకు రైతులు పలువురు ట్రాక్టర్లను వినియోగిస్తున్నారు. ఈనేపథ్యంలో వీటి సంఖ్య భారీగా పెరిగింది. 2014 జూన్ నెల నాటికి తెలంగాణలో 2.69 లక్షల ట్రాక్టర్లు ఉండగా, గత నెలాఖరుకు వాటి సంఖ్య 6.96 లక్షలకు పెరుగుదల చోటుచేసుకుంది.

# దేశానికి ఆశాకిరణాలు విద్యార్థులే

- సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ
- వైభవంగా ప్రతిభావంతులైన విద్యార్థులకు సర్ సి.వి.రామన్ యంగ్ జీనియస్ అవార్డులు ప్రదానం




సర్ సి.వి.రామన్ యంగ్ జీనియస్ అవార్డు గ్రహీతలతో జస్టిస్ ఎన్.వి.రమణ, కిరణ్, అడివి శేష్

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఏప్రిల్ 16, ప్రభాతవార్త :** దేశానికి ఆశాకిరణాలు, భావిభారత పౌరులు విద్యార్థులేనని, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా సుదీర్ఘ కాలంగా తమవంతు బాధ్యతగా నిర్వహిస్తూ విద్యార్థుల్లోని ప్రతిభను పరీక్షల ద్వారా వెలికితీసి అవార్డులు, పతకాలతో ప్రోత్సహిస్తున్న సుచిర్ ఇండియా సంస్థ ఛైర్మన్ డా. కిరణ్‌ను సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ ఎంతగానో అభినం దించారు. జాతీయ, ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయిల్లో సైన్స్ టాలెంట్ సెర్చ్ పరీక్షల విజేతలైన ప్రతిభావంతులైన విద్యార్థులకు సర్ సి.వి.రామన్ యంగ్ జీనియస్ అవార్డుల 11వ జాతీయ, 30వ రాష్ట్ర స్థాయి ఒలంపియార్డ్ 2022-23 ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆదివారం రాత్రి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో వైభవంగా జరిగింది. ఈ పోటీల్లో 500పాఠశాలలకు చెందిన 50వేలమందికిపైగా విద్యార్థులు పాల్గొనగా వారి నుండి 20మందికి స్వర్ణపతకాలు, మరో 20మందికి జాతీయస్థాయి, 20మందికి రాష్ట్రస్థాయి, 450మందికి జిల్లాస్థాయి అవార్డులు అందించారు. వీటితోపాటు 6 చైతన్య, 5 గురుబ్రహ్మ అవార్డులనూ అందించారు. సుచిర్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంస్థ ఛైర్మన్ లయన్ డా. కిరణ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సుప్రీం కోర్టు విశ్రాంతి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ, విశిష్ట అతిథి ప్రముఖ నటుడు అడివిశేష్‌లతో కలిసి వివిధస్థాయిల్లో సైన్స్ టాలెంట్ సెర్చ్ పరీక్షల విజేతలైన విద్యార్థులను ఘనంగా సత్కరించి సర్ సి.వి.రామన్ యంగ్ జీనియస్ అవార్డులను, పతకాలను ప్రదానం చేశారు. అలాగే పలు విద్యా సంస్థల ప్రిన్సిపాల్స్, ఛైర్మన్లను ఘనంగా సన్మానించి గురుబ్రహ్మ, చైతన్య అవార్డులను బహూకరించారు. అనంతరం డా. కిరణ్ సుచిర్ ఇండియా నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమా లను సవివరంగా విశదీకరించారు.

# సమాజాన్ని పునరుత్తేజపరిచే పుస్తకం 'నే తిరిగిన నేల'

### పాలమూరు అధ్యయన వేదిక అధ్యక్షుడు ప్రొ. హరగోపాల్

### పుస్తకావిష్కరణ సభకు హాజరైన ప్రముఖులు

**షాద్‌నగర్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :** స్పందించే సామాజిక దృష్టి కోణంలో రచయిత కర్ణకోట రవీంద్రనాథ్ 'నే తిరిగిన నేల' అనే పుస్తకాన్ని ఎంతో అద్భుతంగా తీర్చిదిద్దారని, ఇలాంటి పుస్తకాలు సమాజాన్ని పునరుత్తేజ పర్చడానికి ఎంతగానో ఉపయోగపడుతాయని పాలమూరు అధ్యయన వేదిక అధ్యక్షుడు ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. ఆదివారం షాద్‌నగర్ పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో రంగారెడ్డి జిల్లా పాలమూరు అధ్యయన



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ హరగోపాల్

వేదిక ఆధ్వర్యంలో కర్ణకోట రవీంద్రనాథ్ రచించిన నే తిరిగిన నేల అనే పుస్తకావిష్కరణ సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పాలమూరు అధ్యయన వేదిక అధ్యక్షుడు ప్రొఫెసర్ డాక్టర్ హరగోపాల్, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కోకన్వీనర్ టీజీ శ్రీనివాస్, పాలమూరు అధ్యయన వేదిక రంగారెడ్డి జిల్లా కోకన్వీనర్ ఎం.నరసింహులు, మహబూబ్‌నగర్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉదయమిత్ర తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ హరగోపాల్ చేతులమీదుగా నే తిరిగిన నేల పుస్తకావిష్కరణ నిర్వహించి తొలి ప్రతిని కర్ణకోట రాజాజీకి అందజేశారు. అనంతరం ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ... ఈ పుస్తకంలో సమాజంలో వచ్చిన మార్పులకు నిరుగారుతున్న బంధాల గురించి చాలా గొప్పగా వివరించారని, నూతన సమాజాన్ని పునరుత్తేజం చేయడంలో ఇలాంటి పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. నేటి సమాజంలో నెలకొంటున్న సామాజిక సంబంధాల గురించి ప్రొఫెసర్ హరగోపాల్ అందరికీ వివరించారు.

అదేవిధంగా పలువురు పాలమూరు అధ్యయన వేదిక వక్తలు మాట్లాడుతూ... పుస్తకంలో రాసిన కథనాలు చాలా విభిన్నంగా ఉన్నాయని, కవి రవీంద్రనాథ్ తను స్వయంగా చూసిన వాటి ఆధారంగా ఈ కథలను రాశారని పేర్కొన్నారు. కథలను చూస్తే అంటరానితనంతో సమాజం ఎటు పోతుందో ప్రతి ఒక్కరికి అర్థమవుతుందని అన్నారు.అనంతరం రచయిత కర్ణకోట రవీంద్రనాథ్ మాట్లాడుతూ... నిజజీవితంలో, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన పోరాటంలో తాను చూసిన వాటిని ఆధారంగా చేసుకొని ఈ పుస్తకాన్ని రాయడం జరిగిందని, ఇందుకు సహకరించిన కుటుంబ సభ్యులకు, వక్తలకు, మిత్రులకు ప్రచురణ కర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంతకుముందు రచయిత కర్ణకోట రవీంద్రనాథ్‌ను పాలమూరు అధ్యయన వేదిక వక్తలు, పలువురు కుటుంబ సభ్యులు, సన్నిహితులు పూలమాలలు, శాలువతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా పాలమూరు అధ్యయన వేదిక కో కన్వీనర్ కె.సి. వెంకటేశ్వర్లు, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పాలమూరు అధ్యయన వేదిక కోకన్వీనర్ రాఘవాచారి, సభ్యులు కె.సుభాష్, ప్రసాదరావు, అర్జునప్ప, నర్సన్‌గౌడ్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ని కుట్రలు చేసినా నిరుద్యోగ పోరాటం ఆగదు

### ఇందిరాపార్కు వద్ద షర్మిల నిరాహార దీక్షకు పోలీసుల నిరాకరణ

**హైదరాబాద్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర విద్యార్థి, నిరుద్యోగ హక్కుల కోసం చేస్తున్న పోరాటంలో భాగంగా సోమవారం ఇందిరాపార్కు వద్ద నిర్వహించ తలపెట్టిన ఒక్క రోజు నిరాహార దీక్షకు పోలీసులు నిరాకరించడంపై వైస్సార్ తెలంగాణపార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రంగా ఖండించారు. సిఎం కెసిఆర్ నియంతృత్వ పోకడలు, నీతిమాలిన రాజకీయాలకు ఇది పరాకాష్ట అన్నారు. ఉద్యమాల పునాదిపై పురుడు పోసుకున్న పార్టీ అని సిగ్గులేకుండా గొప్పలు చెప్పుకునే కెసిఆర్ దీక్షకు అనుమతి ఇవ్వకపోవడం సమంజసమా అంటూ ప్రశ్నించారు. భారతరాజ్యాంగ నిర్మాత డా.బి. ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరించి రెండు రోజులు కూడా కాలేదు, అంతలోనే రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి ప్రజాస్వామ్యాన్ని గాలికొదిలేదశారన్నారు. భావ ప్రకటన స్వేచ్ఛను హరిస్తున్నారన్నారు. పోరాడే గొంతులను నొక్కేస్తున్నారన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం అమలుచేస్తామని పైకి చెప్తూనే సొంత రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నాడన్నారు. తెలంగాణ గడ్డపై నియంతలను ఎంతో మందిని చూసిందని, నీలాంటి దొరల పాలనను తరిమికొట్టిందన్నారు. మా దీక్షకు అనుమతి నిరాకరణ ఉన్న సోయి నీ బిడ్డ వాట్సప్ లీకుల మీద లేదా అన్నారు. విచారణకు ఆదేశించలేవా అంటూ ప్రశ్నించారు.

# కెసిఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన ఔరంగాబాద్ శివసేన, ఎన్సీపి నేతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 16:** బిఆర్ఎస్ పార్టీలోకి మహారాష్ట్ర నుంచి చేరికల జోరు కొనసాగుతున్నదని పార్టీ వర్గాలు తెలిపాయి. నాందేడ్, కాందార్ లోహ వంటి తెలంగాణ సరిహద్దు ప్రాంతాల నుంచి మొదలైన ఈ చేరికల పర్వం, మధ్య మహారాష్ట్రకు చేరుకున్నది. ఈ మేరకు దిన దిన ప్రవర్ధమానమౌతూ మహారాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ విస్తరిస్తూ మరాట ప్రజల హృదయాల్లో పాగా వేసుకొంటున్నదని పేర్కొన్నారు.. జాతీయ స్థాయిలో అధినేత సిఎం కెసిఆర్ నాయకత్వం పట్ల ప్రజాధరణ పెరుగుతున్నదనడానికి,మహారాష్ట్రలో కొనసాగుతున్న ఈ చేరికల పరంపర అద్దం పడుతున్నది. మహారాష్ట్రలోని పల్లె పల్లెకు విస్తరిస్తామన్న బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ లక్ష్యం త్వరలోనే సిద్ధించనున్నది. మహారాష్ట్రలోని ఔరంగాబాద్ జిల్లాకు చెందిన సీనియర్ రాజకీయ నాయకులు ఆదివారం హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో బిఆర్ఎస్ అధినేత, సిఎం కెసిఆర్ సమక్షంలో గులాబి కండువాలు కప్పుకొని బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిలో మాజీ ఎమ్మెల్యే అన్నా సాహెబ్ మానె, సంతోష్ మానె,ప్రశాంత్ పాటిల్ ఉన్నారు. ఔరంగాబాద్ జిల్లాకు చెందిన సీనియర్ శివసేన లీడర్, రెండుసార్లు ఎమ్మెల్యేగా పని చేసిన సీనియర్ నేత అన్నా సాహెబ్ మానె.... బిఆర్ఎస్‌లో చేరడం ప్రాధాన్యత సంతరించుకుంది. వారికి గులాబీ కండువా కప్పి అధినేత పార్టీలోకి ఆహ్వానించారు. వారితో పాటు గంగాపూర్ నియోజకవర్గానికి చెందిన సంతోష్‌కుమార్,ఔరంగాబాద్ ఎన్సీపీ యూత్ ప్రెసిడెంట్‌గా పనిచేస్తున్న ప్రశాంత్ పాటిల్ కూడా నేడు బిఆర్ఎస్‌లో చేరారు. ఆదివవారం బిఆర్ఎస్‌లో చేరిన నేతలు ఔరంగాబాద్ జిల్లా వ్యాప్తంగా రాజకీయంగా పట్టు ప్రజల్లో ఆదరణ ఉన్న నేతలు కావడం గమనార్హం. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విప్ బాల్క సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# బతుకుదెరువుకు వచ్చిన ఆ కుటుంబం మంటల్లో బుగ్గి

- కుషాయిగూడ అగ్నిప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృత్యువాత
- దిగ్భ్రాంతి వ్యక్తంచేసిన మంత్రులు మహమూద్‌అలీ, మల్లారెడ్డి, మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే బేతి



ఘటనా స్థలాన్ని మంత్రులు, మేయర్, ఎమ్మెల్యే తదితరులు

**హైదరాబాద్ (నేరేడ్‌మెట్, కుషాయి గూడ) ఏప్రిల్ 16, ప్రభాతవార్త :** కరోనాతో చేస్తున్న వృత్తిని మార్చుకొని ఉపాధికి దారులు వెతుక్కుంటూ రెండేళ్ల క్రితం నల్లగొండ జిల్లా తుంగతుర్తి నుంచి హైదరాబాద్‌కు వచ్చింది ఈ కుటుంబం. ఓ గ్యాస్ ఏజెన్సీలో డెలివరీ బాయ్‌గా పనిచేస్తూ ఇద్దరు పిల్లలతో ఆ కుటుంబాన్ని పోషించుకుంటుడగా ఇంతలోనే విధి వక్రీకరించింది. పక్క టింబర్ డిపోలో రాజుకున్న అగ్ని కీలలు ఆ కుటుంబం పాలిట యమ పాశమయ్యాయి. ఆదివారం తెల్ల వారుజామున కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో డిపోలో జరిగిన అగ్నిప్రమాదం కుటుంబంలోని ముగ్గు రు అసువులు బాసారు. నిద్ర నుంచి తేరుకున్న తర్వాత రక్తసంబంధీ కులంతా మంటల్లో ఆహుతి అయ్యా రన్న విషయం ఆ పసిప్రాణానికి తెలియదు. హుటాహుటిన విషయం తెలుసుకున్న మంత్రులు మహమూద్‌అలీ, మల్లారెడ్డి, మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ఘటనాస్థలానికి చేరుకొని ప్రమాదం గురించి ఆరా తీశారు. అలాగే సహాయక చర్యలను ముమ్మరం చేశారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందేలా చర్యలు చేపట్టారు. ప్రభుత్వం తరఫున మృతి చెందిన కుటుంబానికి ఆరు లక్షల పరిహారాన్ని గ్రేటర్ మేయర్ గద్వాల విజయలక్ష్మి ప్రకటించారు. అగ్నిప్రమాద సంఘటన వివరాలిలా ఉన్నాయి. కాప్రా సర్కిల్ కుషాయిగూడ సాయినగర్‌లోని టింబర్ డిపోలో ఆదివారం తెల్లవారుజామున 3:30 గంటలకు షార్ట్ సర్క్యూట్ వల్ల భారీ అగ్నిప్రమాదం జరిగింది. టింబర్ డిపోలో ఎగిసిపడిన అగ్నికీలలు, దట్టమైన పొగతో పక్క బిల్డింగ్‌లో నిద్రలో ఉన్న కుటుంబాలు ఒక్కసారిగా ఉలిక్కిపాటుకు లోనై హాహాకారాలు చేస్తూ బయటకు పరుగులు తీసారని స్థానికులు వివరించారు. బిల్డింగ్ సెకండ్‌ఫ్లోర్‌లో నివాసం ఉంటున్న నల్గొండ జిల్లా తుంగతుర్తి మండలం రెడ్డిగూడేనికి స్థానిక హెచ్‌పి గ్యాస్ డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్న నరేష్ (35) సుమ (32) అతని ఆరేళ్ల వయసుగల యశ్వంత్ ప్రాణ భయంతో పరుగులు తీస్తూ భవనం మొదటి అంతస్తు చేరుకొని పొగ, మంటల దాటికి తట్టుకోలేక మెట్ల పైన కుప్పకూలి ప్రాణాలు వదిలారు. ప్రమాద స్థలాన్ని సందర్శించిన వారిలో మాజీ ఎమ్మెల్యే ఎన్‌వి ఎస్ఎస్ ప్రభాకర్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు బండారి లక్ష్మారెడ్డి, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి తదితరులున్నారు.

# సిపిఎస్‌ను రద్దు చేయాల్సిందే

### పాత పెన్షన్ అమలుచేసే పార్టీలకే పట్టం

### కాన్‌స్టిట్యూషనల్ మార్చ్‌ను నిర్వహించిన సిపిఎస్ ఉద్యోగులు

**హైదరాబాద్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :** కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్(సీపీఎస్)ను రద్దుచేసి పాత పెన్షన్ స్కీమ్(ఓపీఎస్)ను అమలు చేయాలని తెలంగాణ స్టేట్ సీపీఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (టీఎస్‌సీపీఎస్‌ఈయూ) డిమాండ్ చేసింది. రాబోయే సాధారణ ఎన్నికల్లో పాత పెన్షన్‌ను అమలు చేసే పార్టీలకే తమ మద్దతు ఉంటుందని నేషనల్ మూవ్‌మెంట్ ఆఫ్ సీపీఎస్ సెక్రటరీ జనరల్, టీఎస్‌సీపీఎస్‌ఈయూ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ స్పష్టం చేశారు. సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా కాన్‌స్టిట్యూషనల్ మార్చ్‌ను నిర్వహించామని తెలిపారు. మార్చ్‌లో భాగంగా హైదరాబాద్‌లో ఎల్‌బీ స్టేడియం నుంచి లిబర్టీ అంబేద్కర్ విగ్రహం వరకు పాదయాత్రగా వెళ్లి.. అంబేద్కర్‌కు వినతిపత్రం సమర్పించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల శ్రీకాంత్, కోశాధికారి నరేష్ గౌడ్, రాష్ట్ర నాయకులు నరేందర్ రావు, సత్యనారాయణ, కోటకొండ పవన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థితప్రజ్ఞ మాట్లాడుతూ ఎన్ఎంఓసీపీఎస్ అధ్వర్యంలో ఆదివారం దేశవ్యాప్తంగా కాన్‌స్టిట్యూషనల్ మార్చ్‌ను నిర్వహించినట్టు తెలిపారు. తెలంగా ణలోని 33 జిల్లాలతోపాటు.. దేశ వ్యాప్తంగా 565 జిల్లాల్లో కార్యక్రమాన్ని నిర్వహించా మన్నారు. ఇప్పటికే దేశంలోని జార్ఖండ్, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాలు సీపీఎస్‌ను రద్దు చేశాయని గుర్తు చేశారు. 5 రాష్ట్రాలు కూడా సీపీఎస్‌ను రద్దు చేసి ఎన్ఎస్‌డీఎల్‌కు ప్రతినెలా పంపించాల్సిన సొమ్మును ఫిబ్రవరి నెల నుంచి నిలిపివేశాయన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసిన రాష్ట్రాల సొమ్మును తిరిగి ఇవ్వకపోవడం అనేది రాష్ట్రాల, రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను పీఎఫ్ఆర్‌డీఏ చట్టం కాలరాస్తుందని .. ఇటువంటి చట్టాన్ని రద్దు చేయాలని స్థితప్రజ్ఞ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని 1.72 లక్షల మంది సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయుల సొమ్ము దాదాపు రూ. 20వేల కోట్లు షేర్ మార్కెట్లుఓ చలామణి అవుతున్నాయని.. వాటిని తిరిగి రాష్ర ప్రభుత్వ ఖజానాకు మరియు ఉద్యోగుల సొమ్మును వారి వారి పెన్షన్ ఖాతాలకు తెప్పించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ పాత పెన్షన్ అమలు చేయాలని స్థితప్రజ్ఞ డిమాండ్ చేశారు. జులైలో సీపీఎస్ సంకల్ప యాత్రను జరుపుతామన్నారు. ఆగస్టులో హైదరాబాద్‌లో రాజకీయ రణరంగ మహాసభను.. అలాగే అక్టోబర్ 1న రాంలీల మైదానంలో పెన్షన్ శంఖ్‌నాథ్ జరుపుతామని స్థితప్రజ్ఞ తెలిపారు.

## మోడల్ స్కూళ్ల ప్రవేశపరీక్షకు 79 శాతం మంది హాజరు

హైదరాబాద్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త: రాష్ట్రంలోని మోడల్ స్కూల్స్‌లో ప్రవేశాల కోసం ఆదివారం నిర్వహించిన పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా 79.38 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా 70,041 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా వారిలో 55,603 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు మోడల్ స్కూల్స్ అడిషనల్ డైరెక్టర్ రమణ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు 6వ తరగతిలో ప్రవేశాల కోసం పరీక్షను నిర్వహించగా.. మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు మిగిలిపోయిన సీట్ల కోసం పరీక్షను నిర్వహించారు. 6వ తరగతిలో ప్రవేశాల కోసం 40,137 మంది దరఖాస్తు చేసుకోగా.. 32,115 మంది హాజరయ్యారు. 7వ తరగతిలో మిగిలిన సీట్ల కోసం 12,545 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 10,012 మంది.. 8వ తరగతిలో సీట్ల కోసం 9998 మంది దరఖాస్తు చేసుకుంటే.. 8021 మంది.. 9వ తరగతిలో సీట్ల కోసం 5676 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 4184 మంది.. 10వ తరగతిలో మిగిలిపోయిన సీట్ల కోసం 1685 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 1271 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు రమణ కుమార్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పరీక్ష ప్రశాంతంగా జరిగిందని.. ఎక్కడ ఎటువంటి సంఘటనలు జరగలేదని తెలిపారు.

## డిసిఎం, బైక్ ఢీ- యువకుడికి తీవ్రగాయాలు

చిన్నశంకరంపేట, ఏప్రిల్ 16, ప్రభాతవార్త: ద్విచక్రవాహనం, డీసీఎం ఢీ కొన్న సంఘటనలో యువకుడికి తీవ్ర గాయాలైన సంఘటన మెదక్ జిల్లా చిన్నశంకరంపేట పట్టణ కేంద్రంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం చేగుంట మండలం పొలంపల్లి గ్రామానికి చెందిన సతీష్‌గౌడ్(29) చిన్నశంకరం పేటకు పని నిమిత్తం తన



ప్రమాదానికి కారణమైన డిసిఎం

ద్విచక్రవాహనంపై వచ్చి తిరిగి వెళ్తుండగా, చిన్నశంకరంపేట పట్టణ శివారులో ఉన్న ఓ పరిశ్రమ వద్దకు రాగానే చేగుంట నుండి మెదక్ వైపునకు వెళ్తున్న డీసీఎం సతీష్ గౌడ్ ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీ కొంది. దీంతో అతనికి తీవ్రగాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రున్ని చేగుంటలోని ఓ ఆసుపత్రికి తరలించారు. డీసీఎం డ్రైవర్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదం విషయం తెలియగానే కుటుంబసభ్యులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకొని ఆగ్రహంతో డీసీఎంకు నిప్పంటించాలని చూడగా పోలీసులు వారికి నచ్చ చెప్పి, ప్రమాదానికి కారకులైన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపి వారికి నచ్చచెప్పారు. ప్రస్తుతానికి ఆ యువకుడి పరిస్థితి విషమంగా ఉంది.

## టైరుపేలి కారు బోల్తా

### ఆలూరు మాజీ ఎమ్మెల్యే నీరజారెడ్డి మృతి

### గద్వాల జిల్లా బీచుపల్లి వద్ద దుర్ఘటన

కర్నూలు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త: కర్నూలు జిల్లా ఆలూరు మాజీ ఎమ్మెల్యే నీరజా రెడ్డి రోడ్డు ప్రమాదంలో కన్నుమూశారు. హైదరాబాద్ నుంచి కర్నూల్ వస్తుండగా.. గద్వాల జిల్లా బీచుపల్లి దగ్గర ఆమె ప్రయాణిస్తున్న కారు టైరు పేలి బోల్తా కొట్టింది. కారు పల్టీలు కొట్టి నుజ్జునుజ్జు అయింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన నీరజారెడ్డిని కర్నూల్‌లోని ఓ ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచారు. ప్రమాద



ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు వెల్లడికావాల్సి ఉంది. ప్రస్తుతం ఆమె బీజేపీ ఆలూరు నియోజకవర్గం ఇంఛార్జ్‌గా ఉన్నారు. 2009లో కాంగ్రెస్ పార్టీ నుంచి ఆలూరు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1996లో నీరజా రెడ్డి భర్త, మాజీ ఎమ్మెల్యే పాటిల్ శేషిరెడ్డి దారుణహత్యకు గురయ్యారు. భర్త మరణంతో తప్పనిసరి పరిస్థితుల్లో రాజకీయాల్లోకి వచ్చిన ఆమె.. 2004లో పత్తికొండ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ టికెట్ కోసం ప్రయత్నించారు. అయితే పొత్తుల్లో భాగంగా సీపీఐ అభ్యర్థికి సీటు కేటాయించాల్సి వచ్చింది. అధిష్టానం టికెట్ ఇవ్వకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. అప్పటి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎస్వీ సుబ్బారెడ్డికి గట్టి పోటీ ఇచ్చారు. 40,783 ఓట్లు సంపాదించి.. త్రుటిలో ఓటమి పాలయ్యారు. కాంగ్రెస్ టికెట్ ఇచ్చి ఉంటే ఆమె కచ్చితంగా విజయం సాధించేవారు. ఎస్వీ సుబ్బారెడ్డి 45,751 ఓట్లుగా.. ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేసిన సీపీఐ నేత పి.రామచంద్రయ్యకు 21,388 ఓట్లు వచ్చాయి. ఆ తరువాత నీరజారెడ్డికి 2009లో ఆలూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారు. ప్రస్తుత మంత్రి, అప్పటి వీఆర్‌పీ అభ్యర్థి గుమ్మనూరు జయరాంపై 5,346 ఓట్ల మెజార్టీతో ఆమె విజయం సాధించారు. అయితే 2011 ఎమ్మెల్యే పదవికి నీరజారెడ్డి రాజీనామా చేశారు. తన నియోజకవర్గంలో అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారని ఆరోపిస్తూ.. ఎమ్మెల్యే పదవికి గుడ్‌బై చెప్పారు. ఆ తరువాత కొంతకాలం రాజకీయాలకు దూరంగా ఉన్నారు. 2019లో అధికార వైసీపీలో చేరారు. 2020 వైసీపీకి గుడ్ బై చెప్పి.. బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. ప్రస్తుతం ఆలూరు నియోజకవర్గం ఇంఛార్జ్‌గా ఉంటూ బీజేపీ బలోపేతానికి ఆమె కృషి చేస్తున్నారు. నీరజా రెడ్డి ఆకాల మరణంతో ఆలూరు, పత్తికొండ నియోజకవర్గాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

## కన్నడ కదనానికి తెలుగు నేతలు

>> చెబుతున్నాయి. అక్కడి తెలుగు ఓటర్లను ఆకట్టుకోవడానికి రేవంత్‌రెడ్డి ప్రత్యేక ప్రణాళిక రెడీ చేసుకుంటున్నారు.

భారతీయ జనతా పార్టీకి కర్ణాటక ఎన్నికలు అత్యంత కీలకం. అక్కడ అధికారాన్ని నిలబెట్టుకుంటే ఆ తర్వాత టార్గెట్ తెలంగాణ అవుతుంది. అక్కడ అధికారాన్ని పోగొట్టుకుంటే... మొదటికే మోసం వస్తుంది. అందుకే తెలంగాణ బీజేపీ నేతలు కూడా కర్ణాటకలో తమ పార్టీ అభ్యర్థులు గెలవడానికి తమ వంతు ప్రచార సాయం చేయడానికి రంగం సిద్ధం చేసుకున్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అందరి కంటే తొలి అభ్యర్థుల జాబితాను షెడ్యూల్ వెల్లడి కంటే ముందే ప్రకటించగా, బీజేపీ తర్వాత తాజాగా జాబితాను విడుదల చేసింది. 189 మంది అభ్యర్థులతో తొలి జాబితాను ప్రకటించింది. ఈసారి 52 మంది కొత్త అభ్యర్థులకు బీజేపీ టికెట్ ఇచ్చింది.

ఈ లిస్ట్‌లో పలువురు సిట్టింగ్ ఎమ్మెల్యేలకు సీటు దక్కలేదు. సీఎం బస్వరాజు బొమ్మై ఇప్పుడు షిగ్గావ్ నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నారు. మాజీ సీఎం బీఎస్ యడ్యూరప్ప కుమారుడు బీవై విజయేంద్ర శికారిపుర స్థానం నుంచి పోటీ చేయనున్నారు. ఆ రాష్ట్ర మంత్రి బి.శ్రీరాములు బళ్లారి రూరల్ నుంచి పోటీ చేయనున్నారు. మంత్రి ఆర్. అశోక పద్మనాభనగర్,కనకపుర స్థానాల్లో రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ డికె శివకుమార్‌తో తలపడనున్నారు. కర్ణాటక ఎన్నికలపై ఇప్పటి వరకు పెద్దగా మాట్లాడని బీఆర్ఎస్... జేడీఎస్‌కు మద్దతుగా విస్తృత ప్రచారం చేయనున్నట్లుగా తెలుస్తోంది.

తమ పార్టీ తరఫున అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి,జేడీఎస్ అధినేత కుమారస్వామి సీఎం కేసీఆర్‌కు ఫోన్ చేసి ఆహ్వానించినట్లు సమాచారం. రాష్ట్రానికి సరిహద్దుల్లో ఉన్న రాయచూర్,గుల్బర్గా,బీదర్,గంగావతి,కొప్పల్‌తో పాటు తెలుగు మాట్లాడే ఓటర్లు అధికంగా ఉన్న జిల్లాలు,నియోజకవర్గాల్లో జరిపే ఎన్నికల బహిరంగ సభల్లో కుమారస్వామితో కలిసి వేదిక పంచుకోవాలని ఆయన ప్రణాళికను సిద్ధం చేసినట్లు సమాచారం. బెంగుళూరు మహానగరంలో నిర్వహించే ప్రచార కార్యక్రమాల రోడ్ షోలలో భాగస్వాము కావాలని నిర్ణయించినట్లు చెబుతున్నారు.

# రూ.1000 కోట్ల విలువైన 2 స్థలాల లీజులు రద్దు

### ఆ భూములను తిరిగి తీసుకున్నాం: మంత్రి శ్రీనివాస్‌గౌడ్

### నిబంధనలు పాటించని సంస్థలకు టూరిజం శాఖ నోటీసులు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 16: ఉమ్మడి రాష్ట్రంలో లీజుకిచ్చిన టూరిజం భూముల అక్రమాలపై తెలంగాణ సర్కార్ సీరియస్‌గా దృష్టి సారించింది. లీజు రూల్స్ పాటించకుండా,ప్రాజెక్టులు చేపట్టకుండా ఆయా సంస్థల ఆధీనంలో ఉన్న ల్యాండ్స్‌ని తిరిగి స్వాధీనం చేసుకునే పనిలో పడింది. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ సమీపంలో కొన్ని విలువైన పర్యాటక భూములను అప్పటి ప్రభుత్వాలు కొన్ని సంస్థలకు లీజుకిచ్చాయి. అయితే లీజు నిబంధనలు పాటించకుండా ప్రాజెక్టులు చేపట్టకుండా ఉన్న సదరు సంస్థల భూములను తిరిగి తీసుకోవడానికి టూరిజం శాఖ న్యాయపరమైన చర్యలు చేపట్టింది. టూరిజం డిపార్ట్‌మెంట్ భూములను ఏ అవసరాలకు తీసుకున్నారో, ఆ అవసరాలకు ఉపయోగించుకోకుండా ప్రభుత్వానికి లీజులను చెల్లించకుండా,నిబంధనలను పాటించకుండా, చట్టంలోని లొసుగులను అడ్డం పెట్టుకొని కాలాయాపన చేస్తున్న సంస్థలపై చర్యలు తీసుకోవాలని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ గత సమీక్ష సమావేశంలోనే ఆదేశాలు ఇచ్చారు. ఈ మేరకు టూరిజం శాఖ అధికారులు న్యాయపరమైన చర్యలు చేపట్టారు. ఈ క్రమంలోనే అధికారులు ఏదాది కాలంలో పాత బకాయిలు రూ.50 కోట్ల వరకు వసూలు చేశారని ఆదివారం మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. అలాగే,పర్యాటక శాఖకు చెందిన సుమారు రూ.1000 కోట్ల విలువైన 2 స్థలాల లీజులు రద్దు చేస్తూ, ఆ రెండు స్థలాలను స్వాధీనం చేసుకున్నట్లు మంత్రి వెల్లడించారు. మిగతా వాటి మీద లీజు నిబంధనలు లోబడి న్యాయపరమైన చర్యలు తీసుకున్నామన్నారు. పర్యాటక శాఖ అధికారులు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా న్యాయపరంగా వ్యవహరించి,నాలుగేళ్లుగా క్రమంగా రూ.వెయ్యి కోట్ల విలువైన భూమిని ప్రభుత్వానికి అప్పగించడానికి కృషి చేశారని మంత్రి పేర్కొన్నారు. పర్యాటక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా,టూరిజం శాఖ ఎండీ మనోహర్, ఓఎస్డీ సత్యనారాయణ,లీగల్ ఆఫీసర్ ఆదిలను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. శామీర్‌పేటలోని జవహర్‌నగర్ సర్వే నెంబర్ 12లో సికింద్రాబాద్ గోల్ఫ్ కోర్స్ అభివృద్ధి పేరుతో ప్రయిడ్ ఇంజనీర్స్ సిండికేట్ సంస్థ 130 ఎకరాల టూరిజం శాఖకు చెందిన భూమిని 2004లో లీజుకు తీసుకుంది. కానీ నిబంధనలు పాటించని కారణంగా ఆ సంస్థపై న్యాయపరంగా పోరాడి, చర్యలు తీసుకుని,ఆ భూమిని స్వాధీనం చేసుకున్నామని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. అలాగే సికింద్రాబాద్ యాత్రి నివాస్ పక్కన ఉన్న 4,600 గజాల భూమిని ఈ-సిటీ గియాంట్ స్క్రీన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ లీజుకు తీసుకుని,నిబంధనలు పాటించకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నందున ఆ లీజును రద్దు చేస్తూ తిరిగి ఆ భూమిని స్వాధీనం చేసుకున్నామని మంత్రి వెల్లడించారు. లీజుకు తీసుకుని



ఎలాంటి ప్రాజెక్టులు చేపట్టకుండా,నిబంధనలు పాటించకుండా ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొట్టిన సంస్థలకు పాత బకాయిలు చెల్లించని కంపెనీలకు లీగల్ నోటీసులు జారీ చేశారు. సిఎం కెసిఆర్ సహకారంతో రాష్ట్రంలో పర్యాటక రంగాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని, తెలంగాణ టూరిజం శాఖని దేశంలోనే ఆదర్శవంతమైన టూరిజం శాఖగా తీర్చిదిద్దుతున్నామన్నారు. రాష్ట్రంలో ఎన్నో అద్భుతమైన పర్యటక ప్రదేశాలు ఉన్నాయని, రాష్ట్రానికి విదేశీ పర్యాటకులను ఆకర్షించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామన్నారు.

## తెలంగాణ టిడిపి రాష్ట్ర నూతన కమిటీ ఖరారు

### ముగ్గురు వైస్ ప్రెసిడెంట్లు, ముగ్గురు జనరల్ సెక్రటరీలు, 10 మంది సెక్రటరీల నియామకం

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 16: తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీని ఆదివారం ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ప్రకటించారు. నూతన కమిటీలో ముగ్గురు ఉపాధ్యక్షులను,ముగ్గురు ప్రధాన కార్యదర్శులను,ముగ్గురు అధికార ప్రతినిధులను,7 మంది ఆర్గనైజింగ్ సెక్రటరీలను, 10 మంది సెక్రటరీలను, మీడియా కమిటీ చైర్మన్, కోఆర్డినేటర్లను నియమించారు. వీరితో పాటు రాష్ట్ర ఎస్సార్టీ అనుబంధ విభాగాల్లో ఎస్సీ,బీసీ,కల్చరల్,రైతు,గీత కార్మిక విభాగాలకు అధ్యక్షులను నియామకం చేశారు. ఉపాధ్యక్షులు: డాక్టర్ వాసిరెడ్డి రామనాథం(ఖమ్మం), బండి పుల్లయ్య(మహబూబాబాద్),ఆలీ మస్కతి(హైదరాబాద్), ప్రధాన కార్యదర్శులు: జక్కలి ఐలయ్య(భువనగిరి),ఎకె గంగాధర్(మెదక్), టి.మధుసూదన్‌రెడ్డి(నల్లగొండ), అధికార ప్రతినిధులు: నెల్లూరి దుర్గా ప్రసాద్(నల్లగొండ), బీసాని నాయుడు(సికింద్రాబాద్),దామెర సత్యం (కరీంనగర్), ఆర్గనైజింగ్ సెక్రటరీలు: కనగాల సాంబశివరావు(ఖమ్మం),మద్దూరి సాయి తులసీ(మల్కాజ్‌గిరి), రవీంద్రచారి (హైదరాబాద్), షైదేశ్వరరావు (నల్లగొండ), కళ్యాడపు ఆగయ్య(కరీంనగర్),సండ్రపోగు రాజశేఖర్(పెద్దపల్లి), పి.స్వామి ముదిరాజ్(పెద్దపల్లి), సెక్రటరీలు: కొలన్ నర్సింహారెడ్డి, నిరంజన్ ముదిరాజ (నాగర్‌కర్నూల్),బాదా ఖాదర్ అలీ(వరంగల్), కల్లెంపల్లి వెంకట్రాములు (మహబూబ్‌నగర్), ఆత్రం జ్ఞానసాధ(ఆదిలాబాద్),మన్నె సంజీవరావు (భువనగిరి),డాక్టర్ భరత్ (ప్రకాశ్‌హైదరాబాద్), అన్నపూర్ణ (హైదరాబాద్), నాగండ మురళి(ఖమ్మం) నియమితులయ్యారు.

**మీడియా వ్యవహారాల కోఆర్డినేటర్‌గా బియ్యని సురేష్**

మీడియా కమిటీ చైర్మన్‌గా టి.ప్రకాశ్‌రెడ్డి(నల్లగొండ), మీడియా వ్యవహారాల కోఆర్డినేటర్‌గా బియ్యని సురేష్(భువనగిరి) నియమితులయ్యారు. ఎస్సీ సెల్ అధ్యక్షుడు-గోపి(మల్కాజ్‌గిరి), తెలుగురైతు విభాగం అధ్యక్షుడు-కావ కృష్ణమూర్తి(ఖమ్మం), బీసీసెల్ అధ్యక్షుడు-రాఘవేంద్ర ప్రతాప (సికింద్రాబాద్), కల్చరల్ సెల్ అధ్యక్షుడు-చంద్రహాస్(మల్కాజ్‌గిరి), తెలుగునాడు గీతా కార్మిక విభాగం-గజేంద్రగౌడ్(నాగర్‌కర్నూల్) నియమితులయ్యారు.

## గుజరాత్ టైటాన్స్‌పై రాజస్థాన్ రాయల్స్ గెలుపు

### మూడు వికెట్ల తేడాతో టైటాన్స్ ఓటమి

అహ్మదాబాద్, ఏప్రిల్ 16 : ఐపిఎల్ 2023 సీజన్‌లో 23వ మ్యాచ్‌గా గుజరాత్ టైటాన్స్, రాజస్థాన్ రాయల్స్‌మధ్య జరిగిన హోరాహోరీపోరులో రాయల్స్ మూడు వికెట్ల తేడాతో గుజరాత్ టైటాన్స్‌పై గెలిచింది. ఆంతేకాకుండా నాలుగు బంతులు మిగిలి ఉండగానే టైటాన్స్ నిర్దేశించిన 177 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్‌చేపట్టిన గుజరాత్ టైటాన్స్ ఏడు వికెట్ల నష్టానికి 177 పరుగులు చేసి ప్రత్యర్థి జట్టుకు 178 పరుగుల లక్ష్యం విధించింది. మ్యాచ్‌లో రాయల్స్ సూపర్ విక్టరీని సాధించిందని చెప్పాలి. కెప్టెన్ సంజూ శాంసన్ 32 బంతుల్లో 60 పరుగులుచేసాడు. మూడు ఫోర్లు ఆరుసిక్సర్లు ఉన్నాయి. రాజస్థాన్ ఇన్నింగ్స్‌ను నిలబెడితే చివరిలో హెట్‌మైర్ 26 బంతుల్లో 56 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. రెండుఫోర్లు, ఐదు సిక్సర్లతో మ్యాచ్‌ను మరో నాలుగు బంతులు మిగిలి ఉండగానే ఫినిష్‌చేసాడు. 178 పరుగుల లక్ష్యాన్ని రాజస్థాన్ రాయల్స్ 19.2 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టపోయి 179 పరుగులుచేసి నెగ్గింది. తొలుత బ్యాటింగ్‌చేసిన టైటాన్స్ టీమ్‌లో డేవిడ్ మిల్లర్ 46 పరుగులుచేసాడు. శుభమాన్‌గిల్ 45పరుగులుచేసి వారుమాత్రమే చెప్పుకోదగిన



స్కోరుచేసారు. రాజస్థాన్ బౌలర్లలో సందీప్‌శర్మ రెండు వికెట్లు తీస్తే ట్రెంట్‌బోల్ట్ ఆడమ్‌జంపా, యుజ్వేంద్రచాహల్ తలో వికెట్‌తీసారు. సాయిసుదర్శన్ రషీద్‌ఖాన్‌ల రనౌట్‌గా వెనుదిరిగారు. మ్యాచ్‌లో సాహా ఫస్ట్ వికెట్‌గా క్రీజును వీడాడు. తర్వాత వచ్చిన సాయిసుదర్శన్ నసలకరగానే ఆడాడు కానీ 32 పరుగులవద్ద గిల్‌తో సమన్వయలోపం కారణంగా రనౌట్ అయ్యాడు. తర్వాత వచ్చిన హర్దిక్ పాండ్య 28 పరుగులుచేసినా ఎక్కువసేపుక్రీజులో నిలవలేకపోయాడు.


## రాష్ట్రవ్యాప్తంగా 7,100 ధాన్యం కేంద్రాలు

>> ఏర్పాటు చేసి నాలుగు కోట్ల 15 లక్షల విలువ చేసే 2000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. అవసరమైన చోట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలంటూ కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశామన్నారు. అవసరమైతే కొనుగోలు కేంద్రం సంఖ్యను పెంచుతామన్నారు. రైతులు తాము పండించిన ధాన్యం రవాణాకు ఇబ్బందులు తలెత్తకుండా గ్రామగ్రామాన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రైతులు నిబంధన మేరకు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలన్నారు. ఒక్కో గ్రామంలో రెండు కొనుగోలు కేంద్రాలను కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రతిరోజు మూడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం గింజను కొనుగోలు చేస్తామన్నారు. రైతులు ఇబ్బంది పడకుండా చూసే బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ధాన్యం కొనుగోలు కోసం అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ధాన్యంలో తేమ 17 శాతం మించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. దేశంలో వర్షాకాలం, యాసంగి రెండు పంటలు పండిస్తూ, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా యాసంగి పంటను కొనుగోలు చేస్తున్న ఘనత కేవలం ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని అన్నారు. సమైక్య పాలనలో సాగునీరు లేక సగం భూమిపెట్టిన రోజులు ఉండేవని కానీ సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుతో మండుటెండల్లో సైతం చెరువులు మత్తడి దూకుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న వ్యవసాయ సంక్షేమ పథకాలతో తెలంగాణలో భూమికి బరువయ్యే పంటలు పండుతున్నాయని అన్నారు. రైతులకు రైతుబంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత కరెంటు, సకాలంలో నీళ్లు, యూరియా బస్తాలు, కొనుగోలు కేంద్రాలే ఏర్పాటు చేశామన్నారు. రైతుల ధాన్యం కొనుగోలుకు సంబంధించిన డబ్బులను సకాలంలో వారి అకౌంట్‌లో జమ చేయడం జరుగుతుందన్నారు. రైతు అనేకులు కష్టపడి పండించిన పంటను దళారులను నమ్మి మోసపోకుండా మద్దతు ధరతో కొనుగోలు చేయాలని కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నామని, రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్, అదనపు కలెక్టర్ జీవి శ్యాం ప్రసాద్ లాల్, ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, జెడ్పిటిసి పురమల్ల లలిత, పిఎసిఎస్ చైర్మన్ శ్యాంసుందర్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్ వేణి మధు, సర్పంచ్ దుర్శేటి రమణారెడ్డి, ఎంపీటీసీ బుర్ర తిరుపతి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి సురేష్, శ్రీకాంత్ రెడ్డి, తహసీల్దార్ డాక్టర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### ఐఎన్‌టిఎస్‌ఒ లెవల్-2 ఒలింపియాడ్ ఇండియాలోనే

## శ్రీచైతన్య (అమీర్‌పేట, కూకట్‌పల్లి జోన్స్) అత్యున్నత స్థాయి విజయం

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 16: మూడు నుంచి 10వ తరగతుల పిల్లలకు దేశ వ్యాప్తంగా నిర్వహించిన ఐఎన్‌టిఎస్‌ఓ ఒలింపియాడ్‌లో శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు అప్రతిహతమైన విజయాన్ని సాధించారు. అమీర్‌పేట,కూకట్‌పల్లి జోన్ల నుంచి 5 మంది శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు గ్రాండ్ ప్రైజ్‌గా ల్యాప్‌టాప్‌లను బహుమతులుగా పొందగా, 15 మంది టాబ్‌లెట్,110 మంది టాప్-5 ర్యాంకులు,1979 మంది మెరిట్ సర్టిఫికెట్లను గెలుచుకున్నారని శ్రీ చైతన్య స్కూల్ ఏజిఎం శివరామకృష్ణ తెలియజేశారు. ఈ విశిష్టమైన విద్యార్థులు అందరూ తెలంగాణ ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా ఆదివారం ఉదయం బహుమతులు అందుకున్నారు. విజేతలైన విద్యార్థులు వారి తల్లిదండ్రులు తమ విజయం పట్ల ఆనందాన్ని వ్యక్తం



చేశారు. ఏజిఎం శివరామకృష్ణ విజేతలను అభినందిస్తూ ఐఎన్‌టిఎస్‌ఒ పరీక్షలలో 61 శాతం శ్రీచైతన్య విద్యాసంస్థల విద్యార్థులు కైవసం చేసుకోవటం ఎంతో ఆనందదాయకమని,ఇంతటి ఘన విజయానికి కారకులైన తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను అభినందించారు. శ్రీచైతన్య విద్యాసంస్థలు విద్యతో పాటు పోటీ పరీక్షలకు శిక్షణ ఇవ్వడం వల్ల,2109 మంది విద్యార్థులు దేశ వ్యాప్తంగా జరిగిన పరీక్షలలో ప్రతిభను ప్రదర్శించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు అనిత, పద్మజ, ఏఈలు, అకడమిక్ కోఆర్డినేటర్లు,జోనల్ ఎగ్జిక్యూటివ్ డీన్స్, జోనల్ శ్రీచైతన్య స్కూల్ బ్రాంచ్ డీన్స్,డీన్స్,ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

## పూర్తి సామర్థ్యంతో విద్యుదుత్పత్తి

### థర్మల్ కేంద్రాలకు కొరత లేకుండా బొగ్గు

### 156 మిలియన్ టన్నులు సరఫరా

### భారీగా 290 గిగావాట్లకు చేరనున్న డిమాండ్

### సాధారణం కంటే మించి నమోదవుతున్న ఉష్ణోగ్రతలు

హైదరాబాద్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త: ఈ వేసవి కాలంలో ఇప్పటికే సాధారణ ఉష్ణోగ్రతలకు మించిన ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో విద్యుత్ను పెంచేందుకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ చర్యలు చేపట్టింది. ఇప్పటికే దేశ వ్యాప్తంగా విద్యుత్‌కు భారీ స్థాయిలో డిమాండ్ పెరుగుతోంది. ఈ నేపథ్యంలోనే విద్యుత్ డిమాండ్ 290 గిగావాట్లకు చేరుకునే అవకాశం ఉందని విద్యుత్ మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులు అంచనా వేశారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ వినియోగం పెరుగుతున్నందున ఉత్పత్తి సంస్థలైన థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు కొరత రాకుండా కోల్ ఇండియా ఏర్పాట్లు చేసింది. దేశ వ్యాప్తంగా బొగ్గు ఆధారిత విద్యుత్ ప్లాంట్ల ద్వారా 70 నుండి 80 శాతం కరెంటును ఉత్పత్తి అవుతోంది. దేశంలో విద్యుత్ కొరతను ఎదుర్కొనడానికి మార్చి 16 నుండి జూన్ నెల 15వ తేదీ వరకు పూర్తి సామర్థ్యంతో దేశంలోని అన్ని థర్మల్ విద్యుత్ ప్లాంట్లు పనిచేసేందుకు సన్నద్ధత బొగ్గుతో పాటుగా, దిగుమతి చేసుకున్న బొగ్గును కూడా ఉపయోగించాలని ఇప్పటికే విద్యుత్ మంత్రిత్వ శాఖ అన్ని విద్యుత్ ఉత్పత్తి సంస్థలను ఆదేశించింది.

ఇందుకు అనుగుణంగా ఏప్రిల్ నుండి జూన్ నెల త్రైమాసికంలో విద్యుత్ రంగానికి 156 మిలియన్ టన్నుల బొగ్గును సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. తెలంగాణతో సహా దేశంలోని పలు ప్రాంతాల్లో సాధారణ ఉష్ణోగ్రతల కారణంగా విద్యుత్ డిమాండ్ రికార్డు స్థాయిలో పెరగడంతో విద్యుత్ చట్టంలోని సెక్షన్ 11 కింద ఈ ఆదేశాలను జారీ చేసింది. కాగా ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు నిర్దేశించిన 610 మిలియన్ టన్నుల వార్షిక పంపిణీ లక్ష్యంలో 156 మిలియన్ టన్నుల బొగ్గు 25.6 శాతం కావడం విశేషం. విద్యుత్ రంగానికి దేశీయ బొగ్గు డిమాండ్ మొత్తం 821 టన్నుల మేర అవసరం ఉంటుందని అంచనా వేసింది. దేశీయ బొగ్గు ఉత్పత్తిలో 80 శాతానికి పైగా ఉన్న కోల్ ఇండియా విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు పొడి ఇంధనాన్ని సరఫరా చేస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే విద్యుత్ ప్లాంట్లకు కేసనం 115 టన్నుల దేశీయ బొగ్గు అందుబాటులో ఉన్నట్లు అంచనా. ఇందులో 68 టన్నుల కోల్ ఇండియా వద్ద, మరో 32 టన్నుల ప్లాంట్ల వద్ద అందుబాటులో ఉన్నట్లు బొగ్గు మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి.

అలాగే ప్రైవేటు సంస్థలు, గూడ్స్ షెడ్‌లు, పోర్టులు, క్యాప్టివ్ గనుల్లో దాదాపు 12 టన్నుల మేర బొగ్గు ఉన్నట్లు అంచనా వేస్తోంది. మరోవైపు మార్చి నుండి మే నెల వరకు ఈశాన్య, తూర్పు, మధ్య, వాయువ్య భారతదేశంలోని చాలా ప్రాంతాల్లో సాధారణ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఇప్పటికే సాధారణం కంటే ఎక్కువగా 6.5 డిగ్రీల సెల్సియస్, కొన్ని చోట్ల అంతకన్నా ఎక్కువగా గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, ఫలితంగా విద్యుత్ అవసరం గణనీయంగా పెరిగిందని విద్యుత్ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. దీన్ని దృష్టిలో ఉంచుకుని థర్మల్ పవర్ ప్లాంట్లకు బొగ్గు సరఫరా విషయంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణతో సహా దాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించింది. కాగా థర్మల్ ప్లాంట్లకు విద్యుత్ రంగం నిమిత్తం 565 టన్నుల మేర బొగ్గుకు డిమాండ్ పెరిగినప్పటికీ, గత నెలాఖరు నాటికి 554 టన్నుల బొప్గును సరఫరా చేసినట్లు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారులు వెల్లడించారు.

## మధ్యవర్తిత్వమే బెస్ట్

>> హిమ కోహ్లీ అన్నారు. సమస్యల పరిష్కారం మధ్యవర్తిత్వం ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. మధ్యవర్తిత్వం క ఓసం న్యాయవాదులకు శిక్షణ అవసరమని తెలిపారు. ప్రజలు కోర్టు కేసులపై వెచ్చించే వ్యయ ప్రయాసలను మధ్యవర్తిత్వ కేంద్రాలు తగ్గిస్తాయన్నారు. పోటీల కాలంలోనూ మధ్యవర్తిత్వం కోసం ప్రత్యేక వ్యవస్థ ఉండేదని చెప్పారు. ఆధునిక కాలంలో కొందరు మీడియేషన్ మెడిటేషన్‌గా కూడా పొరబడుతున్నారని తెలిపారు. మధ్యవర్తులు పరిష్కారం కోసం పార్టీలను ఒత్తిడి చేయరని, సమస్య పరిష్కారం కోసం తగిన వాతావరణం ఏర్పాటు చేస్తారని వెల్లడించారు. ప్రస్తుతం దేశంలో మూడు రకాల మధ్యవర్తిత్వాలు ఉన్నాయని, వాటిలో కోర్ట్ రిఫర్ మీడియేషన్,ప్రైవేట్ మీడియేషన్ ముఖ్యమైనవని చెప్పారు. ఢిల్లీ హైకోర్టు మధ్యవర్తిత్వం కోసం 'సమాధాన్' పేరిట వేదికను అందుబాటులోకి తెచ్చిందని గుర్తు చేశారు.

మధ్యవర్తిత్వ సంస్కృతి పెరగాల్సిన అవసరం ఉంది

హైదరాబాద్‌లోని మీడియేషన్ కేంద్రం చూసి ఆశ్చర్యపోయానని జస్టిస్ రవీంద్రన్ అన్నారు. జస్టిస్ లావు నాగేశ్వరరావు,జస్టిస్ హిమ కోహ్లీలను జస్టిస్ ఎన్వీ రమణ ఎందుకు ఎంచుకున్నారో ఈ కేంద్రం చూస్తే అర్థమైందన్నారు. తెలుగు రాష్ట్రాల వ్యక్తిని కాకపోయినా తనకు కూడా జస్టిస్ రమణ భాగస్వామ్యం కల్పించారని తెలిపారు. మధ్యవర్తిత్వం సంస్కృతి పెరగాల్సిన అవసరం ఎంతో ఉందని చెప్పారు. మధ్యవర్తిత్వ ప్రక్రియ గురించి చాలా మందికి ఇంకా తెలియదని వెల్లడించారు. దీని గురించి తెలుసుకుంటే దాని లాభాలు కూడా తెలుస్తాయన్నారు. కోర్టు వివాదాల వల్ల ఎంతో సమయం,డబ్బు వృథా అవుతాయన్నారు. మధ్యవర్తిత్వం ద్వారా వందల కోట్లతో ముడిపడిన సమస్యలు కూడా రోజుల్లోనే పరిష్కారం కావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జస్టిస్ ఎన్.వి. రమణతో పాటు జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ లావు నగేశ్వరరావు,జస్టిస్ రవీంద్రన్,మరికొందరు న్యాయకోవిదులు పాల్గొన్నారు. సింగపూర్ అంతర్జాతీయ మీడియేషన్ సెంటర్ చైర్మన్ జార్జ్ లిమ్ కూడా హాజరయ్యారు.

# రుద్రంగి అనే ఊరు చుట్టూ సాగే కథ

ఒక్కప్పటి స్టార్ హీరో జగపతిబాబు ఇపుడు వరుసగా అనేక చిత్రాల్లో పలు పాత్రలతో ఆకట్టుకుంటున్నారు. తాజాగా రుద్రంగి సినిమా చేస్తున్నారు. ఈచిత్రాన్ని ఎమ్మెల్యే, కవి, గాయకుడు రసమయి బాలకిషన్ నిర్మిస్తున్నారు. అజయ్ సామ్రాట్ దర్శకత్వంలో ఈచిత్రం రూపొందుతోంది. మమతా మోహన్‌దాస్, జ్వాలా భాయ్ దేశ్‌ముఖ్‌గా దొరసాని పాత్రలో అద్భుతంగా నటించారు. ఇందులో ఆశీష్‌గాంధీ మల్లేష్ కన్పించారు..టీజర్‌ను చూస్తుంటే సినిమా మొత్తం రుద్రంగి అనే ఊరు



చుట్టూ సాగే కథలా అన్పిస్తోంది. స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు రాజుల పాలనలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నారనే అంశంపై తెరకెక్కింది. రుద్రంగి చిత్రంలో జగపతిబాబు పాత్రను ఒళ్లు గగుర్పొడిచేలా ఉందని.. బ్యాగ్రౌండ్ మ్యూజిక్ కూడ అదిరిపోయింది. డైలాగులు అద్భుతంగా ఉన్నాయి.. ఈచిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# మరింత ఆసక్తికరంగా ఫస్ట్ సింగిల్

పాన్‌ఇండియా స్టార్ హీరో ప్రభాస్ హీరోగా కృతిసనన్ హీరోయిన్‌గా నటిస్తున్న తాజా భారీచిత్రం ఆదిపురుష్.. బాలీవుడ్ దర్శకుడు ఓంరౌత్ దర్శకత్వంలో ఈచిత్రం రూపొందుతోంది.. రామాయణం ఆధారంగా తెరకెక్కించిన ఈచిత్రంలో ప్రభాస్ శ్రీరాముడిగా, కృతిసనన్



సీతగా కన్పించనున్నారు. ఈచిత్రం నుంచి మోస్ట్ అవైటెడ్ ఉన్న అప్‌డేట్ ఏదైనా ఉందంటే అది కచ్చితంగా సినిమా మొదటి సాంగ్ అని చెప్పాల్సిందే.. రీసెంట్‌గానే ఈసినిమా నుంచి జైశ్రీరామ్ సాంగ్ చిన్న బిట్‌ను మేకర్స్ అనధికారికంగా రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే..ముఖ్యంగా సంగీత ప్రియులు రామభక్తులకు ఎంతగానో నచ్చిన ఈ పాట ప్రోమోలో ఫుల్ సాంగ్ కోసం అంతా వెయిట్ చేస్తున్నారు. ఈ సాంగ్ ఈ నెలలోనే విడుదల కానుందనే టాక్ విన్పిస్తోంది. దీనిపై మేకర్స్ క్లారిటీ ఇవ్వాల్సి ఉంది.

# హీరో రామ్ పోతినేని లేటెస్ట్ లుక్



యువహీరో రామ్ పోతినేని.. ప్రస్తుతం మాస్ చిత్రాల దర్శకుడు బోయపాటి శ్రీనుతో ఒక భారీ పాన్‌ఇండియా మూవీ చేస్తున్నారు. ఈచిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రాన్ని శ్రీనివాస్ సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస్ చిట్టూరి ఎంతో భారీ వ్యయంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. యువ అందాల నటి శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తున్న ఈచిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది.. ఈచిత్రంపై ఆయన అభిమానులు భారీఅంచనాలతో ఎదురు చూస్తున్నారు.ఎప్పటికపుడు లేటెస్ట్ ఫ్యాషన్స్‌ను అలాగే ట్రెండ్‌ను ఫాలో అయ్యే రామ్ పోతినేని తాజాగా బ్లాక్ కలర్ ట్రెండీ స్టైల్ కాస్ట్యూమ్స్‌తో ఆకట్టుకున్నారు.. ఈ డ్రెస్‌లోని ఫొటో షూట్ ఫొటోలు వైరల్ అయ్యాయి..



న్యూ ఈవెంట్ పిక్: తాజాగా హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో హీరోయిన్ శ్రీలీల

# 'ఫెమీనా మిస్ ఇండియా'గా రాజస్థాన్ బ్యూటీ

ప్రతిష్టాత్మక ఫెమీనా మిస్ ఇండియా 2023 కిరీటాన్ని ఈ ఏడాది రాజస్థాన్ బ్యూటీ దక్కించుకుంది. 59వ ఎడిషన్ తుది పోటీ మణిపూర్ రాజధాని ఇంఫాల్‌లోని లంపక్ ఇండోర్ స్టేడియంలో అట్టహాసంగా జరిగింది. మొత్తం 29 రాష్ట్రాలకు చెందిన అందగత్తెలు ఈ పోటీలో పాల్గొన్నారు. అందరినీ వెనక్కినెట్టి 19 ఏళ్ల రాజస్థాన్ బ్యూటీ నందినీ గుప్తా కిరీటాన్ని సొంతం చేసుకుంది.. పోటీలో ఎవరికి వారిదే పైచేయి అన్నట్టు సాగింది. అందచందాలతో మిరమిట్లు గొలిపారు ముద్దుగుమ్మలు. అంతిమంగా రాజస్థాన్ బ్యూటీకీ కిరీటం దక్కింది.. అన్ని పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన నందినీ గుప్తా మిస్ ఇండియా కిరీటాన్ని దక్కించుకుంది.. ఎంతో



అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమంలో బాలీవుడ్ ప్రముఖ సెలబ్రిటీలు హాజరయ్యారు.. గత ఏడాది మిస్ ఇండియాగా ఎంపికైన సినీశెట్టి నందినీగుప్తాకు ఈఏడాది కిరీటాన్ని తొడిగింది.. కాగా ఢిల్లీకి చెందిన శ్రేయా పూర్జా, మణిపూర్‌కు చెందిన తౌనోజమ్ స్ట్రెలా లువాంగ్ వరుస స్థానాల్లో నిలిచారు. ఈ పోటీలకు ఎపి నుంచి గోమతి, తెలంగాణ నుంచి ఊర్మిలా చౌహాలు తుదివరకు పోటీ నిచ్చారు. కాగా నందినీ గుప్తా రాజస్థాన్‌లోని కోట ఆమె స్వస్థలం,. చిన్ననాటి నుంచి చదువులో యాక్టివ్‌గా ఉంటూ వచ్చింది. సెయింట్ పాల్ సీనియర్ సెకండరీ స్కూల్‌లో విద్యాభ్యాసం చేసింది. ప్రస్తుతం లాలా లజపతిరాయ్ కళాశాలలో బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో డిగ్రీ చదువుతోంది..


# కుర్రాళ్ల గుండెల్లో హీట్




అందాల తార రకుల్ ప్రీత్ సింగ్. తెలుగులో 'కెరటం' మూవీతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది.. అతి తక్కువ కాలంలోనే స్టార్ హీరోల సరసన ఛాన్సులు అందిపుచ్చుకుంది.. స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది..అందం, అభినయంతో కోట్లాది మంది అభిమానులకు చేరువైంది.. తెలుగులో ఆమె నటించిన చాలా చిత్రాలు బ్లాక్‌బస్టర్లుగా నిలిచాయి.. ఆపై ఇతర ఇండస్ట్రీలపై ఫోకస్ పెట్టింది. ముఖ్యంగా బాలీవుడ్‌లో పలు చిత్రాలు చేసింది.. ఇదిలా ఉంటే ఆమె నిత్యం సోషల్‌మీడియా ద్వారా అభిమానులకు టచ్‌లోనే ఉంటుందని సంగతి తెలిసిందే.. ఎప్పటికపుడు తన పర్సనల్ ప్రొఫెషనల్ లైఫ్‌కు సంబంధించిన పలు విషయాలను అభిమానులతో షేర్ చేసుకుంటుంది.. తాజాగా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఓ ఫొటోను షేర్ చేసింది.. అందులో అదిరిపోయే ఔట్‌ఫిట్‌లో కన్పించి కుర్రాళ్ల గుండెల్లో హీటు పెంచేసింది.. వైట్ కలర్ సింగిల్ పీస్ ధరించి అందంగా కన్పించింది.. ఈఫోటోను చూసిన నెటిజన్లు స్పందిస్తున్నారు.. ' నీ అందం అదిరింది..' అంటూ కొందరు.. కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుతం ఈ ఫొటో అంతర్జాలంలో వైరలై కూర్చుంది.

# 'కేన్స్' ఫెస్టివల్‌లో సన్నీలియోన్ మూవీ

సన్నీలియోన్.. శృంగార తారగా కెరీర్‌ను స్టార్‌చేసిన బ్యూటీ.. ఆతర్వాత సినిమా హీరోయిన్‌గా ప్రమోట్ అయ్యిం ది.. బాలీవుడ్ మూవీస్ ఆమె కెరీర్‌ను మలుపుతిప్పాయి. బాలీ వుడ్ నుంచి సౌత్‌లో మరింత ఫేమస్ అయ్యింది.. తెలుగులో కొన్ని సినిమాలు కూడ చేసిం ది.. తాజాగా సన్నీలియోన్ నటించిన ఓ సినిమా ఇపుడు ఏకంగా కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శనకు ఎంపికైంది.. అను రాగ్ కశ్యప్ దర్శకత్వంలో వహించిన 'కెన్నెడీ' లో ఆమె నటించింది. అందులో రాహుల్ భట్ కీలకపాత్రలో నటించారు.. ఈసినిమా కేన్స్‌కు ఎంపిక కావటంతో సన్నీలియోన్ ఆనందంతో ఉన్నారు.. ' ఇది నేను నమ్మలేకపోతున్నాను.. నా కెరీర్‌లో గర్వించే క్షణాల్లో ఇదొకటి అంటూ పేర్కొంది.. నేను ఎప్పటికీ మీ చార్లీగానే ఉంటాను అంటూ ఎమోషన్ అయ్యింది.. కెరీర్ పరంగా చూస్తే ఇపుడు సన్నీ బాలీవుడ్‌లో బిజీగాఉంది. అంతేకాదు తమిళ, మలయాళ చిత్రాల్లో నటిస్తోంది.



# వైల్డ్ అవతార్‌లో 'ఏజెంట్' లుక్



యంగ్ హీరో అఖిల్ అక్కినేని హీరోగా స్టైలిష్ డైరెక్టర్ సురేంద్‌రెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'ఏజెంట్'. స్పై యాక్షన్ థ్రిల్లర్‌గా రాబోతోంది. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, సురేందర్2 సినిమా బ్యానర్లపై రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి హిప్ హాప్ తమిజా సంగీతం అందిస్తున్నారు. సాక్షివైద్య హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రముఖ నటుడు మమ్ముట్టి కీలకపాత్రలో కన్పించనున్నారు. ఈచిత్రానికి సంబంధించి సరికొత్త పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు.. ఇందులో సిక్స్ ప్యాక్ బాడీతో, రెండు చేతుల్లోగొలుసులతో అఖిల్ కన్పిస్తున్నారు. ఈవైల్డ్ అవతార్ ప్రేక్షకులను, అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది.. ఈచిత్రం ట్రైలర్‌ను ఈనెల 18న విడుదల చేస్తున్నట్టు మేకర్స్ తెలిపారు. తాజాగా టైంను రివీల్ చేవారు. కాకినాడలోని ఎంసి లారిన్ హైస్కూల్ గ్రౌండ్స్‌లోఈ వేడుక జరగనుంది. ఏప్రిల్ 28న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈచిత్రంపై భారీ అంచనాలు నెలకొన్న సంగతి విదితమే .

# క్రిస్మస్ కానుకగా నాని 30 మూవీ

నాచురల్ స్టార్ నాని.. తాజాగా దసరా మూవీ హిట్‌తో మంచి ఊపు మీద ఉన్నారు. ఈచిత్రం సక్సెస్‌కొట్టినా ఏమాత్రం లేట్ చేయకుడా తన తదుపరి చిత్రం షూటింగ్‌లో ఆయన పాల్గొంటున్నారు. వైరా క్రియేషన్స్ బ్యానర్‌పై శౌర్యున్ దర్శకత్వంలో ఈచిత్రం రూపొందుతోంది నాని 30వ చిత్రం.. ఈచిత్రానికి సంబంధించి రిలీజ్ డేట్‌ను మేకర్స్ లాక్ చేశారు. ఈచిత్రం డిసెంబర్‌లో రిలీజ్ ఫిక్స్‌చేశారు. డిసెంబర్ 21న నాని 30వ చిత్రం రిలీజ్ కానుందని తెలిపారు. క్రిస్మస్ కానుకగా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈచిత్రంలో నాని సరసన మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈసినిమాలో నాని మరోసారి తండ్రి పాత్రలో కన్పించ నున్నారు. తెలుగు ప్రేక్షకులకు కొత్త కథలను అందిస్తూ తన మార్క్ నటనతోమెప్పిస్తున్న నాని రేంజ్ దసరా మూవీ హిట్ అయ్యాక మరింత పెరిగింది.. కాగా నాని 30వ చిత్రం మరో ప్రయోగాత్మక సినిమాగా రాబోతోందని తెలిసింది.. గోవాలో ప్రస్తుతం షూటిం గ్ జరుపుకుంటోంది.. ఈ చిత్రానికి సంబంధించి కథ, వివరాలను మేకర్స్ వెల్లడించనున్నారు..




# వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌కు రెడీ

టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో నిఖిల్ సిద్ధార్థ్ హీరోగా, బబ్లీ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా తెరకెక్కిన చిత్రం '18 పేజెస్'. ఈచిత్రం థియేటర్లలో విడుదలై ప్రేక్షకులు, అభిమానులను విశేషంగా ఆకట్టుకున్న సంగతి తెలిసిందే.. బాక్సాఫీసు వద్ద డీసెంట్ పెర్ఫామెన్స్‌ను చూపించిన ఈచిత్రం ఇపుడు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా బుల్లితెర ప్రేక్షకులను అలరించటానికి రెడీ అవుతోంది. ఈచిత్రం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా ఏప్రిల్ 23న సాయంత్రం 6 గంటలకు జీతెలుగులో ప్రసారం కానుంది.. ఈచిత్రానికి పల్నాటి సూర్య ప్రతాప్ దర్శకత్వం వహించారు.. గోపీ సుందర్ సంగీతం అందించారు.. జిఎ2 పిక్చర్స్, సుకు మార్ రైటింగ్స్ బ్యానర్లపై ఈచిత్రం రూపొందింది.



# ఇండో-ఆస్ట్రేలియన్ పాట విడుదల



రవి ఆనంద్ వెలుదండి అందమైన సాహిత్యం, సతీష్‌వర్మ వినూత్న దర్శకత్వంలో ఐసియుసి ద మూన్ పాటను చిత్రీకరించారు. పాట ప్రేమయొక్క అందం, దాని మంత్ర ముగ్ధమైన రాగం, హృదయ పూర్వక సాహిత్యంతో శృంగార సారాన్ని పట్టుకుని సున్నితత్వం, అనురాగ భావాలను కలగలిపి ఉంటుంది. ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్మాన్ మాలిక్ మాట్లాడుతూ, ఈ మనోహరమైన మెలొడీ లో భాగమైనందుకు ఆనందంగా ఉందనానరు. మెల్బోర్న్ మామా మేకర్స్ ప్రతిభావం తమైన టీమ్‌కు అభినందలు అన్నారు.. కొత్తతరం ముందుకు రావాలని, హద్దులు దాటి మరిన్ని అందమైన ప్రాజెక్టులను రూపొందించాలని కోరుకుంటున్నానని అన్నారు. ఆర్మాన్ మాలిక్ చేతుల మీదుగా విడుదలైన ఈ పాట ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా ఉనన సంగీతాభిమానుల హృద యాలను దోచు కుంటోంది.. అద్భుతమైన

# కాఫీ మానలేకపోతున్నారా ?



**ఉదయాన్నే కాఫీ తాగందే మంచం దిగరు చాలామంది. అది మొదలుకుని రోజంతా కప్పు మీద కప్పు తాగేస్తుంటారు కాఫీ ప్రియులు.** అందులోని కెఫీన్ మరీ ఎక్కువైనా ఆరోగ్యానికి సమస్యేనని తెలిసినా ఆ అలవాటుని మానుకోలేరు. అలాంటి వాళ్లకి డికె ఫెనేటెడ్ కాఫీ (97 శాతం కెఫీన్‌ను తొలగించిన కాఫీ) మంచి ప్రత్యామ్నాయం అంటున్నారు సిడ్నీ యూనివర్సిటీ పరిశోధకులు.

ఈ డికాఫె తాగితే ఆ సమస్యలేవీ ఉండవు అంటున్నారు. డికాఫెలో కెఫీన్ ఉండదు కానీ రుచిలోనూ పోషకాల్లోనూ పెద్దగా తేడా ఉండదు. ఇందుకోసం వీళ్లు రోజుకి మూడు కప్పుల కాఫీ తాగే అలవాటున్నవాళ్లని రెండు విభాగాలుగా చేసి ఒకరికి కాఫీకి బదులు నీళ్లూ మరో వర్గానికి డికాఫెనీ ఇచ్చారట. మూడో వర్గానికి మాత్రం కాఫీ అని చెప్పి డికాఫెనే ఇచ్చారట. కొన్నాళ్ల తరవాత చూస్తే నీళ్లు తాగినవాళ్లకన్నా డికాఫేని తాగినవాళ్లే కాఫీ అలవాటుని తగ్గించుకోగలిగినట్లు గుర్తించారు. కాఫీ అనుకుని తాగినవాళ్లు ఎటూ దానికే అలవాటుపడ్డారట. కాబట్టి ఈ పరిశోధన ఆధారంగా ఆల్కహాలూ మాదకద్రవ్యాల అలవాటునీ మానిపించవచ్చు అని భావిస్తున్నారు. ❑

ఎందుకంటే ఒక్కసారిగా కాఫీ మానేస్తే వాళ్లలో తలనొప్పి చికాకూ అలసటా.. వంటివి ఎక్కువగా ఉంటుంటాయి. అదే

# ప్రపంచంలోనే తొలి మహిళా తబలా విద్వాంసురాలు..



**ఉస్తాద్ అల్లారఖా, జాకీర్ హుసేన్, శంకర్‌ఘోష్.. తబలా విద్వాంసులనగానే వీళ్ల పేర్లే వినిపిస్తాయి. వాళ్లతో పాటుగా ఖ్యాతి గడించారు అనురాధాపాల్. ప్రపంచంలోనే తొలి మహిళా తబలా విద్వాంసురాలామె!**

ముంబయిలో అనురాధా పాల్ కేచేరీ! దానికి హాజరైన చిత్రకారుడు ఎంఎఫ్ హుసేన్ కచేరీ పూర్తయ్యాక ఆమెను కలిసి 'రేపు మీ ఇంటికి వస్తా' అని చెప్పి వెళ్లారట. అన్నట్టుగానే కలిసి నా గజ్‌గామిని సినిమాకి నువ్వే నేపథ్య సంగీత మివ్వాలి అన్నారట. మాధురీ దీక్షిత్ నటించిన సినిమా అది ' నా వల్ల అవుతుందా' అన్నా ఆయన పట్టుబట్టి ఆమెను ఒప్పించారట. ఆ సినిమా అంతా అనురాధ ఒక్కరే తబలా వాయిస్తూ రీ రికార్డింగ్ చేశారు. ప్రపంచంలో ఒక స్త్రీ తబలా వాయిస్తూ రీ రికార్డింగ్ పూర్తి చేసిన సినిమా అదొక్కటే అంటారు సంగీత పండితులు.

అనురాధా పాల్ పుట్టింది ముంబయి. ఆమెలోని సంగీత జ్ఞానాన్ని అమ్మమ్మ సరోజ్‌బెన్ గుర్తించి శాస్త్రీయ సంగీత శిక్షణలో చేర్పించారు. హిందుస్థానీ, కర్ణాటక సంగీతాలను ఒకేసారి నేర్చుకున్న ఆవిడ గాత్రానికి తోడుగా వాయిస్తున్న తబలాపై మనసు పారేసుకున్నారు. 'ఆడపిల్లలు సితార్, వీణ, వయోలిన్ వంటివి నేర్చు కోవాలి. తబలా అబ్బాయిలకి' అని ఎందరన్నా పట్టుబట్టి



నేర్చుకున్నారామె.

ప్రముఖ తబలా విద్వాంసుల వద్ద శిక్షణ తీసుకొని 14 ఏళ్లకే సంగీత కచేరీల్లో ప్రముఖులతో వేదిక పంచుకొనే స్థాయికెదిగారు. 'ఉస్తాద్ అల్లారఖా, జాకీర్ హుసేన్ వంటి వారికి శిష్యురాలినవ్వడం అదృష్టం. కళ పట్ల గౌరవం, క్రమశిక్షణ వారి నుంచే నేర్చుకున్నా గంటల తరబడి సాధనుండేది. శారీరక సామర్థ్యమూ తప్పనిసరే! ఇది మగవారి కళంటూ చాలామంది నిరుత్సాహ పరిచేవారు. సహనంతో, అంకితభావంతో కృషి చేస్తే ఏదైనా సాధించొచ్చన్న అమ్మానాన్నల ప్రోత్సాహమే నడిపింది. ప్రపంచంలోనే తొలి మహిళా తబలా మాస్ట్రోగా నిలిపింది' అనే అనురాధ మ్యూజిక్‌లో ఎంఎ చేశారు. హార్వర్ట్, న్యూ ఇంగ్లండ్ వంటి ఎన్నో విశ్వవిద్యాలయాల్లో శిక్షణిస్తున్నారు. 30 దేశాల్లో అయిదువేల కచేరీలిచ్చిన ఈమె 40 రకాల వాద్యాలను వాయించగలరు. 'అనూరాధపాల్ కల్చరల్ అకాడమీ' నిర్వహిస్తూ దేశ విదేశాల్లో శిష్యులను సంపాదించుకున్నారు. రాష్ట్రపతి అవార్డు సహా 108కిపైగా పురస్కాలను అందు కున్నారు. ఈ క్రమంలో లింగ వివక్ష, అవమానాలు, ఎన్నో ఇబ్బం దులూ ఎదురర్కొన్నారు. 'నా శక్తికి విలువివ్వండి మహిళల నని మెచ్చుకోలులో వాటా ఇవ్వకండి' అనే ఈమె మహిళా విద్వాంసులతో 'స్త్రీ శక్తి' అనే బ్యాండ్‌ను ఏర్పాటు చేసి 27 ఏళ్లుగా ప్రపంచ వ్యాప్తంగా ప్రదర్శనలిస్తున్నారు. క్లాసికల్‌కు వెస్ట్రన్ జత చేస్తూ 'రీచార్జ్, సుఫోరే, తబలా సింగ్ స్టోరీస్ బ్యాండ్‌లనీ ప్రారంభించారు. పలు చలనచిత్రాలు, లఘు చిత్రాలు, మ్యూజిక్ ఆల్బమ్స్‌కు సంగీతాన్ని సమ కూర్చారు. '15 ఏళ్లప్పుడు గురువు ఉస్తాద్ జాకీర్ హూసేన్‌తో కలిసి, 16 ఏళ్లకు పండిట్ జస్రాజ్‌జీ భజనలు పాడుతుంటే సహవాద్యంగా, ఉస్తాద్ సుల్తాన్‌ఖాన్‌తో కలిసి వేదిక పంచుకోవడం, పండిట్ రవిశంకర్‌తో జుగల్‌బందీ తీపి జ్ఞాపకాలు' అంటారామె. ❑

## చెలి చిట్కా



జిడ్డుపట్టిన వెండి వస్తువుల్ని బేకింగ్‌సోడాలో అద్దిన అల్యూమినియం ఫాయిల్‌తో రుద్దితే వెంటనే శుభ్రపడతాయి. ❑

# శొంఠితో ఎన్నో ప్రయోజనాలు



**శొంఠిపొడి వేసి టీ కాస్తే.. ఆ రుచి భలే పసందుగా ఉంటుంది.జలుబు, దగ్గు నుంచి ఉపశమనం కూడా. ఇవే కాదు శొంఠితో మరిన్ని ప్రయోజనాలు కూడా ఉన్నాయండోయ్!**

- రోజూ కాసింత శొంఠిపొడిని ఆహారంలో చేర్చుకుంటే నెలసరి సమయంలో అధిక రక్తస్రావంతో బాధపడే వాళ్లకి చక్కని ఉపశమనం దొరుకుతుంది. మొదటి మూడు రోజులు శొంఠివేడి వేసిన అన్నం తింటే నొప్పి కూడా తగ్గుతుంది.
- కాలి పిక్కలు పట్టేయడం, కండరాల నొప్పులతో బాధపడటం వంటి సమస్యలుంటే ఇది మంచి ఔషధం.
- కొవ్వుని కరిగించడంలో శొంఠి ముందుంటుంది. ట్రైగ్లిజరాయిడ్ సమస్యతో బాధపడేవారు. కొన్ని రోజులు శొంఠి టీ తాగితే చక్కని ఫలితం కనిపిస్తుందట.
- శరీరం లోపలి వాపులకి, కీళ్లదగ్గర పట్టేసిట్టుగా ఉన్నా ఇది మేలు చేస్తుంది. ❑

## ఆరెంజ్ పీల్ టీ

**కావాల్సినవి :** కమలాపండు తొక్కలు-రెండు, నీళ్లు-కప్పున్నర, దాల్చిన చెక్క-చిన్న ముక్క, లవంగాలు-మూడు, ఆకుపచ్చ ఇలాచీలు-రెండు, బెల్లం - చెంచా.



**తయారీ :** గిన్నెలో నీళ్లు పోసి మంటను మధ్యస్థంగా పెట్టి వేడి చేయాలి. దీంట్లో బెల్లం తప్ప కమలాపండు తొక్కలతోపాటు ఇతర దినుసులన్నీ వేయాలి. రెండు మూడు నిమిషాలు బాగా మరిగించాలి. పొయ్యి కట్టేసి టినీ కప్పులోకి వడగట్టుకోవాలి. ఇందులో బెల్లం కలిపితే వేడి వేడి ఆరెజర్ పీల్ టీ రెండీ. దీన్ని క్రమ తప్పకుండా తీసుకుంటే రోగనిరోధకత పెరుగుతుంది. తయారీ వేరేవిధంగా ఉన్నా యాపిల్ తొక్కతోనూ టీ చేసుకోవచ్చు.

## కీరా తొక్కల రైతా

**కావాల్సినవి :** పెరుగు-పెద్ద కప్పు, కీరా తొక్కలు- అయిదారు, కొత్తిమీర తరుగు- రెండు పెద్ద చెంచాలు, వెల్లుల్లి రెబ్బలు-రెండు, పచ్చిమిర్చి-నాలుగు, ఉప్పు-తగినంత.



**తయారీ :** చిన్న మిక్సీ జార్‌లో కీరా తొక్కలు, పచ్చి మిరపకాయలు, వెల్లుల్లి రెబ్బలు, రెండు చెంచాల పెరుగు, చిటికెడు ఉప్పు వేసి మిక్సీ పట్టుకోవాలి. ఈ మిశ్రమాన్ని మొత్తం పెరుగులో వేసి ఉప్పు, కొత్తిమీర జత చేసి బాగా కలపాలి. టేస్టీ కీరా తొక్కల రైతా రెడీ.

# అందమైన ఊలు కుసుమాలు









పూలను చూస్తే పరవశించని మనసుంటుందా? అందాన్ని, ఆహ్లాదాన్ని తెచ్చిపెట్టే కుసుమాలు తెచ్చిపెట్టే ఆకర్షణ ఎంతో. అందుకే అలంకరణలో వీటిదే పై చేయి. అలాగని ఎప్పటికప్పుడు తాజా కుసుమాలను తెచ్చి వాజులో పెట్టుకోవడం అన్నిసార్లూ కుదరని పని. అలాంటివారు. ఊలుదారంతో అల్లిన విరులను కూజాల్లో పెట్టుకోవచ్చు. అలాంటివే ఈ చామంతులూ, గులాబీలూ, గుత్తులుగా పూసిన హైడ్రాంజియాలూ, రంగు రంగుల తులిప్‌లూ.. చూడటానికి ఎంత సహజంగా ఉన్నాయో కదా!

















# ముఖానికి ఇవి వద్దు !

అందమంటే ముఖ్యంగా ముఖ సౌందర్యం పైనే శ్రద్ధ పెడుతుంటారు అమ్మాయిలు. ఈ క్రమంలో ఇటు ఇంటి చిట్కాలను, అటు బయట దొరికే వివిధ రకాల సౌందర్యం ఉత్పత్తుల్ని వాడుతుంటారు. అయితే వీటిలో ముఖానికి వాడకూడని పదార్థాలు కూడా కొన్నున్నాయంటున్నారు నిపుణులు. ఆ విషయం తెలియక చాలామంది తమ ముఖ సౌందర్యాన్ని చేజేతులా పాడుచేసుకుంటున్నారని చెబుతున్నారు. మరి, ఇంతకీ అందాన్ని సంరక్షించుకునే క్రమంలో ముఖానికి వాడకూడదని ఆ పదార్థాలేంటో తెలుసుకుందాం రండి.



**బాడీ లోషన్....** చర్మానికి తేమనందించడానికి బాడీ లోషన్ ఉపయోగించడం మనకు అలవాటే అయితే కొంతమంది దీన్నే ముఖా నికి కూడా వాడుతుంటా రు. ఫలితంగా ఇందులోని జిడ్డుదనం ముఖ చర్మ రంధ్రాల్లోకి చేరి.. క్రమం గా మొటిమలు రావడానికి దారితీస్తుంది. ఇక దీనిలో ఉండే కృత్రిమ పరిమళాలు మృదువుగా ఉండే ముఖ చర్మ రంధ్రాల్లోకి చేరి.. క్రమంగా మొటిమలు రావడానికి దారితీస్తుంది. ఇక దీనిలో ఉండే కృత్రిమ పరిమళాలు మృదువుగా ఉండే ముఖ చర్మంపై అలర్జీలు రావడానికి కారణమవుతాయి. కాబట్టి ముఖం కోసం ప్రత్యేకంగా తయారుచేసి బ్యూటీ ఉత్పత్తులు.. అది కూడా పారాబెన్.. వంటి రసాయనం లేనివి ఎంచుకోవడం ఉత్తమం అంటున్నారు నిపుణులు. అందుకే వీటిని కొనేముందు ఓసారి లేబుల్ పరిశీలించడం మర్చిపోవద్దు.



**నిమ్మకు బదులు..** ముఖానికి ఉపయోగించే స్క్రబ్స్, ఫేస్‌ప్యాక్స్.. వంటి వాటిలో నిమ్మను ఉపయోగించడం సహజమే. కొంతమందైతే నిమ్మచెక్కను నేరుగా ముఖంపై రుద్దుకుంటుం టారు. అయితే ఇందులోని కొన్ని సమ్మేళనాలు కొంతమందిలో ముఖ చర్మాన్ని మరింత సున్నితంగా మార్చుతాయి. తద్వారా ఎండలోకి వెళ్లినప్పుడు చర్మం ఇరిటేషన్‌కి గురై దురద, మంట.. వంటి సమస్యలొస్తాయి. కాబట్టి దీనికి బదులుగా బంగాళాదుంప, టొమాటో.. వంటి ప్రత్యామ్నాయ మార్గాలైతే మంచివంటున్నారు నిపుణులు.



**టూత్‌పేస్ట్ వద్దు ...** మొటిమలున్న చోట టూత్‌పేస్ట్ రాయమని సలహా ఇస్తుంటారు చాలామంది. కానీ వద్దంటున్నారు నిపుణులు. ఎందుకంటే ఇది అప్లై చేసిన చోట చర్మంలో మెలనిన్ ఉత్పత్తి పెరుగుతుంది. తద్వారా కొంతమందిలో ఆ ప్రదేశంలో నల్ల మచ్చలు, రంగు మారడం.. వంటి సమస్యలొచ్చే అవకాశం ఉంటుందట. అలాగే ఇందులోని గాఢమైన పదార్థాల వల్ల కొంతమందిలో ఇన్ఫెక్షన్లు, అలర్జీలు కూడా రావచ్చుట.

**వ్యాక్స్ చేస్తున్నారా ?...** ముఖంపై అవాంఛిత రోమాల్ని తొలగించుకోవడానికి చాలామంది అనుసరించే పద్ధతి వ్యాక్స్ చేసుకోవడం. ఇందుకు అనుగుణంగానే వ్యాక్స్ స్ట్రిప్స్ మార్కెట్లో లభిస్తున్నాయి. అయితే చర్మతత్వాన్ని బట్టి వీటిని ఎంచుకోవాల్సి ఉంటుంది. ఈ విషయాన్ని నిర్లక్ష్యం చేస్తే మాత్రం చర్మం ఎరుపెక్కడం, దద్దుర్లు రావడం, ముడతలు పడడంతోపాటు చర్మం మరింత సున్నితంగా మారుతుంది. తద్వారా ఎండలోకి వెళ్లినప్పుడు కందిపోవడం, ర్యాషెస్.. వంటి సమస్యలొస్తాయి. కాబట్టి ఫేషియల్ వ్యాక్స్ ఎంచుకునే ముందు చర్మతత్వాన్ని పరిగణనలోకి తీసుకోవడం, ఇంట్లో తయారు చేసుకున్న వ్యాక్స్ అయినా.. బయటి నుంచి తెచ్చిన స్ట్రిప్ అయినా.. అప్లై చేసుకునే ముందు ఓసారి ప్యాచ్ టెస్ట్ చేసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. ❑



# ఆచారాలు



ఆధ్యాత్మికం

**మురుగన్** అనే భక్తుడు తన తల్లి తద్దినం రోజు సందర్భంగా ఆశ్రమ వాసులందరికీ పనస తొనలు పంచుతున్నాడు. అది చూసిన రమణులు చనిపోయిన తల్లి మీద మమకారంతో నువ్విలా చేస్తున్నావు! కానీ దీనివల్ల ఇవి తీసుకున్న వారందరితో నీకు తిరిగి కర్మ, రుణబంధం ఏర్పడుతోందని గ్రహించు. ఇది ఆచారమే కావచ్చు. కానీ ఈ ఆచారాలన్నీ కూడా బంధాలను పెంచుతాయి. అప్పుడు ముక్తి దొరకదు. ఇందుకు బదులుగా ఒకచోట నిశ్చలంగా కూర్చుని నీ మాతృమూర్తి గురించి ధ్యానం చేస్తే ఆమె ఆత్మ నీ వద్దకు వచ్చి సేదతీరుతుంది. అన్నారు. అలాగే చని పోయిన తండ్రికి తర్పణం వదలడం కోసం అల్పాహారం మానేసిన సుందరేశ్వర్ అయ్యర్ అనే శిష్యునితో 'ఆచారాలనేవి దేహానికి మాత్రమే, ఆత్మకి కాదు. నీకు ఆత్మశుద్ధి ఉంది. కనుక ముందు ఫలహారం తిను' అన్నారు. ఆశ్రమంలో స్త్రీలకు నెలసరి సమయంలో బయట వడ్డించడం చూసి ' అది దేహ ధర్మం. వారిని లోపలికి పిలిచి భోజనం వడ్డించండి. ఆత్మకు మైల లేదని గీతలో కృష్ణుడు చెప్పాడు కదా! శరీరమే మనమనే భావన వదిలి, ఆత్మబలాన్ని గ్రహించాలి. అప్పుడిక మడి, మైల, ఆచారాలతో పనేముంది' అన్నారు. ❑

# పిల్లల కోపానికి కారణం ..



కొంత మంది పిల్లలకు కోప మెక్కువ. చిన్నదానికీ గట్టిగా అరుస్తారు. చేతిలోని వస్తువును దూరంగా విసిరేస్తారు. చిన్నారుల కోపానికి కారణాన్ని ఆదిలోనే తల్లిదండ్రులు గుర్తించా లంటున్నారు నిపుణులు. పిల్లలు అలసినప్పుడు లేదా ఆకలి వేసినప్పుడు వారి కోపం తారస్థాయికి చేరుకుంటుంది. దాన్ని ఎలా ప్రదర్శించా లో తెలీక కోపంగా ఉంటారు. ఇతరుల వల్ల వారి మనసు గాయపడిన ప్పుడు లేదా ఒత్తిడి. ఆందోళనకు గురైనా వారికి కోపమే శరణ్యమవుతుంది. పిల్లలకు వారిక్కావలసింది దొరక్కపోయినా లేదా అవసరమైంది చేతిలోకి రాకపోయినా ఎలా చెప్పాలో తెలియని స్థితిలో కోపంతో ఊగిపోతారు. ఈ కారణాల్లో ఏది వారి మనసులో ఉందో తెలుసుకోగలగాలి. అప్పుడే వాటికి పరిష్కారాన్ని అందించగలుగుతాం.

**అవగాహన :..** చిన్నారులు కోపంగా ఉన్నప్పుడు ప్రేమగా దగ్గరకు తీసుకుని శాంతపరచాలి. కారణాన్ని అడిగి తెలుసుకోవలి. ఆ తర్వాత ప్రశాంతంగా ఉన్నప్పుడు అలా ప్రవర్తించడం తప్పని వారికి తెలిసేలా చెప్పాలి. అప్పుడే తిరిగి వాళ్లు అలా ప్రవర్తించకుండా ఉంటారు. ఒకవేళ తిరిగి అదే కోపాన్ని ప్రదర్శించినా పెద్దవాళ్లు దండించకుండా సహనం వహించి ముందు చేసిన ప్రయత్నమే తిరిగి చేసుండాలి. క్రమేపీ వారి కోపాన్ని అదుపులో తేవడానికి కృషి చేస్తూనే ఉండాలి. భవిష్యత్తులో కోపం వల్ల కలిగే అనర్థాలు, ఎదురయ్యే సమస్యలపై వారికి ఎప్పటికప్పుడు చెబుతూనే ఉండాలి. కోపం వచ్చినప్పుడు దాన్నెలా అదుపు చేసుకోవాలో కూడా వివరించాలి. అలాంటి సందర్భాల్లో కాసేపు మౌనంగా ఉండటం, అంకెలు లెక్కబెట్టడం, మనసుకు నచ్చిన పనేదైనా మొదలు పెట్టడం వంటివన్నీ కోపాన్ని నియంత్రించుకునే మంత్రాలే అని వారికి చెబితే చాలు. ❑

# నొప్పి సతాయించినా సెంచరీసాధించిన అయ్యర్!

**ముంబయి:** వాంఖడే స్టేడియం వేదికగా ముంబయి ఇండియన్స్‌తో జరిగిన ఐపిఎల్ మ్యాచ్‌లో కోల్‌కత్తా నైట్‌రైడర్స్ బ్యాటర్ వెంకటేశ్ అయ్యర్ సెంచరీతో చెలరేగిపోయాడు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కోల్‌కత్తా రెండో ఓవర్‌లోనే జగదీషన్ వికెట్ నష్టపోయింది. దీనితోమూడో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన వెంకటేశ్ అర్జున్ టెండూల్కర్‌బౌలింగ్‌లో ఓఫోర్, సిక్స్ కొట్టి ఊపుమీద కనిపించాడు. కామెరాన్‌గ్రీన్‌వేసిన



ఇన్నింగ్స్ నాలుగో ఓవర్‌లో సిక్స్ కొట్టిన వెంకటేశ్ మరుసటి బంతికి స్కూప్‌షాటే ఆడే ప్రయత్నంచేయగా బంతి మోకాలిపైభాగంలో బలంగా తాకింది. దీనితో ఈ బ్యాటర్ నొప్పితో విలవిల్లాడాడు. ఫిజియో మైదానంలోకి వచ్చి పరీక్షలుచేసాడు. నొప్పి ఎక్కువగా ఉన్నప్పటికీ వెంకటేశ్ మైదానాన్ని వీడలేదు. పెయిన్ కిల్లర్స్ తీసుకుని బ్యాటింగ్‌కొనసాగించాడు. మరో ఎండ్‌లో వికెట్లు పడుతున్నప్పటికీ అయ్యర్ మరో ఎండ్‌లో దూకుడుగా చెలరేగాడు. ఇన్నింగ్స్ 9వ ఓవర్‌లో ఫోర్‌కొట్టి 24 బంతుల్లో అర్ధసెంచరీ పూర్తిచేసిన అయ్యర్ శార్దూల్‌ఠాకూర్‌తో కలిసి నాలుగో వికెట్‌కు 50 పరుగుల భాగస్వామ్యం ఇచ్చాడు. 49 బంతుల్లోనే సెంచరీచేసిన అయ్యర్ మెరిడిత్‌వేసిన 18.2 ఓవర్‌లో రివర్స్‌షాట్ ఆడబోయి జాన్సెన్‌కు క్యాచ్ ఇచ్చి ఔట్ అయ్యాడు. ఆరుఫోర్లు, తొమ్మిది సిక్స్‌లు బాదిన అయ్యర్ 51 బంతుల్లో 104 పరుగులుచేసాడు. దీనితో ఐదుమ్యాచ్‌ల్లో 234 పరుగులుచేసి వెంకటేశ్ అయ్యరు ఒక్కపరుగు తేడాతో శిఖర్‌ధావన్‌నుంచి ఆరెంజ్‌క్యాప్‌ను లాగేసుకున్నాడు. సన్‌రైజర్స్‌నుంచి హ్యారీబ్రూక్ ఈసీజన్‌లో తొలిసెంచరీ నమోదుచేయగా రెండోశతకం అయ్యర్‌చేసాడు. వెంకటేశ్ రాణించడంవల్లనే కోల్‌కత్తా 20 ఓవర్లలో ఆరువికెట్ల నష్టానికి 185 పరుగులుచేసింది.

# ఎట్టకేలకు అర్జున్‌టెండూల్కర్‌కు ముంబయి ఇండియన్స్ ఛాన్స్



**ముంబయి:** ఐపిఎల్‌లో సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్‌కు ఎట్టకేలకు ముంబయి ఇండియన్స్ మొదటి ఛాన్స్ ఇచ్చింది. కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌తో ఆదివారం వాఖండేలో జరిగిన మ్యాచ్‌కి ముంబయి ఇండియన్స్ కెప్టెన్ రోహిత్‌శర్మ కడుపునొప్పికారణంగా దూరం అయ్యాడు. దాంతో ఆతని స్థానంలో అర్జున్‌టెండూల్కర్ ముంబయి టీమ్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు. ఎడమచేతివాటం ఫాస్ట్ బౌలర్ అయిన 23 ఏళ్ల అర్జున్ టెండూల్కర్ లోయర్ ఆర్డర్‌లో హిట్టింగ్‌కూడా చేయగలడు. అయితే 2021నుంచి ముంబయి ఇండియన్స్‌తోనే ఉన్నా ఆడే ఛాన్స్ మాత్రం రాలేదు. ఐపిఎల్ 2021 సీజన్ వేలానికి రూ.20 లక్షల కనీసధరతో వచ్చిన టెండూల్కర్‌ని ముంబయి ఇండియన్స్ కొనుగోలుచేసింది. తర్వాత 2022లో వేలానికి వదిలేసినా మళ్లీ 30 లక్షల ధరకి కొనుగోలుచేసింది. అర్జున్‌కోసం ఈ ఏడాది ఢిల్లీ క్యాపిటల్స్ కూడా బిడ్‌వేసింది. కానీ ముంబయి వదల్లేదు. 2021, 2022 సీజన్లలో ముంబయి ఇండియన్స్‌తోనే ఉన్నా రిజర్వు బెంచ్‌కే పరిమితంచేసింది, సబ్‌స్టిట్యూట్ ఫీల్డర్‌గా కూడా రాలేదు. ఈసీజన్‌లో మాత్రంముంబయి టీమ్‌కి ఫాస్ట్‌బౌలర్‌బుమ్రా గాయంతో దూరం అయ్యాడు. జోఫ్రా ఆర్చర్‌కూడా గాయంతో మ్యాచ్‌లు ఆడలేనిస్థితిలో ఉన్నాడు. దీనితో అర్జున్‌కు ఛాన్స్ వచ్చింది. దేశాళి క్రికెట్‌లో ముంబయి జట్టుకూడా కొన్నేళ్లపాటు అర్జున్‌ని పక్కనపెట్టింది. దాంతో గత ఏడాది రంజీట్రోఫి ముంగిట ముంబయి జట్టుని వీడి గోవా టీమ్‌కి వెళ్లిన అరుజన్ టెండూల్కర్ ఏడు రంజీమ్యాచ్‌లు ఆడి 12 వికెట్లుతీసాడు. సయ్యద్ ముస్తాక్ ఆలీ ట్రోఫీలో ఏడు మ్యాచ్‌లు ఆడి పది వికెట్లు తీసాడు. అర్జున్‌ఖాతాలో ఒక ఫస్ట్‌క్లాస్‌సెంచరీకూడా ఉంది.





## కెకెఆర్‌పై సునాయాసంగా గెలిచిన

# ముంబయి ఇండియన్స్

### ఐదు వికెట్ల తేడాతో కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టు ఓటమి

**ముంబయి:** ఐపిఎల్ సీజన్‌లో 22వ మ్యాచ్‌గా ఆదివారం ముంబయి ఇండియన్స్, కెకెఆర్ జట్లమధ్య జరిగిన పోటీలో ముంబయి ఇండియన్స్ ఐదు వికెట్ల తేడాతో 14 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యంఛేదించి విజయం సాధించింది. తొలిరెండు మ్యాచ్‌ల్లో ఓడిపోయినా తర్వాత పుంజుకుని వరుసగా రెండోమ్యాచ్‌లోకూడా విజయాన్ని అందుకునంది. కోల్‌కత్తా నైట్‌రైడర్స్ వాంఖడే వేదికగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో 186 పరుగుల లక్ష్యాన్ని ముంబయి ఇండియన్స్ 14 బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది. కోల్‌కత్తా టీమ్‌లో వెంకటేష్ అయ్యర్ 104 పరుగులుచేసి ఆసాధారణ సెంచరీచేసినా ఆజట్టుకు చేదు అనుభవం ఎదురయింది. సీజన్‌లో ఐదో మ్యాచ్ ఆడిన కోల్‌కత్తాకి ఇది మూడో ఓటమి. మరోవైపు ముంబయికి రెండో గెలుపు. 186 పరుగులఛేదనలో ముంబయి టీమ్‌కి ఇషాన్‌కిషన్ 58 పరుగులుచేసాడు. 25 బంతుల్లో ఐదుఫోర్లు, ఐదు సిక్స్‌లు బాదేశాడు.పవర్‌ప్లేలోనే భారీ సిక్సర్‌లు బాదిన ఈ ఓపెనర్‌కి రోహిత్‌శర్మ నుంచి మంచి సహకారం లభించింది. రోహిత్ 13 బంతుల్లో 20 పరుగులేచేసినా ఇషాన్‌జోరుతో తొలతి వికెట్‌కి 4.5 ఓవర్లలోనే ముంబయికి 65 పరుగుల భాగస్వామ్యం లభించింది. అనంతరం వచ్చిన కెప్టెన్‌సూర్యకుమార్‌యాదవ్ 43 పరుగులుచేసాడు. 25 బంతుల్లో నాలుగుఫోర్లు, మూడు సిక్స్‌లు సాధించాడు. తిలక్‌వర్మ 30 పరుగులుసాధించాడు. చివరిలో టిమ్‌డేవిడ్ 24 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. మొత్తంగా 17.4 ఓవర్లలోనే ఐదు వికెట్ల నష్టానికి 186 పరుగులతో పూర్తిచేసేసాడు. మ్యాచ్‌లో అంతకుముందు వెంకటేశ్ అయ్యరో 51 బంతుల్లో 104 పరుగులుచేసి అర్ధసెంచరీ బాదాడు. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌చేసిన కెకెఆర్‌టీమ్ ఆరువికెట్లనష్టానికి 185 పరుగులుచేసింది. టీమ్‌లో అయ్యర్‌మినహా ఇతరులు చెప్పుకోదగిన స్కోరుచేయలేకపోయారు. కెప్టెన్ నితీష్‌రాణా ఐదు, శార్దూల్‌ఠాకూర్ 13, రింకూసింగ్ 18, ఆండ్రీ రస్సెల్ 21 నాటౌట్‌గా ఉండి నిరాశపరిచారు. ముంబయి బౌలర్లలో హృతిక్ రెండు వికెట్లు తీసాడు.

# గంగూలీకి షేక్‌హ్యాండ్ ఇవ్వని కింగ్‌కోహ్లి



**న్యూఢిల్లీ:** బిసిసిఐ మాజీ ఛైర్మన్ సౌరభ్ గంగూలీ, ఆర్సీబీ విరాట్‌కోహ్లీలమధ్య విబేదాలున్నాయన్న ప్రచారం ఇటీవలి కాలంలో కొన్ని బలమైన ఆధారాలు చూపించింది. కోహ్లీని కెప్టెన్సీనుంచి తప్పించింది గంగూలీయేనని స్టార్‌క్రికెటర్‌ఫ్యాన్స్ ఇప్పటికీ విమర్శలుచేస్తారు. ఆర్సీబీ ఢిల్లీకేపిటల్స్‌మధ్య జరిగిన మ్యాచ్‌సందర్భంగా ఢిల్లీకేపిటల్స్ డైరెక్టర్ సౌరభ్ గంగూలీకి షేక్‌హ్యాండ్ ఇవ్వడానికి కోహ్లీనిరాకరించాడు. మ్యాచ్ అనంతరం ఇరుజట్లకు చెందిన ఆటగాళ్లు, సపోర్టింగ్ సిబ్బంది ఒకరికొకరు షేక్ హ్యాండ్ ఇచ్చుకుంటారు. దాదా కోహ్లీలు షేక్ హ్యాండ్ ఇచ్చుకోకుండాఉన్న విడియో ఇపుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఢిల్లీ బ్యాటింగ్ సమయంలో క్యాచ్ అందుకున్న కోహ్లీ గంగూలీవైపు తీక్షణంగాచూడటం కూడా కనిపించింది. 2021లో దక్షిణాఫ్రికా పర్యటనకుముందు కోహ్లీని టీమిండియా వన్డే కెప్టెన్సీనుంచి తప్పించిన బిసిసిఐ రోహిత్‌శర్మకు కెప్టెన్సీ పగ్గాలుఇచ్చింది. దీనితో నొచ్చుకున్న కోహ్లీ టి20 కెప్టెన్సీనుంచి కూడా వైదొలిగాడు. కెప్టెన్సీ మార్పుపై కోహ్లీకి చెప్పామన్నాడు. మీడియా సమావేశం నిర్వహించి కోహ్లీ తనకు కొద్దిగంటలముందే ఫోన్‌చేసి కెప్టెన్సీనుంచి తప్పిస్తున్నట్లు చెప్పారన్నాడు. తాను టి20 కెప్టెన్సీనుంచి తప్పుకుంటాననే స్పందించారని, దక్షిణాఫ్రికా సిరీస్‌తర్వాత కోహ్లీ అనుకున్నట్లుగానే కెప్టెన్సీనుంచి తప్పుకున్నాడు.

# ఒక్క క్యాచ్‌కోసం ముగ్గురు ఫీల్డర్ల తవాతవా



**అహ్మదాబాద్:** ఐపిఎల్ 16వ సీజన్లఓ భాగంగారాజస్థాన్ రాయల్స్, గుజరాత్ టైటాన్స్ మ్యాచ్‌లో ఒక ఆసక్తికరమైన సంఘటన జరిగింది. గుజరాత్ టైటాన్స్ ఇన్నింగ్స్ తొలి ఓవర్ బౌల్ట్‌వేసాడు. ఆ ఓవర్‌మూడో బంతిని సాహా భారీ షాట్‌కుయత్నించగా బంతి బ్యాట్ ఎడ్జ్‌కు తాకి గాల్లోకి లేచింది. అయితే క్యాచ్ అందుకోడం కోసం అంటు సంజూశాంసన్, ఇటు హెట్‌మైర్; మధ్యలో జురెల్‌లు దూసుకొచ్చారు. ఒకరితో ఒకరు సమన్వయం లేకుండా పరిగెత్తుకొచ్చి చివరకు ఎవ్వరూ క్యాచ్‌పట్టకుండా వదిలేసారు. దీనితో అక్కడే ఊహించని ట్విస్ట్ ఎదురైంది. ముగ్గురుచేతుల్లోనుంచి మిస్సయిన బంతిని మళ్లీ బౌల్ట్ సురక్షితంగా అందుకున్నాడు. దీనితో ఎటు తిరిగి సాహా అయితే క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. అయితే హెట్‌మైర్, శాంసన్, జురేల్ చర్యలు మాత్రం నవ్వులు పూయించింది. ఇందుకు సంబంధించిన విడియో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది.

# మైదానంలో హృతిక్, నితీష్‌ల దుందుడుకు చర్యలు!



**ముంబయి:** ఐపిఎల్ 2023 సీజన్లఓ ముంబయి ఇండియన్స్ కోల్‌కత్తానైట్‌రైడర్స్‌మధ్య జరుగుతున్న మ్యాచ్‌లో ఆటగాళ్ల పాతగొడవులు బయటపడ్డాయి. కెకెఆర్ కెప్టెన్ నితీష్‌రాణా, ముంబయి ఇండియన్స్ స్పిన్నర్ హృతిక్ షోకీన్‌మైదానంలోనే తిట్టుకున్నారు. పాతగొడవలను మనసులో పెట్టుకుఇ ఒకరిపైకి మరొకరు దూసుకువెళ్లారు. ముంబయి తాత్కాలిక కెప్టెన్ సూర్యకుమార్‌యాదవ్ పియూష్ చావ్లా అంపైర్లు జోక్యంచేసుకోవడంతో గొడవ సద్దుమణిగింది. ప్రస్తుతం ఈ విడియో నెట్టింట వైరల్ అయింది. నితీష్ రాణా, హృతిక్‌షోకీన్ దేశవాళీ క్రికెట్‌లో ఢిల్లీ జట్టుకే ఆడతారు. నితీశ్‌రాణా ఢిల్లీకెప్టెన్‌కాగా హృతిక్‌షోకీన్ ఆల్‌రౌండర్‌గా రాణిస్తున్నాడు. వీరిమధ్య గతంనుంచే విభేదాలున్నాయి. తాజా ఘటనతో ఢిల్లీ టీమ్ అంతర్గత విభేదాలు చర్చనీయాంశం అయ్యాయి. హృతిక్ షోకీన్‌వేసిన తొమ్మిదవ ఓవర్‌లో ఈఘటన చోటుచేసుకుంది. ఈ ఓవర్ తొలి బంతిని నితీష్‌రాణా భారీ షాట్ ఆడగా డీప్‌లో రమణ్‌దీప్ సింగ్ అద్భుతంగా పట్టేసాడు. వికెట్‌సాధించిన ఆనందంలో హృతిక్‌షోకీన్ తనదైన రీతిలో సంబరాలుచేసుకోగా నితీష్‌రాణా ఆగ్రహించాడు. దాంతో హృతిక్ కూడా ధీటుగా బదులివ్వడంతో ఘర్షణ పెద్దదిగా మారింది. చివరకు జట్టు ప్లేయర్లు, అంపైర్ల జోక్యంతో సద్దుమణిగింది.

# ఐటి రంగంలో తగ్గుతున్న వ్యయ ప్రణాళికలు!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16:** ప్రపంచ ఐటి రంగం బలహీనపడే అవకాశం ఉందని ఐడిసి అంచనా వేసింది. సాంకేతిక పెట్టుబడులు బలహీనపడుతుండడంతో ప్రపంచ ఐటి వ్యయం వరుసగా ఐదవ నెలలో 4.4శాతం తగ్గి 3.25లక్షల కోట్ల



డాలర్లకు చేరుకుంటుందని తెలిపింది. ప్రపంచ వ్యాప్తంగా ఐటి వ్యయ వృద్ధికి సంబంధించి దాని కొత్త నెలవారీ అంచనాలో ఐడిసి ఈ సంవత్సరం మొత్తం వృద్ధిని మునుపటి అంచనాలో 4.5శాతం నుంచి కొద్దిగా తగ్గిస్తుందని అంచనా వేసింది. అక్టోబరు 2022లో 6 శాతం వృద్ధి అంచనా వేయగా దాన్ని తగ్గించింది. గత సంవత్సరం నాలుగవ త్రైమాసికం నుంచి ఐటి వ్యయం కొన్ని రంగాలలో మితమైన పుల్‌బ్యాక్ ఉందని ఐడిసి డేటా, అనలిటిక్స్ రీసెర్చ్ గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ స్టీఫెన్ మింటన్ అన్నారు. చారిత్రాత్మక ఆర్థిక మాంద్యం, ఇతర రకాల వ్యాపార వ్యయాలతో పోలిస్తే సాంకేతిక వ్యయం స్థితిస్థాపకంగా ఉంటుందని పేర్కొన్నారు. అయితే పెరుగుతున్న వడ్డీరేట్లు ఇప్పుడు మూలధన వ్యయంపై ప్రభావం చూపుతున్నాయని ఆయన తెలిపారు. ఒక నెల క్రితం పిసి అంచనాలను తగ్గించిన తర్వాత, ఐడిసి ఇప్పుడు సర్వర్‌లు, ధరించగలిగే పరికరాలు, పెరిఫెరల్స్‌తో సహా కొన్ని అదనపు హార్డ్‌వేర్ వర్గాల కోసం దాని అంచనాలను తగ్గించింది. ఎంటర్ ప్రైజ్ కొనుగోలు దారులచే ఆన్-ప్రిమిస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెట్టుబడుల కోసం అంచనాలు తగ్గించారు. అయితే క్లౌడ్, సర్వీస్ ప్రొవైడర్ విస్తరణలు మొత్తం మీద మరింత స్థితి స్థాపకంగా ఉంటాయని ఐడిసి భావిస్తోంది. కొవిడ్ అనంతర వృద్ధికి పరిశ్రమ సర్దుబాటు చేయడంతో సర్వీస్ ప్రొవైడర్ ఖర్చు ఇప్పటికీ గత సంవత్సరం గరిష్టాల నుంచి బలహీన పడుతోందని వివరించింది. అయితే క్లౌడ్, హైపర్‌స్కేల్ ప్రొవైడర్ల ద్వారా ప్రణాళికా బద్ధమైన పెట్టుబడులు గత నెల నుంచి విస్తృతంగా కొనసాగుతున్నాయని పేర్కొంది. ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు ఉన్నప్పటికీ క్లౌడ్ సేవలకు బలమైన డిమాండ్ పెరుగుతూనే ఉందని చెప్పింది. అయితే క్లౌడ్ యేతర వ్యయం తగ్గుతుందని నివేదిక పేర్కొంది. వినియోగదారుల ఐటి వ్యయం ఈ సంవత్సరం 2 శాతం తగ్గుతుంది అని కూడా చెప్పారు.

# హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుపై పెరిగిన బ్రోకరేజ్ అంచనాలు

**ముంబై, ఏప్రిల్ 16:** దేశంలో అతిపెద్ద ప్రైవేట్ బ్యాంకు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మార్చి 31, 2023తో ముగిసిన కాలానికి తన ఆదాయాలను ప్రకటించనుంది. విలీనానికి కట్టుబడి ఉన్న రుణదాత సాధిస్తుందని అంచనా వేసింది. నికర వడ్డీ ఆదాయంలో 5శాతం పెరుగుదల ఉండే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు పిపిపిని రూ.19,179.7 కోట్లకు రిపోర్ట్ చేస్తుందని కూడా భావిస్తోంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు బ్యాంకింగ్ నుంచి అగ్ర ఎంపికల లో ఒకటిగా ఉంది. దీనికి రూ.1,900 టార్గెట్ ప్రైస్ రేటింగ్ ఇచ్చారు. మరో బ్రోకరేజ్ సంస్థ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు అంచనా వేసింది. ఇది హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకుకు రూ.1,850 టార్గెట్ ధరను నిర్ణయించింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుపై యాక్సిస్ సెక్యూరిటీస్ కూడా సానుకూలంగా ఉంది. విలీన పురోగతితోపాటు రిటైల్



వార్షిక పోలికపై బలమైన పని తీరును నివేదించే అవకాశం ఉంది. బ్రోకరేజ్‌సంస్థలు బ్యాంకుల నుంచి మరో బలమైన త్రైమాసికాన్ని ఆశిస్తున్నాయి. ప్రైవేట్ బ్యాంకులు సంవత్సరానికి ప్రాతిపదికన 25శాతం ఆదాయ వృద్ధిని నివేదించే అవకాశం ఉంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 28శాతం వార్షిక వృద్ధి ఎన్ఐఐ 33శాతం పెరుగుతుందని అంచనా వేసింది. నాలుగవ త్రైమాసికంలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు స్థూల నిరర్థక ఆస్తులు 1.22 శాతంగా ఉండవచ్చని భావిస్తోంది. నికర ఎన్‌పిఎ 0.33 శాతంగా ఉంటుందని పిఎల్ వృద్ధిపై మేనేజ్‌మెంట్ వ్యాఖ్యానం కీలకం అని పేర్కొంది. ఎన్ఐఐ ఆరోగ్యకరమైన రుణ వృద్ధి, స్థిరమైన మార్జిన్లు క్యూఒ క్యూ ద్వారా మద్దతు నిస్తుందని అంచనా వేసింది. అయితే మెరుగైన రుసుము ఆదాయం, పిపిఒపి వృద్ధికి మద్దతుగా స్థిరమైన వ్యయ నిష్పత్తులు ఉంటాయని పేర్కొంది.

# చాట్‌జిపిటి డేటా సర్వర్లకు కూలింగ్ బెడద!

**వాషింగ్టన్, ఏప్రిల్ 16:** విడుదలైన కేవలం రెండు నెలల్లోనే వంద కోట్ల మంది యూజర్లతో ప్రపంచాన్ని చుట్టేసింది చాట్‌జిపిటి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బేస్డ్ టెక్నాలజీతో ఎన్నో అద్భుతాలు చేస్తున్న అందరి నోట ఔరా అనిపించింది. దిగ్గజ సంస్థలకు కూడా పోటీగా నిలబడే స్థాయికి చేరుకుంటోంది. అయితే ఇదంతా ఇప్పటి వరకు మనకు





పైకి తెలిసిన విషయం మాత్రమే. కాయిన్‌కు రెండు వైపుల ఉన్నట్లు చాట్‌జిపిటి కూడా రెండోవైపు ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు ప్రతిరోజూ ఇలా చాట్‌జిపిటిని ఉపయోగిస్తున్నందున మనం దీనికి భారీ మూల్యం చెల్లించవలసి ఉంటుందని అంటున్నారు శాస్త్రవేత్తలు. యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా రివర్‌సైడ్, యూనివర్శిటీ ఆఫ్ టెక్సాస్ ఆర్లింగ్‌టన్ పరిశోధకులు చేసిన అధ్యయనంలో 20-50 ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చేందుకు చాట్‌జిపిటికి దాదాపుగా అర లీటరు నీరు అవసరం అవుతుందని శాస్త్రవేత్తలు అంచనా వేశారు. అసలు చాట్‌జిపిటికి, నీటి మధ్య సంబంధం ఏమిటంటే, చాట్‌జిపిటి వంటి ఏఐ మోడల్‌లను అమలు చేస్తున్నప్పుడు ఆ సర్వర్‌లను చల్లబరచడానికి పెద్ద మొత్తంలో నీటిని ఉపయోగిస్తాయని తెలిసింది. డాటా సెంటర్ల నిర్వహణకు అవసరమయ్యే విద్యుత్తు ఉత్పత్తికి నీటి వినియోగాన్ని లెక్కగట్టి శాస్త్రవేత్తలు ఈ అంచనాకు వచ్చారు. పైగా ఇందుకు మంచి నీటినే వినియోగించాల్సి ఉంటుంది. జిపిటి-3కి శిక్షణ ఇవ్వడానికే మైక్రోసాఫ్ట్ 7 లక్షల లీటర్ల నీటిని వినియోగించడమే ఇందుకు ఉదాహరణగా చెబుతున్నారు. చాట్‌జిపిటికి కోట్ల మంది యూజర్లు ఉన్నందున డాటా సెంటర్లకు భారీగా నీటి వినియోగం ఉంటున్నదని ఈ అధ్యయనంలో బయటపడింది. ఇదే కాకుండా ఇతర సంస్థల ఏఐ మాడళ్లు కూడా భారీగా నీటిని వినియోగిస్తాయని శాస్త్రవేత్తలు తెలిపారు.

# భారీగా పెరిగిన చైనా ఉత్పత్తుల దిగుమతి!

**చైనా, ఏప్రిల్ 16:** దాదాపు ప్రతి విషయంలోనూ స్వయంసమృద్ధి సాధించేదిశగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అడుగులు వేసింది. చైనా ఏకచత్రాధిపత్యానికి చెక్ పెట్టడం, 5 లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్థగా భారత్‌ను తీర్చిదిద్దడంలో భాగంగా మేకిన్ ఇండియా, మేడిన్ ఇండియా వంటి వివిధస్కీమ్స్ తీసుకొచ్చింది. అవి కొంతమేర సత్ఫలితాన్నిచ్చినా, ఇప్పటికీ డ్రాగన్ దేశం నుంచి ఇండియా చేసుకుంటున్న దిగుమతులు మాత్రం పెరుగుతూనే ఉన్నాయి. పలు స్మార్ట్‌ఫోన్ తయారీ, అసెంబ్లీ కంపెనీలతో పాటు సెమీకండక్టర్ ప్లాంట్లు, భారత్‌కు తరలిరావడంతో చైనాకు ప్రత్యామ్నాయంగా ఇండియా ఎదగడానికి ప్రయత్నిస్తోంది. మేకిన్ ఇండియాలో భాగం కావడానికి చైనీస్ స్మార్ట్‌ఫోన్ దిగ్గజాలు, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల తయారీదారులు కూడా స్థానికంగా ఇక్కడ ఆయా పరికరా లను తయారు చేయడం ప్రారంభించారు. అయితే స్వావలంభన దిశగా ఒత్తిడి ఉన్నప్పటికీ, చైనా నుంచి భారతదేశం చేసుకుంటున్న దిగుమ తులు 2023లో 4శాతం కంటే ఎక్కువ పెరగడం ఆలోచించాల్సిన విషయమే. దాదాపు 100 బిలియన్ డాలర్ల మేరకు డ్రాగన్ వైపు చూడాల్సి వచ్చింది. ముడి పదార్థాలు సహా ఇతర కీలక భాగాల విషయంలో చైనా మీద ఆధారపడడం తగ్గించుకోవాలని చూస్తున్న ఈ సమయంలో, దాని ఎగుమతులు కూడా 28శాతానికి పడిపోయాయి. ఉత్పత్తికి సంబంధించిన భారీ ప్రోత్సాహకాలు ప్రకటించి ఫాక్స్‌కాన్, పెగాట్రాన్ సహా ఇతర తయారీదారులను ఆకర్షించడానికి భారత్ ప్రయత్నించి విజయం సాధించింది. అయితే ఈ చర్య వల్ల చైనా నుంచి ఇండియా చేసుకుంటున్న అధిక శాతం దిగుమతులకు చెక్ పెట్టినట్లయింది. వీటికి తోడు ఆ దేశ సంస్థలపై నిషేధం, మనీలాండరింగ్‌కు పాల్పడిన పలు కంపెనీలకు జరిమానాలు విధించడం వంటి చర్యలకు కూడా కేంద్రం వెనకాడలేదు. ఇతర దేశాల నుంచి ఎరువులు, ఎలక్ట్రానిక్ వస్తువులు భారత్‌కు రావడంతో చైనా దిగుమతులు పెరుగుతున్నా, సరకులపరంగా తగ్గుముఖం పట్టడం విశేషం.

# వాణిజ్యం

# ఫండ్స్‌లోకి పెట్టుబడుల వరద..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16:** కరోనా అనంతరం ప్రజలు ఇన్వెస్ట్‌మెంట్స్ వైపు ఎక్కువగా మొగ్గుచూపుతున్నట్లు ఇప్పటికే పలు విశ్లేషణలు వచ్చాయి. ప్రస్తుతం వెలువడుతున్న గణాంకాలను చూస్తే మాత్రం భారీ స్థాయిలో ఈ ప్రక్రియ జరుగుతున్నట్లు తెలుస్తోంది. మ్యూచువల్ ఫండ్స్ సహీ హై ట్యాగ్‌లైన్ కొత్త పెట్టుబడిదారులను ఆకర్షించడానికి బాగా పనిచేస్తున్నట్లు కనిపిస్తోంది. అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్‌ఫండ్స్ ఇన్ ఇండియా ప్రకారం, 2022-23 ఆర్థిక సంవత్సరంలో 40 లక్షల మంది కొత్తగా ఎంఎఫ్‌లో నమోదయ్యారు. కొవిడ్‌విజృంభణ సమయంలో బెంచ్‌మార్క్ సూచి నిఫ్టీ కొత్త స్థాయికి చేరుకున్నప్పుడు రికార్డుస్థాయిలో కోటి మంది మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టారు. ఎంఎఫ్‌లు ఈ స్థాయిలో అమ్ముడు కావడం ఇది రెండోసారి. మార్చి 31 నాటికి మ్యూచువల్ ఫండ్స్ పరిశ్రమలో నమోదైన మొత్తం పాన్‌కార్డుల సంఖ్య 3.77 కోట్లకు చేరుకుంది. అంతకుముందు యేడాది ఇది కేవలం 3.37 కోట్లు మాత్రమే. ఎఎంఎఫ్ఐ డేటాను పరిశీలిస్తే సిప్‌ల ద్వారా ఇన్ ఫ్లోలు కూడా మార్చిలో రికార్డుస్థాయిలో 14,276 కోట్లకు వృద్ధి చెందాయి. ప్రస్తుతం ఎంఎఫ్‌లతో యాక్టివ్‌గా ఉన్న సిప్‌లు మార్చి చివరి నాటికి 6.36 కోట్లుగా ఉన్నాయి. వాటి నిర్వహణలోని ఆస్తులు మరో 6.83 లక్షల కోట్లు. ఈ సిప్‌లలో అధిక శాతం రెండేళ్లలోపే కావడం విశేషం. 38 శాతం మంది ఒక సంవత్సరం కంటే తక్కువ





కాలం పాటు అమలు చేస్తున్నారు. మరో 24శాతం రెండేళ్లఓపు పని చేస్తున్నారు. మొత్తం సిప్‌లలో ఐదేళ్ల క్రితం ప్రారంభమైనవి కేవలం 11శాతం మాత్రమే ఉన్నాయి. నిర్వహణలో ఉన్న వారి ఆస్తులు కూడా మొత్తంలో దాదాపు నాలుగింట ఒక వంతుతోనే ఏర్పడ్డాయి.

# 75% తగ్గిన స్టార్టప్‌ల నిధుల సమీకరణ!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16:** ఈ యేడాది తొలి త్రైమాసికంలో భారతీయ స్టార్టప్‌ల నిధుల సేకరణ ఏకంగా 75శాతం క్షీణించాయి. 2022లో ఇదే కాలంలో 11.9 బిలియన్ డాలర్ల విలువైన పెట్టుబడులను సాధించగా, ఈ యేడాది జనవరి-మార్చిలో స్టార్టప్‌లు కేవలం 2.8బిలియన్ డాలర్ల నిధులను సేకరించాయి. సమీక్షించిన కాలంలో అధిక ద్రవ్యోల్బణం, వడ్డీరేట్ల పెరుగుదల వంటి అంశాలు పెట్టుబడులను గణనీయంగా ప్రభావితం చేశాయని ప్రముఖ గ్లోబల్ మార్కెట్ ఇంటిలిజెన్స్ ప్లాట్‌ఫామ్ ట్రాక్షన్ నివేదిక ప్రకటనలో వెల్లడించింది. అలాగే 2022 మొదటి త్రైమాసికంలో కొత్తగా 14 యూనికార్న్ కంపెనీలు పుట్టుకురాగా, ఈ యేడాది జనవరి-మార్చిలో కొత్త యూనికార్న్‌లు ఏవీ రాలేదు. త్రైమాసిక పరంగా క్షీణత ఉన్నప్పటికీ ఈ యేడాది ఫిబ్రవరిలో





భారతస్టార్టప్‌లు 777మిలియన్ డాలర్ల నిధులు సేకరించాయి. ఆ తర్వాత మార్చిలో ఏకంగా 54శాతం ఎక్కువగా రూ.9,808 కోట్ల పెట్టుబడులను రాబట్టడం విశేషం. ట్రాక్షన్ నివేదిక ప్రకారం సమీక్షించిన త్రైమాసికంలో ఫిన్‌టెక్, రిటైల్, ఎంటర్‌ప్రైజ్ రంగాలు అత్యధికంగా నిధులను సేకరించాయి. ఫిన్‌టెక్ రంగం అంతకుముందు త్రైమాసికం కంటే 150శాతం ఎక్కువ పెట్టుబడులు సాధించిందని నివేదికపేర్కొంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.